స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 147 | గురువారం, అక్టోబర్ 15, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 12 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 147 | THURSDAY, OCTOBAR 15, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 12 | RS : 5-00 |


## ఎల్‌నినోపై ముందస్తు చర్యలు

- పంట వ్యర్థాలను కాల్చొద్దు.. పశుగ్రాసంగా వినియోగించాలి
- శాటిలైట్ డేటాతో 70 లక్షల మంది రైతులకు మట్టి పోషకాల సమాచారం
- ప్రతి 12 రోజులకు ఎరువుల వినియోగంపై నివేదికలు
- మంత్రి తుమ్మల

2

# ఎల్‌నినోపై ప్రజల్లో అవగాహన కల్పించాలి

- వర్షాభావ పరిస్థితులపై అధికారులతో సీఎం సమీక్ష • తాగునీరు, విద్యుత్ సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు • శుద్ధి చేసిన నీటిని నిర్మాణ రంగానికి వినియోగించాలి • మండలాలవారీగా పర్యవేక్షణకు ప్రత్యేక అధికారుల నియామకం • ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్, అక్టోబర్ 14 (వార్త వేదిక సూర్య):

ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు తలెత్తే అవకాశాల నేపథ్యంలో ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు, ముందస్తు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, జిల్లాలవారీగా ప్రస్తుత పరిస్థితులపై ఉన్నతాధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా ప్రజలకు తాగునీరు అందించడం, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు లేకుండా చూడటం, వ్యవసాయం, పశుసంపదపై ప్రతికూల ప్రభావం పడకుండా జాగ్రత్తలు తీసుకోవడం వంటి అంశాలపై సీఎం పలు సూచనలు చేశారు. సమస్యలు తీవ్రరూపం దాల్చిన తర్వాత స్పందించకుండా, ముందుగానే పరిస్థితులను అంచనా వేసి కార్యాచరణ రూపొందించాలని స్పష్టం చేశారు. ఎల్‌నినో పరిస్థితులపై ప్రజలకు అవగాహన కల్పించి, అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా వినియోగించుకునేలా చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. రాష్ట్రంలోని పట్టణాలు, గ్రామాల్లో తాగునీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. నీటి లభ్యత, మిగతా 2లో..






# ఏపీలో మోగిన స్థానిక నగారా

- మున్సిపల్, పరిషత్, పంచాయతీలకు షెడ్యూల్ • ఒకేసారి విడుదల చేసిన ఎన్నికల సంఘం • రాష్ట్రమంతా అమల్లోకి వచ్చిన కోడ్ • 100 పట్టణ స్థానిక సంస్థలకు నోటిఫికేషన్లు • ఈ నెల 28న మున్సిపల్ ఎన్నికలు • నవంబరు 3న ఎంపీటీసీ, జడ్పీటీసీలకు.. • నవంబరు 26 నుంచి పంచాయతీలకు.. • మూడు విడతల్లో ఎన్నికలు • డిసెంబరు 2 దాకా స్థానిక ఎన్నికల జోరు • పోలింగ్‌లో పాల్గొననున్న 1.03 కోట్ల మంది పట్టణ ఓటర్లు • ఈసీ నోటిఫికేషన్ విడుదల

అమరావతి, అక్టోబరు 14 (వార్త వేదిక సూర్య):

స్థానిక సమరానికి నగారా మోగింది. స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్‌ను బుధవారం రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. ఒకేసారి మున్సిపల్, పరిషత్, గ్రామ పంచాయతీల ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసింది. పట్టణ, గ్రామీణ స్థానిక సంస్థలకు ఎన్నికల నిర్వహణకు తేదీలను ప్రకటించింది. ఇందులోభాగంగా 100 పట్టణ స్థానిక సంస్థలకు ఎన్నికల నోటిఫికేషన్లు జారీచేసింది. మిగిలిన 23 పట్టణ మిగతా 2లో..

## తెలంగాణను పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దాలి

- యువత, మహిళలకు పరిశ్రమల్లో సమాన అవకాశాలు • 2047నాటికి 3లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం • ఔటర్, ప్రాంతీయ వలయ రహదారుల మధ్య తయారీ పరిశ్రమలకు ప్రోత్సాహం • హైదరాబాద్‌లో ప్రపంచ వ్యాపార సదస్సును ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, అక్టోబర్ 14 (వార్త వేదిక సూర్య):

తెలంగాణ రాష్ట్రాన్ని అత్యుత్తమ పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు యువత, మహిళలకు పారిశ్రామిక రంగంలో తగిన ప్రాధాన్యం కల్పించాల్సిన అవసరం ఉం దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రంలో నూతన పరిశ్రమలు, అంకుర సంస్థల స్థాపనకు యువ పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో సమాఖ్య వాణిజ్య మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ వ్యాపార సదస్సు ప్రా రంభ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. కొత్త ఆలో చనలు, ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న మార్పులు, ఆధునిక వ్యాపార విధానాలను యువతకు పరిచయం చేయడంలో ఇలాంటి సదస్సులు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. అనుభవజ్ఞులైన పారిశ్రామికవేత్తల ఆలోచనలు, అనుభవాల నుంచి యువత నేర్చుకోవడానికి ఇటువంటి వేదికలు దోహదపడతాయని తెలిపారు. తెలంగాణను 20 47 నాటికి మూడు లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక శక్తిగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందని వివరించారు. 2025లో నిర్వ హించిన తెలంగాణ అభ్యుదయ సదస్సులో రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన లక్ష్యాలను నిర్దేశించి, భవిష్యత్ ప్ర ణాళిక పత్రాన్ని విడుదల చేసినట్లు గుర్తుచేశారు. రాష్ట్రాన్ని మూడు ప్రాంతీ య ఆర్థిక విభాగాలుగా విభజించి, ఆయా ప్రాంతాల భౌగోళిక పరిస్థితులు, జనాభా, వనరులకు అ నుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. పరిశ్రమల స్థాపనకు అనుకూ లమైన వాతావరణం కల్పించడం, పెట్టుబడులను ఆకర్షిం చడం, యువతకు ఉపాధి అవకాశాలు పెంచడం ఈ ప్రణాళికలో ముఖ్యమైన అంశాలని పేర్కొన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు పూర్తయ్యే 2047 నాటికి భార త్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మిగతా 2లో..





# పాలమూరు ప్రాజెక్టులు పూర్తి చేసి తీరుతాం

- నార్లాపూర్ రిజర్వాయర్ వద్ద రెండు బాహుబలి మోటార్లు ప్రారంభం • చివరి ఆయకట్టుకూ సాగునీరు అందిస్తాం • గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసింది: మంత్రి జూపల్లి

హైదరాబాద్ (వార్త వేదిక సూర్య):

ఉమ్మడి పాలమూరు జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి, చివరి ఆయకట్టుకు సైతం నీరందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా నార్లాపూర్ రిజర్వాయర్ వద్ద ఏర్పాటు చేసిన రెండు భారీ బాహుబలి మోటార్లను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ మోటార్ల ద్వారా రిజర్వాయర్‌లోకి నీటిని ఎత్తిపోయనున్నారు. ప్రాజెక్టు మిగతా 2లో..



## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

- మహిళల ఆత్మగౌరవాన్ని చాటే పూల పండుగ
- రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా సంబరాలు • ఎర్రమంజిల్ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ర్యాలయంలో మహిళా ఉద్యోగులతో కలిసి బతుకమ్మ ఆడిన మంత్రి సీతక్క

2లో..



## పాలమూరుకు మళ్లీ వలసల శాపం

- కర్ణాటక రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దళిత కూలీల మృతి
- బాధిత కుటుంబాలకు రూ.10 లక్షల పరిహారం ఇవ్వాలి • కాంగ్రెస్ పాలనలో సాగునీరు, విద్యుత్ కష్టాలతో వలసలు • మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపణ



2

# పేదలకు గౌరవప్రదమైన నివాసాలు

- పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లు
- పేదలు నివసించే ప్రాంతాల్లోనే నిర్మాణాలు
- తొలి విడతలో లక్ష ఇళ్ల నిర్మాణమే లక్ష్యం
- మేడ్చల్‌లో 480 మంది లబ్ధిదారుల ఎంపిక
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



మేడ్చల్, అక్టోబర్ 14 (వార్త వేదిక సూర్య):

రాష్ట్రంలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందించే విషయంలో పార్టీలకు అతీతంగా వ్యవహరిస్తున్నామని, అధికార పార్టీకి చెందిన శాసనసభ్యులు ఉన్న నియోజకవర్గాలతోపాటు ప్రతిపక్ష పార్టీల శాసనసభ్యులు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతాల్లోనూ అర్హులకు సమానంగా ఇళ్లను కేటాయిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ, అర్హులైన ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని తెలిపారు. ఇళ్ల కేటాయింపుల్లో ఎలాంటి వివక్షకు తావులేదని, అర్హతలే ప్రామాణికంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నామని పేర్కొన్నారు. మిగతా 2లో..



## గ్లోబల్ రైజింగ్ సమ్మిట్‌కు తరలిరండి

- 'రైజింగ్ తెలంగాణ' లక్ష్య సాధనలో భాగస్వాములు కండి • 'సమాఖ్య గ్లోబల్ బిజినెస్ మీట్ – 2026'లో మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్, అక్టోబర్ 14 (వార్త వేదిక సూర్య):

'తెలంగాణ రైజింగ్–2047' విజన్‌కు అనుగుణంగా డిసెంబర్ 7నుంచి 9వరకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న 'తెలంగాణ గ్లోబల్ రైజింగ్ సమ్మిట్ 2026'లో పాల్గొనాలని పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, ఆవిష్కర్తలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టి... 'రైజింగ్ తెలంగాణ' మిగతా 2లో..

## పాలమూరుకు మళ్లీ వలసల శాపం

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

పాలమూరు ప్రాంతంలో మళ్లీ వలసలు పెరగడానికి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే కారణమని బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత, మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. ఉపాధి కోసం కర్ణాటకకు వలస వెళ్లి యాదగిరి జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గద్వాల జిల్లా గట్టు మండలం ఇందువాసి గ్రామానికి చెందిన దళిత కూలీలు ఏసేపు, నాగన్న కుటుంబాలను ఆయన పరామర్శించారు. క్షతగాత్రులను ఆదుకోవాలని, బాధిత కుటుంబాలకు తక్షణ ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు పార్టీ తరఫున బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో ఇద్దరు కూలీలు మృతి చెందగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారని హరీశ్‌రావు పేర్కొన్నారు. కాళ్లు, చేతులు విరిగి, నడుము గాయాలతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే రూ.10 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, క్షతగాత్రులకు ఉచిత వైద్యంతో పాటు తగిన పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలోనే పేద కుటుంబాలు వలస వెళ్లి ప్రమాదానికి గురైనా ప్రభుత్వం స్పందించలేదని విమర్శించారు.

**సాగునీరు, విద్యుత్ లేక ఎండుతున్నాయి**

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్, కల్వకుర్తి వంటి పెండింగ్ ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్లి పాలమూరు జిల్లాలో సుమారు 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందించామని హరీశ్‌రావు పేర్కొన్నారు. రైతుబంధు, 24 గంటల విద్యుత్ సరఫరాతో వ్యవసాయానికి తోడ్పాటు అందించామని చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో సాగునీరు, విద్యుత్ సరఫరా సరిగా లేక పంటలు ఎండిపోతున్నాయని, దీంతో కూలీలు ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్తున్నారని ఆరోపించారు. శ్రీశైలంలో నీరు అందుబాటులో ఉన్నప్పటికీ ఎత్తిపోతల పథకాల మోటార్లను పూర్తిస్థాయిలో నడపడం లేదని విమర్శించారు. పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో మిగిలిన పనులను వేగంగా పూర్తి చేసి నీటిని అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తారా లేదా అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టిను ప్రశ్నించారు.

**కూలీలకు ఆర్థిక సాయం ఎక్కడ?**

వ్యవసాయ కూలీలకు ఏటా రూ.12 వేల ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేయాలని హరీశ్‌రావు కోరారు. ఆ సాయం అందితే పేద కుటుంబాలకు కొంత ఉపశమనం లభించేదని వ్యాఖ్యానించారు. ప్రత్యామ్నాయ పంటలకు ఉచితంగా విత్తనాలు అందించాలని, రైతులకు పెట్టుబడి సాయం విడుదల చేయాలని, కరువు పరిస్థితులు ఏర్పడితే ఉపాధి హామీ పనిదినాలు పెంచి కూలీలను ఆదుకోవాలని సూచించారు. కృష్ణా జలాలపై రాష్ట్రానికి రావాల్సిన వాటా విషయంలో ప్రభుత్వం సమర్థంగా వ్యవహరించడం లేదని ఆయన ఆరోపించారు. సాగునీటి ప్రాజెక్టుల ద్వారా అందుబాటులో ఉన్న నీటిని పూర్తిస్థాయిలో వినియోగించి చివరి ఆయకట్టుకు నీరందించాలని కోరారు. బాధిత కుటుంబాలకు పరిహారం ప్రకటించడంతో పాటు, రైతులకు సాగునీరు, నిరంతర విద్యుత్ అందించకపోతే బీఆర్ఎస్ తరఫున పోరాటం చేస్తామని హెచ్చరించారు. పరామర్శ కార్యక్రమంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్యే విజయుడు, మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, చిట్టెం రామ్మోహన్ రెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎల్‌నినో ప్రభావంపై ముందస్తు చర్యలు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

ఎల్‌నినో ప్రభావంతో రానున్న యాసంగి సీజన్‌లో వరి సాగు విస్తీర్ణం తగ్గడంతో పాటు పశుగ్రాస కొరత ఏర్పడే అవకాశాలున్న నేపథ్యంలో ముందస్తు చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. పంట వ్యర్థాలను కాల్చకుండా పశుగ్రాసంగా వినియోగించుకునేలా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. అవసరమైతే జిల్లా కలెక్టర్లు వానాకాలం పంటల నుంచి లభించే పశుగ్రాసాన్ని కొనుగోలు చేసి అందుబాటులో ఉంచాలని తెలిపారు. మరోవైపు, శాటిలైట్ సమాచారం, కృత్రిమ మేధ ఆధారంగా నేలలోని పోషకాలను అంచనా వేసే సాంకేతికతను పరిశీలించి, రైతులకు సమగ్ర సమాచారం అందించే అవకాశాలను అధ్యయనం చేయాలని స్పష్టం చేశారు. బుధవారం సచివాలయంలో వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ప్రస్తుత పంటల పరిస్థితి, ఆయిల్‌పామ్ సాగు విస్తరణ, వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద పరికరాల పంపిణీ, గోదాముల నిర్మాణాల పురోగతిని సమీక్షించారు.

**పంట వ్యర్థాలను కాల్చకుండా చూడాలి**

గత రబీ సీజన్‌లో సుమారు 18 లక్షల ఎకరాల్లో పంట వ్యర్థాలను రైతులు కాల్చినట్లు మంత్రి తెలిపారు. ఈ ఖరీఫ్ పంటల కోతల అనంతరం వ్యర్థాలను తగులబెట్టకుండా పశుగ్రాసంగా ఉపయోగించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# ఎల్‌నినోపై అవగాహన కల్పించాలి

(మొదటి పేజీ తరువాయి)

అవసరాలు, సరఫరా వ్యవస్థల సామర్థ్యాన్ని పరిశీలించి ప్రాంతాలవారీగా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. నీటి వనరుల్లో నిల్వలు తగ్గే పరిస్థితులను ముందుగానే గుర్తించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. అవసరమైన చోట నీటి సరఫరా వ్యవస్థలను మెరుగుపరచడంతోపాటు, ప్రజలకు తాగునీరు అందించడంలో నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు. విద్యుత్ సరఫరా విషయంలోనూ ముందస్తు ప్రణాళిక అవసరమని పేర్కొన్నారు. ఎండలు, వర్షాభావ పరిస్థితుల కారణంగా విద్యుత్ వినియోగం పెరిగినా, నీటి సరఫరా వ్యవస్థలు, వ్యవసాయ అవసరాలకు ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో నీటి వినియోగాన్ని మరింత సమర్థంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి సూచించారు. నిర్మాణ రంగంతోపాటు ఇతర అవసరాలకు శుద్ధి చేసిన మురుగునీటిని వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మురుగునీటి శుద్ధి కేంద్రాల్లో శుద్ధి చేసిన నీటిని తగిన ప్రమాణాలకు అనుగుణంగా వినియోగించడం ద్వారా తాగునీటిపై ఒత్తిడిని తగ్గించవచ్చని పేర్కొన్నారు. ముఖ్యంగా భవన నిర్మాణాలు, ఇతర తాగడానికి అవసరం లేని పనులకు శుద్ధి చేసిన నీటిని అందుబాటులోకి తీసుకురావడంపై దృష్టి సారించాలని తెలిపారు. నీటి వృథాను అరికట్టడం, వర్షపు నీటి సంరక్షణకు ప్రోత్సాహం కల్పించడం, అందుబాటులో ఉన్న వనరులను సమర్థంగా వినియోగించడం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో పశుసంపద సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. పశువులకు తాగునీరు, పశుగ్రాసం కొరత రాకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. వర్షాభావ పరిస్థితులు కొనసాగితే పశుగ్రాసం ఉత్పత్తిపై ప్రభావం పడే అవకాశం ఉన్నందున, అందుబాటులో ఉన్న వనరులను అంచనా వేసి అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పశువుల పెంపకంపై ఆధారపడే కుటుంబాలకు ఇబ్బందులు తలెత్తకుండా పశుసంవర్ధక శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరిస్థితులకు అనుగుణంగా పశుగ్రాసం నిల్వలు, సరఫరా, పశువైద్య సేవలపై పర్యవేక్షణ కొనసాగించాలని పేర్కొన్నారు. వాతావరణ పరిస్థితులపై ప్రజలకు సరైన సమాచారం అందించి, అనవసర ఆందోళనకు తావులేకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రతి మండలానికి గ్రూప్–1, గ్రూప్–2 అధికారులను నియమించి పరిస్థితుల పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. సంబంధిత మండలాల్లో తాగునీరు, విద్యుత్, పశుగ్రాసం, వ్యవసాయం తదితర అంశాలపై ఎప్పటికప్పుడు సమాచారం సేకరించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి అందించేలా వ్యవస్థ ఏర్పాటు చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి తక్షణ చర్యలు చేపట్టేందుకు ఈ పర్యవేక్షణ ఉపయోగపడాలని పేర్కొన్నారు. జిల్లాలవారీగా పరిస్థితులను నిరంతరం సమీక్షిస్తూ, అవసరమైన చోట శాఖల మధ్య సమన్వయంతో చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎల్‌నినో ప్రభావం ఎంతవరకు ఉంటుందన్నది వాతావరణ అంచనాలపై ఆధారపడి ఉన్నప్పటికీ, ప్రజల అవసరాలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు సంసిద్ధతతో వ్యవహరించాలని సీఎం స్పష్టం చేశారు.

# తెలంగాణను పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దాలి

(మొదటి పేజీ తరువాయి)

తీర్చిదిద్దాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పష్టమైన లక్ష్యాలతో ముందుకు సాగాలని అభిప్రాయపడ్డారు. ఔటర్ వలయ రహదారి పరిధిలోని సుమారు 2,100 చదరపు కిలోమీటర్ల ప్రాంతంలో ఉన్న 1.34 కోట్ల జనాభా అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రధాన పట్టణ ఆర్థిక ప్రాంతాన్ని గుర్తించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. హైదరాబాద్‌లో కాలుష్యాన్ని కలిగించే పరిశ్రమలను ఔటర్ వలయ రహదారికి వెలుపలికి తరలించి, నగరంలో సేవల రంగానికి ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు చెప్పారు. పరిశ్రమల తరలింపునకు అవసరమైన రాయితీలు, అనుమతులు, ఇతర సహకారం అందించేందుకు ప్రత్యేక విధానాన్ని తీసుకొచ్చినట్లు వివరించారు. అదే విధంగా ఔటర్ వలయ రహదారికి వెలుపల సుమారు 50 కిలోమీటర్ల పరిధిలో 360 కిలోమీటర్ల మేర ప్రాంతీయ వలయ రహదారిని అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ రెండు వలయ రహదారుల మధ్యనున్న సుమారు 10,500 చదరపు కిలోమీటర్ల ప్రాంతాన్ని పట్టణ పరిసర ఆర్థిక ప్రాంతంగా అభివృద్ధి చేసి, తయారీ పరిశ్రమలకు కేంద్రంగా తీర్చిదిద్దాలని ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. ప్రాంతీయ వలయ రహదారి నుంచి రాష్ట్ర సరిహద్దుల వరకు ఉన్న సుమారు లక్ష చదరపు కిలోమీటర్ల ప్రాంతాన్ని గ్రామీణ వ్యవసాయ ఆర్థిక ప్రాంతంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని రేవంత్ రెడ్డి వివరించారు. హైదరాబాద్ అభివృద్ధిలో ఔటర్ వలయ రహదారి కీలక పాత్ర పోషించిందని, మెరుగైన రవాణా అనుసంధానం వల్ల సమాచార సాంకేతిక రంగం, ఔషధ పరిశ్రమలు, విద్య, సేవల రంగాలు విస్తరించాయని పేర్కొన్నారు. ఇదే తరహాలో ప్రాంతీయ వలయ రహదారి పరిధిలోనూ కొత్త పరిశ్రమలు, వ్యాపార సంస్థలు ఏర్పాటయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రపంచంలోని ప్రముఖ నగరాలతో పోటీపడే స్థాయికి హైదరాబాద్‌ను తీసుకెళ్లడం తమ లక్ష్యమని చెప్పారు. భారతీయులు అంతర్జాతీయ సంస్థల్లో ఉన్నత స్థానాల్లో పనిచేయడమే కాకుండా, సొంతంగా అంకుర సంస్థలను స్థాపించి పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని కోరారు. పారిశ్రామిక రంగంలో మహిళల భాగస్వామ్యం పెరిగితే దేశ ఆర్థిక పురోగతికి మరింత ఊతం లభిస్తుందన్నారు. మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. యువత, మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా పరిశ్రమల స్థాపన పెరగడంతోపాటు ఉపాధి అవకాశాలు విస్తరిస్తాయని అభిప్రాయపడ్డారు. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న నూతన విధానాలు, చట్టాలు, సాంకేతిక మార్పులపై యువత అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ రెండు రోజుల సదస్సులో ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉపసభాపతి రఘురామకృష్ణరాజు, ఎంపీలు లక్ష్మణ్, వేంనరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు. పెట్టుబడులు, నూతన ఆవిష్కరణలు, యువతకు అవకాశాలు, మహిళా సాధికారత అంశాలపై చర్చించేందుకు ఈ సదస్సు వేదికగా నిలిచింది.

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

హైదరాబాద్, అక్టోబర్ 14 (వార్త వేదిక సూర్య):



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఉత్సాహంగా సాగుతున్నాయి. ఎర్రమంజిల్‌లోని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మహిళా ఇంజనీరింగ్ సిబ్బందితో కలిసి బతుకమ్మ ఆడుతూ, పాటలు పాడుతూ పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. మంత్రి తమతో కలిసి వేడుకల్లో పాల్గొనడంతో మహిళా ఉద్యోగులు ఆనందం వ్యక్తం చేశారు. సంప్రదాయ దుస్తులు, రంగురంగుల పూల బతుకమ్మలతో కార్యాలయ ప్రాంగణం సందడిగా మారింది. అనంతరం గాంధీభవన్‌లో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో మంత్రి సీతక్క మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అందించిన సహకారంతో పండుగను ఘనంగా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. బతుకమ్మ వేడుకల ద్వారా గిన్నిస్ ప్రపంచ రికార్డు సాధించామని పేర్కొన్నారు. మహిళలు ఇతరులపై ఆధారపడే స్థాయి నుంచి సమాజాన్ని శాసించే స్థాయికి ఎదగాలన్నది ముఖ్యమంత్రి ఆకాంక్ష అని చెప్పారు.

**మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక**

బతుకమ్మ తెలంగాణ మహిళల ఆత్మగౌరవాన్ని నిలబెట్టే పండుగ అని సీతక్క అన్నారు. పూర్వీకులు అందించిన ఈ పురాతన సంప్రదాయాన్ని, సంస్కృతిని, జీవన విధానాన్ని భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు. చెరువులను పూజిస్తూ, ప్రకృతిలో లభించే పూలతో బతుకమ్మను పేర్చి ఆరాధించడం ఈ పండుగ ప్రత్యేకత అని వివరించారు. ఆడబిడ్డ అమ్మగారింటికి వచ్చి కుటుంబ సభ్యులతో ఆత్మీయతను పంచుకునే వేడుకగా బతుకమ్మకు విశిష్ట స్థానం ఉందన్నారు. దేశవిదేశాల్లో నివసిస్తున్న తెలంగాణ మహిళలు సైతం బతుకమ్మను ఘనంగా నిర్వహించడం మన సంస్కృతి గొప్పతనానికి నిదర్శనమని తెలిపారు. ఆస్తులు, పదవులు కోల్పోయినా తిరిగి పొందవచ్చని, కానీ కనుమరుగైన సంస్కృతి, సంప్రదాయాలను తిరిగి తీసుకురావడం కష్టమని అన్నారు. ఆటపాటలు, సంస్కృతి, సంప్రదాయాలే మహిళలకు పూర్వీకులు అందించిన గొప్ప ఆస్తులని పేర్కొన్నారు. మహిళల ఆత్మగౌరవానికి ప్రాధాన్యమిస్తూ ప్రభుత్వం మహిళా ఆత్మగౌరవ భవనాలను నిర్మిస్తోందని తెలిపారు.

**ఉద్యోగ బాధ్యతల మధ్య పండుగ సందడి**

పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ కార్యాలయంతో పాటు రాష్ట్ర సచివాలయంలోనూ మహిళా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. విధి నిర్వహణ మధ్య సమయం కేటాయించి మహిళా ఉద్యోగులు సంప్రదాయబద్ధంగా బతుకమ్మలను పేర్చి, ఆటపాటలతో సంబరాలు చేసుకున్నారు. తెలంగాణ సంస్కృతి, మహిళల ఐక్యత, కుటుంబ అనుబంధాలను ప్రతిబింబించేలా వేడుకలు సాగాయి.

# మోగిన స్థానిక నగారా

(మొదటి పేజీ తరువాయి)

స్థానిక సంస్థలకు ప్రస్తుతం నోటిఫికేషన్ జారీచేయలేదు. కోర్టు కేసుల కారణంగా వాటి వార్డు డీలిమిటేషన్ ప్రక్రియ ఇంకా పూర్తి కాలేదు. వాటికి తర్వాత నోటిఫికేషన్లు ఇవ్వనున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనీల్‌చంద్ర పునేఠా తెలిపారు. రాష్ట్రంలోని మొత్తం 123 పట్టణ స్థానికసంస్థల్లో 13 మున్సిపల్ కార్పొరేషన్లు, 77 మున్సిపాలిటీలు, 10నగర పంచాయతీలకు ప్రస్తుతం ఎన్నికల ప్రక్రియ ప్రారంభమవుతుందని చెప్పారు. గ్రేటర్ విశాఖపట్నం, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్లతోపాటు మరో 11 కార్పొరేషన్లు, 87 మున్సిపాలిటీలు, నగర పంచాయతీలకు కమిషన్ ఎన్నికల నోటిఫికేషన్లు జారీచేసింది. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నాటి నుంచి డిసెంబరు 2 దాకా ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ తెలిపారు. హైకోర్టులో కేసులు ఉండి, ఆలస్యమైనందున 4 కార్పొరేషన్లు, 15 మున్సిపాలిటీలు, 4 నగరపంచాయతీలతో కలిపి మొత్తం 23 పట్టణస్థానిక సంస్థలకు మరోసారి షెడ్యూల్ ప్రకటిస్తామన్నారు. రాజకీయ పార్టీలతో నిర్వహించిన సమావేశంలో అందిన అభ్యర్థనలపై చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనీల్‌చంద్రపునేఠా అన్నారు. అర్హత కలిగిన ప్రతి అభ్యర్థికీ పోటీ చేసే హక్కు ఉంటుందని, నామినేషన్ల దాఖలులో ఆటంకాలు ఎదురు కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. కుల ధ్రువీకరణ పత్రాలు, నో డ్యూ సర్టిఫికెట్‌లను కూడా 24 గంటల్లోపు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. సమస్యాత్మక ప్రాంతాల్లో సీసీటీవీ ఫుటేజీ ఏర్పాటు చేస్తున్నామని, ఫుటేజీ స్టోరేజ్ 60 రోజుల వరకు ఉండేలా ఆదేశాలిస్తామన్నారు. మద్యం విచ్చలవిడి ప్రవాహంపై కట్టడికి ఎక్సైజ్‌శాఖను ఆదేశిస్తామన్నారు. అభ్యర్థుల వ్యయాలకు సంబంధించి సీనియర్ ఐఏఎస్ అధికారిని నియమిస్తున్నామని, అదేవిధంగా శాంతిభద్రతల పర్యవేక్షణకు ఐజీ స్థాయి అధికారి అందుబాటులో ఉంటారన్నారు. బుధవారం నుంచి కోడ్ అమల్లోకి వస్తున్నందున జిల్లా ఎస్పీ, కలెక్టర్లు ఎన్నికల నిర్వహణపై దృష్టి సారించాలన్నారు. నామినేషన్ దాఖలు చేసే సమయంలో అభ్యర్థులకు భద్రత కల్పించాలన్నారు. కొత్త పథకాలు గ్రామాల్లోగాని, పట్టణాల్లో గాని ప్రారంభించరాదన్నారు. సంక్షేమ పథకాలు యథావిధిగా అమలవుతాయన్నారు.

**3942 వార్డులకు ఎన్నికలు..**

రాష్ట్ర వ్యాప్తంగా 87 మున్సిపాలిటీల్లో 3942 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. ఎస్ఈసీ ఈ లిస్ట్‌ను విడుదల చేసింది. ఇందులో అత్యధికంగా తెనాలి, ప్రొద్దుటూరు, హిందూపురం, ఆదోని, నంద్యాల మున్సిపాలిటీల్లో 52 వార్డులున్నాయి. అలానే చిలకలూరిపేట, మదనపల్లె, తాడిపత్రి, గుంతకల్, ధర్మవరం మున్సిపాలిటీల్లో 48 వార్డులున్నాయి. 18న నామినేషన్లుమున్సిపల్ ఎన్నికల ప్రక్రియ శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది. అదే రోజు ఎన్నికల అధికారులు నోటీసులు జారీచేయడంతో పాటు 18న నామినేషన్లను స్వీకరిస్తారు. 19న స్క్రూటినీ చేస్తారు. పట్టణ స్థానికసంస్థలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియపై అప్పీలు చేసుకునే అవకాశం లేదు. ఈ నెల 21న నామినేషన్ల ఉపసంహరణకు గడువిచ్చారు. అదే రోజు పోటీలో ఉన్నవారితో తుది జాబితా ప్రకటిస్తారు. 28వ తేదీన ఎన్నికలు ఉదయం 7 గంటల నుంచి సాయంత్ర 5 గంటల వరకు నిర్వహిస్తారు. ఎక్కడైనా పోలింగ్ నిలిచిపోతే 29న రీపోలింగ్ నిర్వహించి, 30న ఓట్లను లెక్కించి అదే రోజు ఫలితాలు ప్రకటిస్తారు.

**13 కార్పొరేషన్లకు ఎన్నికలు**

విజయనగరం, ఏలూరు, మచిలీపట్నం, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, కడప, కర్నూలు, అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్లలో మేయర్‌తో పాటు వార్డు సభ్యుల ఎన్నికలకు నోటిఫికేషన్లు జారీ అయ్యాయి. గ్రేటర్ విశాఖపట్నం, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్లకు కూడా ప్రత్యేక నోటిఫికేషన్లు విడుదల చేశారు. మున్సిపాలిటీ, నగర పంచాయతీల్లో చైర్‌పర్సన్‌తో పాటు వార్డు సభ్యులను ఎన్నుకోనున్నారు. కార్పొరేషన్లలో డిప్యూటీ మేయర్, మున్సిపాలిటీ, నగర పంచాయతీల్లో వైస్ చైర్‌పర్సన్‌లను ఎన్నుకునేందుకు నవంబర్ 1న ఎన్నికైన సభ్యులకు నోటీసులు జారీచేసి, నవంబరు 5 లేక 6 తేదీల్లో ఎన్నుకుంటారు.

**నవంబరు 3న ప్రాదేశిక ఎన్నికలు**

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను ఒకే విడతలో నిర్వహించనున్నారు. ఈ నెల 19న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేస్తారు. అక్టోబర్ 21న ఎన్నికల నోటీసులు జారీచేస్తారు. 23వ తేదీ నామినేషన్ల స్వీకరణకు చివరి తేదీ కాగా, 24న పరిశీలన, 27న ఉపసంహరణ ప్రక్రియ ముగుస్తుంది. నవంబర్ 3న పోలింగ్, అవసరమైతే 4న రీపోలింగ్, 5న ఓట్ల లెక్కింపు చేపడతారు.

**3 విడతల్లో పంచాయతీ ఎన్నికలు**

గ్రామ పంచాయతీ ఎన్నికలను 3 విడతల్లో నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. తొలి విడత నవంబరు 13న, రెండో విడత నవంబరు 16న, మూడో విడత నవంబరు 19న నోటిఫికేషన్లు జారీ చేస్తారు. మొదటి విడతలో నవంబరు 26న, రెండో విడతలో నవంబరు 29న, మూడో విడతలో డిసెంబరు 2న పోలింగ్ నిర్వహిస్తారు. అవసరమైన చోట్ల వరుసగా నవంబరు 27, 30, డిసెంబరు 3వ తేదీల్లో రీపోలింగ్ చేపడతారు.

## పేదలకు గౌరవప్రదమైన నివాసాలు

(మొదటి పేజీ తరువాయి)

మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా పరిధిలోని పోచారంలో ఇందిరమ్మ టవర్ల నిర్మాణానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఇన్‌ఛార్జి, రాష్ట్ర పరిశ్రమలు, సమాచార సాంకేతిక శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ హైదరాబాద్‌లో భూముల విలువ ఎకరాకు వందల కోట్ల రూపాయలకు చేరినప్పటికీ, నగరంలోనే నివసిస్తూ జీవనోపాధి పొందుతున్న పేదలకు వారి ప్రాంతాలకు సమీపంలోనే ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్న ఉద్దేశంతో ఇందిరమ్మ టవర్ల కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. పేదలకు కేవలం ఇళ్లను కేటాయించడమే కాకుండా, వారు నివసించే ప్రాంతాల్లోనే గౌరవప్రదమైన జీవనానికి అవసరమైన అవకాశాలు కల్పించాలన్నది ప్రభుత్వ ఆలోచనగా పేర్కొన్నారు.నగరంలో ఉపాధి పొందుతున్న పేదలను దూర ప్రాంతాలకు తరలించడం వల్ల వారి రోజువారీ జీవనానికి, పనులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని మంత్రి తెలిపారు. ఇలాంటి పరిస్థితులకు ముగింపు పలికి, ప్రజల ఉపాధికి ఆటంకం కలగకుండా నివాస సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. నగర ప్రాంత అభివృద్ధి పరిధిలో తొలి విడతగా లక్ష ఇళ్ల నిర్మాణాన్ని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని వెల్లడించారు. మొత్తం 23 నియోజకవర్గాల్లో ఇందిరమ్మ టవర్ల నిర్మాణ పనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియను పూర్తి చేసినట్లు తెలిపారు. ఇప్పటికే ఆరు ప్రాంతాల్లో నిర్మాణాలకు శంకుస్థాపనలు నిర్వహించామని, మిగిలిన ప్రాంతాల్లోనూ దశలవారీగా పనులను ముందుకు తీసుకెళ్లేందుకు చర్యలు చేపడుతున్నామని వివరించారు.మేడ్చల్ నియోజకవర్గంలో తొలి విడతగా 480 మంది లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఈ ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు బహిరంగ డ్రా పద్ధతిని అనుసరించినట్లు తెలిపారు. ఆన్ లైన్ ద్వారా అందిన దరఖాస్తులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారని, ఇప్పటికే సొంత ఇల్లు ఉన్నవారిని గుర్తించి, దరఖాస్తుదారుల అర్హతలను ధ్రువీకరించిన అనంతరం లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు వివరించారు. అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా నిబంధనల ప్రకారం వ్యవహరిస్తున్నామని, ఎంపిక ప్రక్రియపై ప్రజలకు నమ్మకం కలిగించేలా పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తున్నామని పేర్కొన్నారు. ఇందిరమ్మ టవర్ల నిర్మాణం పూర్తయితే నగర ప్రాంతాల్లో నివసించే అర్హులైన పేద కుటుంబాలకు సొంత నివాసం అందుబాటులోకి రావడంతోపాటు, వారి ఉపాధి అవకాశాలకు సమీపంలోనే నివసించే వెసులుబాటు కలుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, గృహ నిర్మాణ శాఖ ఎండీ వి.పి. గౌతమ్, జిల్లా కలెక్టర్ మనూచౌదరి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పాలమూరు ప్రాజెక్టులు పూర్తి చేసి తీరుతాం

(మొదటి పేజీ తరువాయి)

పనులను వేగవంతం చేసి, రైతులకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

**గత పాలకుల నిర్లక్ష్యంతోనే జాప్యం**

పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం పనులు పూర్తికాకముందే జాతికి అంకితం చేసిందని జూపల్లి విమర్శించారు. కాలువలు, పంపిణీ కాలువలు, ఇతర అనుబంధ పనులను పూర్తిచేయలేదని ఆరోపించారు. గత పాలకులు ప్రాజెక్టును పూర్తిచేసి ఉంటే ప్రస్తుతం ఈ పరిస్థితి ఎదురయ్యేది కాదన్నారు. రాజకీయ లబ్ధి కోసం బీఆర్ఎస్ నేతలు అసత్య ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల ద్వారా లక్షలాది ఎకరాలకు నీరందించాల్సి ఉందని మంత్రి పేర్కొన్నారు. మహాత్మాగాంధీ–కల్వకుర్తి ఎత్తిపోతల పథకం కింద 4.60 లక్షల ఎకరాలు, నెట్టెంపాడు ప్రాజెక్టు ద్వారా రెండు లక్షల ఎకరాలు, భీమా ప్రాజెక్టు ద్వారా మరో రెండు లక్షల ఎకరాలు, కోయిలాసాగర్ కింద 50వేల ఎకరాలకు సాగునీరు అందించాల్సి ఉందని వివరించారు.

**రూ.8 లక్షల కోట్ల అప్పులు చేసి ఏం సాధించారు?**

రాష్ట్రాన్ని రూ.8 లక్షల కోట్ల అప్పుల కుప్పగా మార్చిన గత పాలకులు, ఉమ్మడి పాలమూరు జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులను ఎందుకు పూర్తిచేయలేదని జూపల్లి ప్రశ్నించారు. రైతుల ప్రయోజనాల కంటే రాజకీయ ప్రచారానికే ప్రాధాన్యమిచ్చారని విమర్శించారు. ప్రాజెక్టుల వాస్తవ పరిస్థితులను తెలుసుకోకుండా ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం మేరకు, సాగునీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఎప్పటికప్పుడు ప్రాజెక్టులపై సమీక్షలు నిర్వహిస్తూ పెండింగ్ పనులను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ప్రాజెక్టుల వారీగా సమస్యలను గుర్తించి, పనుల పురోగతిని పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేసి వ్యవసాయానికి అవసరమైన నీటిని అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ ప్రాధాన్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## గ్లోబల్ రైజింగ్ సమ్మిట్‌కు తరలిరండి

(మొదటి పేజీ తరువాయి)

లక్ష్య సాధనలో భాగస్వామ్యం కావాలని ఆహ్వానించారు. సమాఖ్య ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన 'సమాఖ్య గ్లోబల్ బిజినెస్ మీట్–2026'కు గౌరవ అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని తెలిపారు. ఇందుకోసం రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి, నూతన పరిశ్రమలకు ప్రోత్సాహం, వ్యాపారాలకు అనుకూల వాతావరణం కల్పించడంపై దృష్టి సారించామన్నారు. దేశ ఆర్థికాభివృద్ధిలో తెలంగాణ మరింత కీలక పాత్ర పోషించేలా పరిశ్రమలు, నూతన సాంకేతికతలు, ఆవిష్కరణలకు ప్రాధాన్యమిస్తున్నామన్నారు. హైదరాబాద్‌లో ఐటీ, సాంకేతిక రంగాలను మరింత అభివృద్ధి చేయడంతో పాటు, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లోనూ తయారీ రంగం, వ్యవసాయ ఆధారిత పరిశ్రమల ఏర్పాటును ప్రత్యేకంగా ప్రోత్సహిస్తున్నామన్నారు. ఐటీ, ఫార్మా, లైఫ్ సైన్సెస్‌తో పాటు ఏఐ, ఏరోస్పేస్, రక్షణ రంగం, అధునాతన తయారీ లాంటి రంగాలకు ప్రాధాన్యమిస్తున్నామన్నారు.



# అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలి

**తెలంగాణలో 10 బాండ్ల పరిశీలన కేంద్రాలు ఏర్పాటు చేయాలి**

**అగ్రిగోల్డ్ బాధితుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు పశ్య పద్మ**

**నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 14 (వార్తా వేదిక సూర్య) :** తెలంగాణ రాష్ట్రంలోని అగ్రిగోల్డ్ బాధితులందరికీ న్యాయం చేయాలని, బాండ్ల పరిశీలన కోసం రాష్ట్రవ్యాప్తంగా 10 కేంద్రాలు ఏర్పాటు చేయాలని అగ్రిగోల్డ్ బాధితుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు పశ్య పద్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విజయవాడ కేంద్రంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కోర్టును వెంటనే అమల్లోకి తీసుకొచ్చి, బాధితులకు త్వరితగతిన న్యాయం అందించాలని కోరారు. నల్లగొండలోని మక్దూం భవన్‌లో జి. యాదయ్య చారి అధ్యక్షతన నిర్వహించిన అగ్రిగోల్డ్ బాధితుల సంఘం జిల్లా సమావేశంలో పశ్య పద్మ మాట్లాడారు. గత 12 ఏళ్లుగా బాధితులు న్యాయం కోసం పోరాడుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి బాధితుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. బాండ్ల పరిశీలనకు ప్రస్తుతం ప్రతిపాదించిన మూడు కేంద్రాలకు బదులుగా తెలంగాణలో 10 కేంద్రాలు ఏర్పాటు చేస్తే బాధితులకు ప్రయాణ భారం తగ్గుతుందని పేర్కొన్నారు. దూర ప్రాంతాల నుంచి వందల కిలోమీటర్లు ప్రయాణించాల్సి రావడం వల్ల బాధితులు అదనపు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రత్యేక వెరిఫికేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అగ్రిగోల్డ్ బాధితులు ధైర్యంగా ఉండాలని, వారి సమస్యల పరిష్కారం కోసం సంఘం నాయకులు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని పశ్య పద్మ భరోసా ఇచ్చారు. కోర్టు పర్యవేక్షణలో అగ్రిగోల్డ్ భూములను వేలం వేయాలని సూచించారు. భూములను చిన్నచిన్న కమతాలుగా విభజించి బహిరంగ వేలం నిర్వహిస్తే అధిక మొత్తంలో నిధులు సమకూరే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు.

### అగ్రిగోల్డ్ సంఘం నల్లగొండ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

సమావేశం అనంతరం అగ్రిగోల్డ్ బాధితుల సంఘం నల్లగొండ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా పల్లా దేవేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గన్నవరం యాదయ్య చారి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా టి. శ్రీను, ఎన్. రూపలత, ఎం. యాదగిరి, తండు వీరయ్య గౌడ్, ఎల్. వీరేష్‌లను, సహాయ కార్యదర్శులుగా సయ్యద్ అలీ, రవీందర్ రెడ్డి, వి. మాలతి, పి. లింగయ్యలను ఎన్నుకున్నారు. కోశాధికారిగా పున్న శంకర్‌ను, మరో 28 మందిని కౌన్సిల్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జి. రజిత, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి తదితర నాయకులు, అగ్రిగోల్డ్ బాధితుల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# చేనేతను ఆదరిద్దాం.. నేతన్నలకు చేయూతనిద్దాం!

## చేనేత వస్త్ర ప్రదర్శన ప్రారంభం



హైదరాబాద్: చేనేత వస్త్రాలను ఆదరించడం ద్వారా నేత కార్మికులకు ఉపాధి భరోసా కల్పించడంతోపాటు సంప్రదాయ కళలను భావితరాలకు అందించవచ్చని ఆంధ్రప్రదేశ్ చేనేత, జౌళి శాఖ ఐఎఎస్ కమిషనర్ జి. రేఖారాణి అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని శ్రీ సత్యసాయి నిగమాగమంలో ఏర్పాటు చేసిన చేనేత వస్త్ర ప్రదర్శన (గాంజు)–2026ను బుధవారం ఆమె నందమూరి మోహనరూప, నందమూరి సీమంతినితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రేఖారాణి మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే చేనేత రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక డిజైన్లతో రూపొందిస్తున్న చేనేత వస్త్రాలకు ప్రజలు ప్రాధాన్యమివ్వాలని కోరారు. చేనేత ఉత్పత్తుల కొనుగోలుతో నేతన్నల కుటుంబాలకు ఆర్థికంగా చేయూత లభిస్తుందని నందమూరి మోహనరూప పేర్కొన్నారు. అక్టోబరు 13 నుంచి 26 వరకు కొనసాగే ఈ ప్రదర్శన ప్రతిరోజూ ఉదయం 10 నుంచి రాత్రి 9 గంటల వరకు అందుబాటులో ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ప్రజలు ప్రదర్శనను సందర్శించి చేనేత వస్త్రాలను ఆదరించాలని కోరారు.

# నవంబర్ 1 లోగా 70 శాతం..

# అభ్యసన లక్ష్యాలు సాధించాలి

## జిల్లాలో వెనుకబడిన 100 పాఠశాలలపై ప్రత్యేక దృష్టి : కలెక్టర్ బి. చంద్రశేఖర్



**నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 14 (వార్తా వేదిక సూర్య):** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. చదవడం, రాయడం, గణిత నైపుణ్యాల్లో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, వారి పురోగతి కోసం ప్రత్యేక బోధనా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లో విద్యాశాఖ కార్యక్రమాలపై నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో అభ్యసన ఫలితాలు తక్కువగా ఉన్న 100 పాఠశాలలను గుర్తించి, నెల రోజుల్లో కనీసం 70 శాతం లక్ష్యాలు సాధించేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. నవంబర్ 1 లోగా నిర్దేశిత లక్ష్యాల సాధనపై దృష్టి సారించాలన్నారు.

### వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక బోధన

తరగతి గదుల్లో వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టాలని, హోంవర్క్ ఇచ్చినప్పుడు తల్లిదండ్రులకు సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. అయినప్పటికీ విద్యార్థుల్లో పురోగతి కనిపించకపోతే ప్రత్యామ్నాయ బోధనా పద్ధతులను అనుసరించాలన్నారు. హాస్టళ్లలోని విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పెంపునకు వార్డెన్లు కూడా బాధ్యత తీసుకోవాలని స్పష్టం చేశారు. ఉన్నత తరగతుల విద్యార్థులకు పాఠశాల సమయం ముగిసిన తర్వాత గంటపాటు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు పెంచేందుకు వినూత్న కార్యక్రమాలు చేపట్టాలని, దసరా, సంక్రాంతి సెలవుల అనంతరం విద్యార్థులు తిరిగి పాఠశాలలకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

### మాదకద్రవ్యాల విక్రయాలపై నిఘా

పాఠశాలలు, హాస్టళ్లలో విద్యార్థులు మాదకద్రవ్యాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల 100 మీటర్ల పరిధిలో పాన్ షాపులు, కిరాణా దుకాణాలు, మద్యం దుకాణాలు లేకుండా చూడాలని, ఎక్కడైనా ఉంటే వెంటనే స్థానిక తహసీల్దార్లు, పోలీసు అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ఆదేశించారు. ఈ అంశంపై దసరా సెలవుల అనంతరం జిల్లా స్థాయిలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామని తెలిపారు.

### మౌలిక వసతుల కొరతపై నివేదిక ఇవ్వాలి

జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లు, తాగునీరు, విద్యుత్ కనెక్షన్లు, లైట్లు, ఫ్యాన్లు అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. మరుగుదొడ్లు లేని పాఠశాలల వివరాలను వెంటనే జిల్లా విద్యాశాఖ అధికారికి సమర్పించాలని ఎంఈఓలకు సూచించారు. మౌలిక వసతుల కల్పనలో పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా, సంబంధిత ఇంజనీరింగ్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ప్రజాప్రతినిధుల సహకారాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

### వేసవికి ముందే తాగునీటి ప్రణాళిక

ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో నవంబర్, డిసెంబర్ నెలల్లో తాగునీటి సరఫరాకు ఇబ్బందులు తలెత్తే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. గతంలో తాగునీటి సమస్యలు ఎదురైన పాఠశాలలను గుర్తించి, వాటి వివరాలను స్థానిక ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లకు తెలియజేయాలన్నారు. ముందుగానే సమాచారం అందిస్తే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయవచ్చని తెలిపారు. పాఠశాలలు, హాస్టళ్లలో తాగునీటి సరఫరాపై మే 2027 చివరి వరకు ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్ష నిర్వహించి, సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పాఠశాలల పారిశుధ్య సిబ్బంది సేవలను తాగునీటి సరఫరా, పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణకు సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు.

### డిజిటల్ విద్యకు ప్రాధాన్యం

ప్రహరీ గోడలు లేని పాఠశాలల వివరాలను సేకరించి, వీజీ రామ్‌జీ పథకం కింద ప్రహరీల నిర్మాణానికి చర్య లు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఇంటర్నెట్ సౌక ర్యం ఉన్న అన్ని పాఠశాలల్లో డిజిటల్ లెర్నింగ్‌తోపాటు ఖాన్ అకాడమీ తరగతులను తప్పనిసరిగా నిర్వహించా లని ఆదేశించారు. 8, 9, 10 వ తరగతుల విద్యార్థులకు ఆధార్ కార్డులు అందించేందుకు వారి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి దరఖాస్తులు చేయించాలని సూచించా రు. తహసీల్దార్ల ద్వారా ఆధార్ కార్డుల జారీకి చర్యలు తీసుకుంటామని తెలిపారు. పాఠశాలల సివిల్ పనులు, డ్రాప్‌బాక్స్ తదితర అంశాలపైనా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో శిక్షణ సహాయ కలెక్టర్ ఎన్. శ్రీకాంత్ రెడ్డి, స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి సుసింధర్ రావు, ఎంఈఓలు, ఆర్‌సీఓలు, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూ ఎస్, టీఈఐడబ్ల్యూసీ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతతో కలెక్టరేట్ పనులు త్వరగా పూర్తి చేయాలి

## అధికారులకు కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశం



**నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 14 (వార్తా వేదిక సూర్య)** నల్లగొండ ప్రస్తుత కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న నూతన కలెక్టర్ కార్యాలయ భవన పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. బుధవారం నిర్మాణ పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సమావేశ మందిరం, ప్రజావాణి హాలు, వీడియో కాన్ఫరెన్స్ హాలు, మంత్రి, కలెక్టర్, అదనపు కలెక్టర్లు, జిల్లా రెవెన్యూ అధికారి ఛాంబర్లు, ఉద్యోగులు, సిబ్బంది విభాగాలను పరిశీలించి అవసరమైన మౌలిక సదుపాయాల ఏర్పాటుపై అధికారులకు సూచనలు చేశారు.

### ప్రజలకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు

ప్రజావాణి హాలులో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌండ్ సిస్టం, కంప్యూటర్లు, ప్రొజెక్టర్, ఇంటర్నెట్, ఏసీ, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రతి గదికి బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్‌తో పాటు ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలని, సమావేశ మందిరంలో విద్యుత్, సౌండ్ సిస్టం, సీటింగ్, ఫర్నిచర్, పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌కు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. లిఫ్టులకు అవసరమైన విద్యుత్ కనెక్షన్లు ఏర్పాటు చేయడంతోపాటు రెండో అంతస్తులోని కార్యాలయాలకు సీసీ కెమెరాలు అమర్చాలని, వీడియో కాన్ఫరెన్స్ హాలులో టీవీ, మైక్ సిస్టం ఏర్పాటు చేయాలని తెలిపారు. టైల్స్, గ్లాస్ ఫిట్టింగ్ పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని, భవనంలో ఎక్కడా నీటి లీకేజీలు లేకుండా చూడాలని స్పష్టం చేశారు.

### ఫైర్ సేఫ్టీకి ప్రాధాన్యం

భవనంలో అగ్నిమాపక భద్రతా ఏర్పాట్లు తప్పనిసరిగా చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. భవనం చుట్టూ ల్యాండ్‌స్కేపింగ్, పార్కింగ్, తెలంగాణ తల్లి విగ్రహం, జాతీయ పతాకం ఏర్పాటు తదితర పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలన్నారు. అవసరమైన ఫర్నిచర్, విద్యుత్, ఇతర సౌకర్యాలను సమకూర్చి భవనాన్ని ప్రజలు, అధికారులు, సిబ్బందికి సౌకర్యవంతంగా తీర్చిదిద్దాలని సూచించారు. పనుల్లో నాణ్యతను పాటిస్తూ అన్ని ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ పర్యటనలో జిల్లా రెవెన్యూ అధికారి దశరథ, ఆర్‌అండ్‌బీ ఎస్ఈ మోహన్, ఈఈ శ్రీధర్ రెడ్డి, ప్రాజెక్టు మేనేజర్ అభిషేక్, ఎలక్ట్రికల్ డీఈ శృతి, సివిల్ డీఈ ఫణిజ, ఏఈ పుణ్య, ఏవో మోతిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

**పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎంహెచ్ఓ డాక్టర్ రాహుల్‌లి**

**నూతన భవన నిర్మాణ పనుల పరిశీలన**



**చండూరు, అక్టోబర్ 14 (వార్త వేదిక సూర్య):** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు (పీహెచ్‌సీ) వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన వైద్య సేవలు అందేలా సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (డీఎంహెచ్ఓ) డాక్టర్ రాహుల్ సూచించారు. బుధవారం చండూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది పనితీరు, వివిధ ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరును ఆయన క్షుణ్ణంగా సమీక్షించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. అలాగే, అర్హులైన బాలికలందరికీ గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ నిరోధక (హెచ్‌పీవీ) టీకా అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం ఆస్పత్రిలోని మందుల నిల్వలను, వాటి గడువు తేదీలను (ఎక్స్‌పైరీ డేట్స్), ఆస్పత్రి రికార్డులను డీఎంహెచ్ఓ పరిశీలించారు. ప్రజలకు మరింత మెరుగైన, నాణ్యమైన సేవలు అందించాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవన నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి, పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో హెచ్ఈఓ అంజయ్య, రంజిత్, పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సంధ్య, హెల్త్ సూపర్వైజర్ వెంకటేశం, ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## చండూరులో ఉద్రిక్తత..

# పందుల పట్టివేతపై దాడులు!

**చండూరు, అక్టోబర్ 14 (వార్త వేదిక సూర్య ):** "చండూరు మున్సిపాలిటీలో సుమారు 25 వేల మంది ప్రజలు నివసిస్తున్నారు... వారి ఆరోగ్య భద్రతే మాకు అత్యంత ముఖ్యం!" అని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు స్పష్టం చేశారు. చండూరు మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో రోజురోజుకూ పందుల సంచారం విపరీతంగా పెరిగిపోవడంతో, డెంగ్యూ వంటి ప్రమాదకరమైన వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు ముందస్తు చర్యగా బుధవారం మున్సిపల్ పాలకవర్గం, అధికారులు పందులను పట్టించి వాహనంలో తరలించారు. అయితే, స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద పందుల పెంపకందారులు వాహనాన్ని అడ్డుకోగా, పోలీసులు వారిని వారించి పంపించారు. అయినప్పటికీ పెంపకందారులు వ్యాన్‌ను వెంబడించి, మునుగోడు వద్ద పట్టుకుని వ్యాన్ అద్దాలను పగలగొట్టడమే కాకుండా పందులు పట్టే వారిపై దాడి చేశారు. సమాచారం అందుకున్న మునుగోడు ఎస్సై శోభన్ బాబు సిబ్బందితో వచ్చి దాడి చేసిన వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసులు నమోదు చేశారు. ఈ ఘటనపై మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు తీవ్రంగా స్పందించారు. పందుల పెంపకందారులకు ఇప్పటికే మూడు సార్లు నోటీసులు పంపామని, కార్యాలయానికి పిలిపించి అనేకమార్లు తెలిపామని, అయినా వారిలో మార్పు రాలేదని అన్నారు. పందులు పట్టే వారిపైనా, వ్యాన్‌పైనా దాడి చేయడం అత్యంత హేయమైన చర్య అని మండిపడ్డారు. ఈ దాడిలో బీఆర్ఎస్ కౌన్సిలర్ కొండ్రెడ్డి మధు ఉన్నారని, పందుల పెంపకందారులకు బీఆర్ఎస్ నాయకులు మద్దతు ఇవ్వడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. భవిష్యత్తులో వార్డులలో విచ్చలవిడిగా పందులు తిరిగితే సహించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కౌన్సిలర్లు బుషిపాక వాసు, కటకం రమేష్, కోడి సుష్మా వెంకన్న, జెల్ల ధనమ్మ శ్రీనివాస్, గజల కృష్ణారెడ్డి, గురిజ మహేష్, గండూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## హైమాస్ట్ స్తంభాలను

# ప్రారంభించిన సర్పంచ్ లపంగి నర్సింహా

**ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిధులతో గ్రామాల్లో వెలుగులు**



**మర్రిగూడ , అక్టోబర్ 14( వార్త వేదిక సూర్య):** గామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న మునుగోడు ఎమ్మెల్యే శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి ప్రత్యేక చొరవతో రాంరెడ్డిపల్లి గ్రామంలో హైమాస్ట్ స్తంభాల ఏర్పాటు పూర్తయింది. ఎమ్మెల్యే నిధుల నుండి మంజూరైన ఈ హైమాస్ట్ స్తంభాలను గ్రామ సర్పంచ్ లపంగి నర్సింహా బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రధాన కూడళ్లలో రాత్రివేళల్లో ఎదురవుతున్న చీకటి సమస్యలకు పరిష్కారంగా ఈ లైట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ హైమాస్ట్ దీపాల ద్వారా గ్రామానికి మెరుగైన వెలుతురు అందడంతో పాటు ప్రజలకు, వాహనదారులకు మరింత భద్రత, సౌకర్యం కలుగుతుందన్నారు. గ్రామ పురోగతికి కావాల్సిన నిధులను మంజూరు చేసిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి రాంరెడ్డిపల్లి ప్రజల తరఫున ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పొగాకు సైదులు, వార్డు సభ్యులు పగిల్ల యాదమ్మ, పగిల్ల శంకర్, భీమనగోని మల్లమ్మ, భీమనగోని యాదయ్య, పగిల్ల దవాలమ్మ, పగిల్ల వంశీ, లపంగి మహేందర్, హైమా, భాస్కర్, నిరంజన్, గ్రామ శాఖ అధ్యక్షుడు కారింగు నర్సింహా, నాయకులు పాముల కదారి ఎర్రయ్య, సిరిపంగి శీను, పొగాకు జంగయ్య, పోలగోని యాదయ్య, పీర్ల అసిస్టెంట్ సలీవోజు యాదయ్య, పాముల నర్సింహాతో పాటు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

# నాగార్జున కళాశాల మైదానంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు





**నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 14 (వార్తా వేదిక సూర్య):** నల్లగొండ పట్టణంలోని నాగార్జున డిగ్రీ కళాశాల మైదానంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. నల్లగొండ నగరపాలక సంస్థ, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖ, మత్స్యశాఖ, జిల్లా పౌరసరఫరాల శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వేడుకలను నగరపాలక సంస్థ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాలు పలువురిని ఆకట్టుకున్నాయని తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకల్లో ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ వంశీకృష్ణ, మత్స్యశాఖ సూపరింటెండెంట్ ప్రసాద్, రవి నాయక్, ప్రియాంక, డైరెక్టర్ లక్ష్మి, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
గురువారం, 15 అక్టోబర్, 2026





## దుర్గామాత మండపాల్లో కుంభం కీర్తి రెడ్డి ప్రత్యేక పూజలు

యాదాద్రి భువనగిరి , అక్టోబర్ 14 (వార్త వేదిక సూర్య): దసరా శరన్నవరాత్రుల సందర్భంగా యువ నాయకురాలు కుంభం కీర్తి రెడ్డి బుధవారం భువనగిరి, బీబీనగర్ పట్టణాల్లోని పలు దుర్గామాత మండపాలను సందర్శించి అమ్మవారికి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ప్రతి కుటుంబంలో సుఖశాంతులు నెలకొనాలని అమ్మవారిని ఆమె వేడుకున్నారు. భువనగిరి, బీబీనగర్ పట్టణాల్లో పలు దుర్గామాత మండపాలను సందర్శించి అమ్మవారికి పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు. భువనగిరిలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి--రవికుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండీ అవేస్ ఉర్ రెహమాన్ చిస్తి, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పోతంశెట్టి మంజుల--వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు, కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, బీబీనగర్‌లో జరిగిన కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోలి పింగల్ రెడ్డి, స్థానిక సర్పంచ్ శ్రీనివాస్, పీఏసీఎస్ డైరెక్టర్లు, కోఆప్షన్ సభ్యులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

### రోగులకు మెరుగైన
## వైద్య సేవలు అందించాలి

వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలి



యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 14 (వార్త వేదిక సూర్య): ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించడంతో పాటు, వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సూచించారు. భువనగిరి మండలంలోని బొల్లేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్‌సీ) బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. ప్రజలకు నాణ్యమైన ప్రాథమిక ఆరోగ్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి, మెరుగైన చికిత్స అందించాలన్నారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో అదనపు కలెక్టర్ స్వయంగా మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవలు, ఎదురవుతున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవలు అందించేందుకు నిర్లక్ష్యం వహించకుండా, ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా వైద్యులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, రోగుల నమోదు, మందుల లభ్యత, వైద్య పరీక్షలు, సిబ్బంది హాజరు తదితర అంశాలను పరిశీలించి, సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల
## సమస్యలు పరిష్కరించాలి

- ప్రతి నెల 5వ తేదీలోపు వేతనాలు చెల్లించాలి..
- 78 క్యాడర్లకు న్యాయం చేయాలి




యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 14(వార్త వేదిక సూర్య): జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి, క్రమబద్ధీకరణ ప్రక్రియను పూర్తిచేసే వరకు తమ డిమాండ్లను నెరవేర్చాలని ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ క్యాడర్లలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు, వేతనాలు, ఇంక్రిమెంట్లు, ఇతర ప్రయోజనాలను అందించాలని విజ్ఞప్తి చేశారు. మొత్తం 78 క్యాడర్ల ఉద్యోగుల సమస్యలను మానవీయ దృక్పథంతో పరిశీలించి, జాప్యం లేకుండా పరిష్కరించాలని కోరారు. ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలను రద్దు చేసి, ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులందరినీ స్టేట్ హెల్త్ సొసైటీ (ఎస్‌హెచ్‌ఎస్) పరిధిలోనే కొనసాగించాలని కోరారు. స్పార్ష్ విధానం ద్వారా వేతనాలు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగులకు ప్రతి నెలా ఐదో తేదీలోపు జీతాలు చెల్లించాలని, రాష్ట్రంలోని ప్రతి ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగికి ఏటా ఐదు శాతం ఇంక్రిమెంట్, ఎనిమిది శాతం లాయల్టీ బోనస్ అందించాలని డిమాండ్ చేశారు. 2022 నుంచి పెండింగ్‌లో ఉన్న బకాయిలను చెల్లించాలని కోరారు. క్యాడర్‌తో సంబంధం లేకుండా ఎన్‌హెచ్‌ఎం పరిధిలో పనిచేస్తున్న ప్రతి మహిళా ఉద్యోగికి 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని, విధుల్లో ఉన్న ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగి మరణిస్తే వారి కుటుంబానికి రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించడంతో పాటు, కుటుంబంలోని ఒకరికి అర్హతకు తగిన ఉద్యోగావకాశం కల్పించాలని కోరారు. ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు, వైద్యులు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఇతర వైద్య సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించాలన్నారు. దీర్ఘకాలంగా సేవలందిస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించి, పెండింగ్ సమస్యలను పరిష్కరించడం ద్వారా వైద్య సేవలకు ఆటంకం లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ గిరిజ, డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ షాహిద్, నెహ్రూ, మురళి, శిరీష, పార్వతి, అనూష, సరిత, సీజ్జును తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై ఆహార భద్రత తనిఖీలు

### 7 సంస్థల లైసెన్సులు సస్పెండ్.. ఒక హోటల్ సీజ్



యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 14 (వార్త వేదిక సూర్య): జాతీయ రహదారి--65పై ఉన్న హోటళ్లు, రెస్టారెంట్లు, ధాబాల్లో టీజీ సేఫ్ అధికారులు ప్రత్యేక ఆహార భద్రత తనిఖీలు నిర్వహించారు. కమిషనర్ అవినాష్ మహంతి ఐపీఎస్ ఆదేశాల మేరకు అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ జ్యోతిర్మయి పర్యవేక్షణలో అక్టోబర్ 13న చేపట్టిన ఈ తనిఖీల్లో మొత్తం 20 సంస్థలను పరిశీలించి, నాణ్యత పరీక్షల కోసం 20 ఆహార నమూనాలను సేకరించారు. నిబంధనలను తీవ్రంగా ఉల్లంఘించిన ఏడు సంస్థల లైసెన్సులను సస్పెండ్ చేయగా, లైసెన్స్ లేకుండా నిర్వహిస్తున్న ఒక హోటల్‌ను మూసివేశారు. మరో ఆరు మెరుగుదల నోటీసులు, ఆరు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలతో పాటు ఇతర జిల్లాల అధికారులు, పోలీసు సిబ్బందితో కూడిన 10 ప్రత్యేక బృందాలు ఈ తనిఖీల్లో సుమారు 60 మంది సిబ్బంది తనిఖీలు పాల్గొన్నారు. వంటకాల్లో పురుగులు, బొద్దింకలు, అపరిశుభ్రమైన రిఫ్రిజిరేటర్లు, ఫంగస్ పట్టిన కూరగాయలు, ఎలుకల విసర్జనలతో కలుషితమైన ఆహార పదార్థాలు ఉన్నట్లు గుర్తించారు. శాకాహార, మాంసాహార పదార్థాలను కలిపి నిల్వ చేయడం, అనుమతిలేని సింథటిక్ రంగుల వినియోగం, లేబులింగ్ లోపాలు, పరిశుభ్రత ప్రమాణాల ఉల్లంఘనలను గుర్తించారు. నాణ్యమైన ఆహారం అందించాలి. ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారం అందించడమే తనిఖీల లక్ష్యమని అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ జ్యోతిర్మయి తెలిపారు. హోటళ్లు, రెస్టారెంట్లు, ధాబాల నిర్వాహకులు చెల్లుబాటు అయ్యే ఆహార భద్రత లైసెన్సులను ప్రదర్శించాలని, వంటగదులు, నిల్వ ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఆహార పదార్థాల తయారీ తేదీ, వినియోగ గడువు వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని, నిబంధనలు ఉల్లంఘించే సంస్థలపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.



### రూ.5.90 కోట్లతో
## బీటీ రోడ్డు నిర్మాణం ప్రారంభం

5.2 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణం..

ఆలేరు, అక్టోబర్ 14 (వార్త వేదిక సూర్య): యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం గుండ్లగూడెం గ్రామంలో రూ.5 కోట్ల 90 లక్షల నిధులతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి, స్వయంగా జేసీబీ నడిపి రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. మొత్తం 5.2 కిలోమీటర్ల పొడవున నిర్మించనున్న ఈ రోడ్డు పూర్తయితే గ్రామ ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో రహదారి సౌకర్యాలను మెరుగుపరచి, ప్రజలకు రవాణా ఇబ్బందులు లేకుండా చూడటంతోపాటు, గ్రామాల అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ఈ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## అర్హులైన పట్టభద్రులంతా ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు కావాలి

### ఎమ్మెల్సీ సి.హెచ్. అంజిరెడ్డి పిలుపు




యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 14 (వార్త వేదిక సూర్య): అర్హులైన పట్టభద్రులంతా బాధ్యతగా ఎమ్మెల్సీ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని ఎమ్మెల్సీ సి. హెచ్. అంజిరెడ్డి పిలుపునిచ్చారు. యాదగిరిగుట్టలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యశాలలో ఆయన మాట్లాడారు. పట్టభద్రులు చైతన్యవంతమైన వర్గమని, రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అంజిరెడ్డి కోరారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పర్యటించి అర్హులైన పట్టభద్రులను గుర్తించి, ఓటరు నమోదు ఫారాలు పూర్తి చేయించాలని సూచించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్ మాట్లాడుతూ నిరుద్యోగుల హక్కుల సాధన కోసం బీజేపీ నిరంతరం పోరాడుతోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగాల కల్పన, నిరుద్యోగ భృతి హామీలను అమలు చేయడం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తుమ్మల మురళీధర్ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షులు పట్నం శ్రీనివాస్, పన్నాల చంద్రశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు కాదూరి అచ్చయ్య, చందా మహేందర్, కొప్పుల యాదిరెడ్డి, వట్టిపల్లి శ్రీనివాస్, మీడియా కన్వీనర్ రామకృష్ణ, కార్యాలయ కార్యదర్శి మంగు నరసింహారావు, వివిధ మోర్చాల అధ్యక్షులు, మండలాల అధ్యక్షులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### అర్హులైన ప్రతి కుటుంబానికి
## సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యం

ఆలేరులో నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



ఆలేరు, అక్టోబర్ 14(వార్త వేదిక సూర్య): యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని వైఎస్ఎన్ గార్డెన్స్‌లో ఆలేరు మండలానికి చెందిన లబ్ధిదారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య నూతన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు రేషన్ కార్డులు ఎంతో ముఖ్యమైనవని, వీటి ద్వారా ప్రజాపంపిణీ వ్యవస్థ కింద నిత్యావసర సరుకులు పొందడంతోపాటు, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీతో అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని అన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. పేద కుటుంబాల అభ్యున్నతి, ప్రజల సంక్షేమం, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడం తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

### పాడి రైతులకు బోనస్ పంపిణీ
## పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రోత్సాహం

గోలనుకొండ, శారాజీపేట, మందనపల్లిలో కార్యక్రమాలు



ఆలేరు, అక్టోబర్ 14 (వార్త వేదిక సూర్య): ఆలేరు మండలంలోని గోలనుకొండ, శారాజీపేట, మందనపల్లి గ్రామాల్లో మదర్ డెయిరీ పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, మదర్ డెయిరీ చైర్మన్ మధుసూధన్ రెడ్డి, డెయిరీ డైరెక్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ.. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పాల ఉత్పత్తిదారులకు బోనస్ అందించామని, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు అన్యాయం జరిగిందని విమర్శించారు. తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎంపీ సహకారంతో పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పాడి రైతుల కష్టానికి గుర్తింపు ఇవ్వడంతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో పాడి పరిశ్రమ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. వ్యవసాయానికి అనుబంధంగా పశుపోషణను కొనసాగించడం ద్వారా రైతులు స్థిరమైన ఆదాయం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. పాల ఉత్పత్తిదారులు నాణ్యమైన పాలను సరఫరా చేస్తూ సహకార రంగం అభివృద్ధికి తోడ్పడాలని, ఆధునిక పశు పోషణ పద్ధతులను పాటిస్తూ పాల ఉత్పత్తిని పెంచుకోవాలని సూచించారు. పాడి రైతులకు ప్రోత్సాహకాలు అందించడం ద్వారా ఈ రంగాన్ని మరింత అభివృద్ధి చేయవచ్చని అన్నారు. మదర్ డెయిరీ ద్వారా పాల సేకరణ, ప్రోత్సాహకాలు, రైతుల సంక్షేమ కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో పాడి పరిశ్రమ అభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు. పాడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, మదర్ డెయిరీ ప్రతినిధులు, పాల ఉత్పత్తిదారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైతన్న చలో నల్లగొండ జయప్రదం చేయండి

తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి వాషిపాక ముత్తిలింగం




**నాంపల్లి అక్టోబర్ 14 (వార్త వేదిక సూర్య):** నలగొండ జిల్లా నాంపల్లి మండల కేంద్రంలో మహాసభల జయప్రదనానికి జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ నవంబర్ 15 నల్లగొండలో జరిగే భారీ బహిరంగ సభకు వేలాదిగా తరలిరావాలని ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి వాసిపాక ముత్తిలింగం అన్నారు. నవంబర్ 15 నుండి 18 వరకు జరిగే అఖిల భారత 36 మహాసభలు వీర తెలంగాణ పోరాటాల పురిటి గడ్డ నల్లగొండలో జరుగుతున్నాయని జాతీయ నాయకత్వం AIKS ముఖ్యులు మేధావి వర్గం రానున్నారని వివిధ దేశాల ప్రతినిధులు కూడా హాజరవుతున్నారని దేశంలో రైతాంగ బెదురుకుంటున్న సమస్యల మీద అధ్యయనం చేసి పోరాటాలకు రూపకల్పన చేయనున్నారని భవిష్యత్తు ఉద్యమాలకు కార్యాచరణ రూపొందించున్నారని ఈ సందర్భంగా ఆయన అన్నారు ఢిల్లీలో జరిగిన నల్ల చట్టాలపై సుదీర్ఘకాలం జరిగిన పోరాటంలో AIKS ముందు భాగంలో ఉండి ఉద్యమాన్ని కొనసాగించిందని మోడీ సర్కార్ దిగి వచ్చేంతవరకు ఉద్యమాన్ని ఆపకుండా కొనసాగించారని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు నేడు రైతు లేరుకుంటున్న ప్రధాన సమస్యల పరిష్కారానికి సమరసిలో ఆందోళన పోరాటాలు కార్యచరణలో రూపొందించడానికి నల్లగొండలో జరిగే ఏకేఎస్ 36 అఖిల భారత మహాసభలు వేదిక కానున్నదని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు మొదటి రోజు నవంబర్ 15న లక్ష మందితో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నట్టు దీనికి వేద గ్రామాన్ని నుంచి రైతాంగం ధరణి రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి సిఐటియు మండల కన్వీనర్ ఎదుళ్ళ సునీత పాల్గొన్నారు.

## సంక్షేమ హాస్టళ్లలో పెండింగ్ పనులు పూర్తి చేయాలి : అదనపు కలెక్టర్



యాదాద్రి భువనగిరి , అక్టోబర్ 14 (వార్త వేదిక సూర్య): సంక్షేమ హాస్టళ్లు, పాఠశాలల్లో పెండింగ్‌లో ఉన్న నిర్మాణ, మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేసి విద్యార్థులకు ఆహ్లాదకరమైన, సురక్షితమైన వాతావరణాన్ని కల్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లో జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతితో కలిసి సంక్షేమ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో హాస్టళ్లు, పాఠశాలల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించి మాట్లాడారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావాలన్నారు. పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేసి, విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థినులకు పరిశుభ్రమైన, సురక్షితమైన వాతావరణం కల్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. హాస్టళ్లల్లో విద్యార్థులకు నిర్ణీత మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందించాలన్నారు. తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం, ప్రహరీ గోడలు, పారిశుధ్యం వంటి మౌలిక వసతులను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ఎక్కడైనా లోపాలు గుర్తిస్తే తక్షణమే సరిదిద్దాలన్నారు. నిర్మాణ, మరమ్మతు పనుల నాణ్యతలో రాజీ పడకూడదన్నారు. నిర్ణీత గడువులోగా అన్ని పనులను పూర్తి చేసి, వాటి పురోగతిపై నివేదిక సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, సంక్షేమ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
గురువారం, 15 అక్టోబర్, 2026



## పోటీ పరీక్షల స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకోవాలి

### గ్రంథాలయ చైర్మెన్ మత్స్యగిరి

మోత్కూరు, అక్టోబర్ 14 ( వార్త వేదిక సూర్య): పోటీ పరీక్షలకు సిద్ధమౌవుతున్న అభ్యర్థులు గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకోవాలని మోత్కూరు శాఖ గ్రంథాలయ చైర్మెన్ కోమటి మత్స్యగిరి కోరారు. పాఠకుల అభ్యర్థన మేరకు మోత్కూరు శాఖా గ్రంథాలయానికి రూ.10 వేల విలువైన 25 పోటీ పరీక్షల పుస్తకాలను బుధవారం అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు స్టడీ మెటీరియల్ అవసరాన్ని గుర్తించి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఎండి ఆవేజ్ ఉర్ చిస్తి, కార్యదర్శి వంశీకృష్ణ దృష్టికి తీసుకెళ్లడంతో ఈ పుస్తకాలను మోత్కూర్ గ్రంథాలయానికి పంపించినట్లు పేర్కొన్నారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులు గ్రంథాలయంలో సభ్యత్వం తీసుకొని పుస్తకాలను వినియోగించుకోవాలని కోరారు..భవిష్యత్ లో మరిన్ని పుస్తకాలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ వైస్ చైర్మెన్ పోచం బిక్షపతి, కార్యదర్శి జంగ నాగయ్య, డైరెక్టర్లు దొంతరబోయిన యాదగిరి స్వామి, గ్రంథాలయ ఇన్‌చార్జి చిలకమర్రి బాబు చారి,పాఠకులు గుమిడెల్లి వెంకన్న,సజ్జనం మనోహర్, ఆనందచారి,నవీన్ చారి తదితరులు పాల్గొన్నారు.

## చండీమాతగా దర్శనమిచ్చిన దుర్గమ్మ



మోత్కూరు, అక్టోబర్ 14 ( వార్త వేదిక సూర్య): మోత్కూరు మున్సిపాలిటీలోని హనుమాన్ వాడలోని స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా బుధవారం నాల్గవ రోజు చండీమాతగా దుర్గమ్మ దర్శనం ఇచ్చిందని ఆ యూత్ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టార్ యూత్ అసోసియేషన్, భవాని మాలదారులు పోచం కన్నయ్య జంపాల సాయికుమార్, చిప్పలపల్లి సాకేత్, చిలకమర్రి రాకేష్,బండారి వరుణ్, చిలకమర్రి శివకేశవ్, మొద్దెళ్ళ మహేష్, బుర్ర రోహిత్, బిళ్ళ సాత్విక్ రెడ్డి,పోచం మధుమిత,అన్నందాసు తన్షిక అన్నం దాసు గగన్,ఎర్రవల్లి అభిషేక్,ఎడ్ల అనుష ఎడ్ల మనేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

## నేడు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో చండీ హోమం

మోత్కూరు, అక్టోబర్ 14 ( వార్త వేదిక సూర్య): శ్రీ దేవి నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకొని ఆర్యవైశ్య సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆ సంఘ భవనంలో ఏర్పాటుచేసిన దుర్గామాత వద్ద ఈనెల15న ఉదయం 8:30 గంటలనుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు శ్రీ చండీ హోమం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం పట్టణ అధ్యక్షులు మొగుళ్ళపల్లి సోమయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## నూతన గ్రామ శాఖ అధ్యక్షునికి ఎమ్మెల్యే సన్మానం



అడ్డగూడూర్,అక్టోబర్14(వార్తా వేదిక సూర్య) : యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం చిర్ర గూడూర్ గ్రామంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, గ్రామ సర్పంచ్ చిత్తలూరి సోమనారాయణ, కాంగ్రెస్ నాయకులు చిత్తలూరి రవీందర్ ఆధ్వర్యంలో ఇటీవల కాంగ్రెస్ గ్రామ శాఖ నూతన అధ్యక్షునిగా ఎన్నుకోబడిన కుంభం గోపాలు ను అడ్డగూడూరు మండల కేంద్రంలో బుధవారం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, మోత్కూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ శీల లింగమల్లు, కాంగ్రెస్ నాయకులు కూటికంటి రమేష్, వార్డు సభ్యుడు దర్శనాల సతీష్, చిత్తలూరి శంభు లింగం,బండి నరేష్, పర్రెపాటి నరేష్, పర్రెపాటి కుమారస్వామి, ఆవుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఐటిఐ, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌కు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



అడ్డగూడూర్, అక్టోబర్ 14(వార్త వేదిక సూర్య) : యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం ఉపాధి మరియు శిక్షణ శాఖ ఆధ్వర్యంలో మంజూరైన ఐటిఐ, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ATC) నిర్మాణానికి తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేలు బుధవారం భూమి పూజ చేసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక విద్యతో యువతకు మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. పరిశ్రమలకు అవసరమైన సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవడంలో ఐటిఐ శిక్షణ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఈ కేంద్రం అందుబాటులోకి వస్తే తుంగతుర్తి నియోజకవర్గంలో పాటు, ఇతర నియోజకవర్గాల విద్యార్థులకు సాంకేతిక విద్య, శిక్షణ పొందేందుకు అవకాశం లభిస్తుందని,(పదవ తరగతి పాసై, ఇంటర్ ఫెయిల్, పాస్, ఓపెన్ డిగ్రీ విద్యార్థులకు) ఈ శిక్షణ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. యువత నైపుణ్యాలను పెంపొందించుకొని ఉపాధి రంగంలో స్థిరపడాలని సూచించారు. తదనంతరం ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని గుడిసెల నేర్వేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పత్రాలను పంపిణీ చేశారు. అర్హులైన నిరుపేదలకు సొంతింటి కలను సాధ్యం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల పథకమని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శేషగిరిరావు, ఎంపీడీవో శంకరయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, మోత్కూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు, డిసిసి ఉపాధ్యక్షులు నిమ్మనగోటి .జోజి, మోత్కూర్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు రాచకొండ బాలరాజు, గౌరీ శంకర్ ఇన్ఫ్రా కన్స్ట్రక్షన్ మేనేజర్ జి ఎస్ సుధాకర్, ఐటిఐ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, సర్పంచుల ఫోరం అధ్యక్షులు చిత్తలూరి సోమనారాయణ, సర్పంచులు చెడే అంబేద్కర్, కన్నబోయిన లింగస్వామి, ముక్కామల శ్రీకాంత్, రాచకొండ రమేష్, గుండిగ బాలశౌరి, ఏనుగు తల నాగరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బాలెంల విద్యాసాగర్, చిత్తలూరీ. సోమన్న, కూటికంటే రమేష్, పూలపల్లి సోమిరెడ్డి, ఇటికాల చిరంజీవి, గూడెపు పాండు, బాలెంల సైదులు, వల్లంబట్ల రవీందర్, బొమ్మగాని లక్ష్మయ్య, బాలెంల సురేష్, పురుగుల మల్లేష్, మందుల సోమన్న, కడారి నాగరాజు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

### నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేసి ప్రజలకు సేవలు అందుబాటులోకి తీసుకురావాలి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



భువనగిరి టౌన్, అక్టోబర్ 14 వార్త వేదిక సూర్య: భువనగిరి పట్టణంలో నిర్మించతలపెట్టిన ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్, కార్యాలయ భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు సేవలు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం పట్టణంలోని నీటిపారుదల శాఖ కార్యాలయ ఆవరణలో బ్లడ్ బ్యాంక్ నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని, ఇరిగేషన్ శాఖ డివిజన్ నం.11 పరిధిలో నిర్మాణంలో ఉన్న సర్కిల్ కార్యాలయాన్ని ఆయన సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ సద్ది వెంకట్‌రెడ్డి, సభ్యులు, సంబంధిత శాఖల అధికారులతో కలిసి బ్లడ్ బ్యాంక్ భవన నిర్మాణానికి సంబంధించిన అంశాలపై చర్చించారు. బ్లడ్ బ్యాంక్‌కు అవసరమైన నీటి సౌకర్యం కల్పించాలని జిల్లా చైర్మన్ కోరగా, త్వరలో మల్లన్నసాగర్ నుంచి మున్సిపాలిటీకి నీటి సరఫరా ప్రారంభం కానున్న నేపథ్యంలో బ్లడ్ బ్యాంక్‌కు కూడా నీటి సౌకర్యం కల్పిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. అనంతరం బ్లడ్ బ్యాంక్ భవన నిర్మాణ నమూనాను పరిశీలించి, నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని కలియతిరిగి చూశారు. అలాగే నిర్మాణంలో ఉన్న సర్కిల్ కార్యాలయ పనుల పురోగతిని సమీక్షించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటిస్తూ, నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ సద్ది వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యుడు డాక్టర్ లక్ష్మీనరసింహారెడ్డి, జిల్లా డైరెక్టర్లు జంపాల అంజయ్య, కుకటప్పు చంద్రశేఖర్, రెడ్‌క్రాస్ సభ్యుడు ఎస్.పీ. ఉపేందర్, మున్సిపల్ కమిషనర్ సూర్యప్రకాశ్ రెడ్డి, టీపీఓ నాగారం మధు, ఇరిగేషన్ శాఖ ఈఈలు శైలేందర్, ఖుర్షీద్ అలీ, డీఈఈలు, ఏఈఈలు, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.



## వెంకటేశ్వర చేనేత సహకార సంఘ నూతన భవనం నిర్మాణ శంకుస్థాపన

వలిగొండ: అక్టోబర్ 14 ( వార్తావేదిక సూర్య ): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం గొల్నేపల్లి గ్రామం వెంకటేశ్వర చేనేత సహకార సంఘ నూతన భవనం నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం అధ్యక్షులు తాటి రమేష్ నేత చేతుల మీదుగా నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు బొమ్మ కృష్ణమూర్తి, కార్యదర్శి మిర్యాల గోవర్ధన్, కోశాధికారి మిర్యాల శ్రీహరి, మిర్యాల దామోదర్, అందె వేణు, మిర్యాల విజయ్, మిర్యాల అండాలు, చలమల్ల రాజేశ్వరి, మాజీ అధ్యక్షులు మిర్యాల వెంకటేష్ , మిర్యాల గౌరయ్య, మిర్యాల అంజయ్య మరియు గ్రామ సర్పంచ్ చెన్నంశెట్టి రాణి మధు, ఉపసర్పంచ్ కృష్ణారెడ్డి వార్డు మెంబర్లు మరియు ఢిల్లి మల్లారెడ్డి , మంగళారం వెంకటరెడ్డి, జోగు యాదయ్య, కలకూరి నర్సింహ,బసిరెడ్డి జలేందర్ రెడ్డి, రడపాక శంకరయ్య, జిల్ల చంద్రయ్య, మిర్యాల బాబురావు, చలమల్ల కృష్ణ, మిర్యాల రాజు, గంగాపురం గోపాల్ మరియు గ్రామ వివిధ కుల సంఘాల అధ్యక్షులు, మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## భువనగిరి మున్సిపాలిటీలో చెత్త వాహనాల దుస్థితి!

**మూలనపడ్డ పారిశుధ్య నిర్వహణ.. ప్రజలకు తప్పని ఇబ్బందులు**

**చెత్త తరలింపు ఆటోలు, ట్రాలీలు, ట్రాక్టర్లపై అధికారుల పర్యవేక్షణ ఏదీ?**

**కౌన్సిల్ సమావేశాల్లో బడ్జెట్ల ప్రస్తావనే తప్ప..**

**క్షేత్రస్థాయిలో కనిపించని ఫలితాలంటూ ప్రజల ఆవేదన**



భువనగిరి టౌన్ అక్టోబర్ 14 వార్త వేదిక సూర్య : భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్య నిర్వహణపై నిర్లక్ష్యం నెలకొందనే విమర్శలు వినిపిస్తున్నాయి. పట్టణంలో చెత్తను తరలించేందుకు వినియోగించే ఆటోలు, బండ్లు, ట్రాలీలు, ట్రాక్టర్ల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాహనాల నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో పారిశుధ్య కార్మికులు సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. ప్రతి నెలా కౌన్సిల్ సమావేశాలు నిర్వహిస్తూ మున్సిపాలిటీ అభివృద్ధి, పారిశుధ్య నిర్వహణ కోసం బడ్జెట్లు కేటాయిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితులు మాత్రం ఆశించిన స్థాయిలో మెరుగుపడటం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. చెత్తను తొలగించాలని కోరితే వాహనాల సమస్యలను సిబ్బంది ప్రస్తావిస్తున్నారని, దీంతో పారిశుధ్య పనులకు ఆటంకాలు ఏర్పడుతున్నాయని ప్రజలు పేర్కొంటున్నారు.

**అధికారుల పర్యవేక్షణ ఎక్కడ?**

భువనగిరి మున్సిపల్ కమిషనర్‌తో పాటు శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు, సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు చెత్త తరలింపు వాహనాల స్థితిగతులపై ప్రత్యేక దృష్టి సారించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. వాహనాల మరమ్మతులు, నిర్వహణ, అవసరమైన కొత్త వాహనాల సమకూర్పుపై తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. గురువారం జరగనున్న కౌన్సిల్ సమావేశంలో ప్రజలకు నేరుగా ఉపయోగపడే అంశాలకు ప్రాధాన్యం ఇచ్చి, పట్టణ పారిశుధ్య సమస్యలపై సమగ్ర చర్చ జరగాలని ప్రజలు ఆశిస్తున్నారు. ప్రజాధనం వెచ్చిస్తున్నప్పుడు దానికి తగిన ఫలితాలు కనిపించేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు.

**ఎమ్మెల్యే జోక్యం చేసుకోవాలి**

భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఈ విషయంపై ప్రత్యేకంగా దృష్టి సారించి, మున్సిపాలిటీలో పారిశుధ్య నిర్వహణ ఎలా సాగుతోందన్న అంశంపై సమీక్ష నిర్వహించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. అలాగే యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్), మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, డీఈ, ఏఈ అధికారులు సమన్వయంతో పనిచేసి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. పట్టణ పరిశుభ్రతకు పారిశుధ్యమే పునాది. చెత్త తరలింపు వాహనాల సమస్యలను పరిష్కరించి, ప్రజలకు మెరుగైన మున్సిపల్ సేవలు అందేలా అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని భువనగిరి పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## వ్యవసాయ భూమిలో వృద్ధుడి మృతదేహం



వలిగొండ :అక్టోబర్ 14 ( వార్త వేదిక సూర్య): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని కేర్చిపల్లి గ్రామ శివారులో వ్యవసాయ భూమిలో లభించిన వృద్ధుడి మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పహిల్వాన్‌పురం గ్రామానికి చెందిన దుబ్బ పెంటయ్య (70) ఈ నెల 2వ తేదీన తెల్లవారుజామున సుమారు 3 గంటల సమయంలో ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు వలిగొండ పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో అక్టోబర్ 14న ఉదయం సుమారు 10 గంటల సమయంలో కేర్చిపల్లి గ్రామ శివారులో బండారి జంగయ్యకు చెందిన వ్యవసాయ భూమిలో వృద్ధుడి మృతదేహం ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. అక్కడికి వచ్చిన మృతుడి చిన్న కుమారుడు దుబ్బ భాస్కర్ మృతదేహాన్ని తన తండ్రి దుబ్బ పెంటయ్యగా గుర్తించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహానికి సంఘటనా స్థలంలోనే పోస్టుమార్టం నిర్వహించి, మృతికి గల కారణాలను నిర్ధారించేందుకు అవసరమైన చర్యలు చేపట్టామని వలిగొండ ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

## ఉపాధి హామీ కూలీలకు పని కల్పించాలి : డీఆర్డీఓ నాగిరెడ్డి



తుంగతుర్తి, అక్టోబర్ 14 (వార్త వేదిక సూర్య): గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలకు పని కల్పించి, కూలీల సంఖ్య పెంచాలని డీ ఆర్ డీ ఓ నాగిరెడ్డి అన్నారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలంలోని 17 గ్రామ పంచాయతీలలో ఉపాధి హామీ పథకంలో భాగంగా 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జరిగిన పనులకు సోషల్ ఆడిట్లో మొత్తం రూ. 2,58,17,047 లకు సంబంధించిన ఆడిట్ పూర్తి చేసి ఓపెన్ ఫోరం నిర్వహించారు. ఆడిట్ సమీక్ష తర్వాత రూ. 2,155 రికవరీ చేయుటకు ఆదేశించినట్లు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో అవసరమైన చోట్ల పశువుల నిటి తోట్ల నిర్మాణాలు, పాత తోట్లకు మరమ్మతులు చేపట్టాలని సూచించారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామాల్లో నాటిన మొక్కలను సంరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శంకరయ్య ఏపీడీ నవీన్ క్వాలిటీ కంట్రోల్ డీఈ ఫసీయుద్దిన్, అసిస్టెంట్ విజిలెన్స్ అధికారి ఆదిత్య, ఏపీవో రవీందర్, వీబీజీ రాంజీ సిబ్బంది, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూరు ఎస్సైగా కొంపెల్లి సతీష్ పూర్తి బాధ్యతలు



మోత్కూరు, అక్టోబర్ 14 (వార్త వేదిక సూర్య): మోత్కూరు పోలీస్ స్టేషన్ ఎస్సైగా కొంపెల్లి సతీష్ బుధవారం పూర్తి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఈ3 పోలీస్ స్టేషన్‌లో ఎస్‌హెచ్‌ఓగా విధులు నిర్వహించిన సి. వెంకటేశ్వర్లు మల్కాజిగిరి కమిషనరేట్‌కు బదిలీపై వెళ్లడంతో, ప్రస్తుతం ఇక్కడ ఎస్సైగా పనిచేస్తున్న కొంపెల్లి సతీష్‌కు పూర్తి బాధ్యతలు అప్పగించారు.ఈ సందర్భంగా ఎస్సై సతీష్ మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు, ప్రజల భద్రతకు ప్రాధాన్యమిస్తానని తెలిపారు. ప్రజల సమస్యలను ఓపికగా విని, వాటిపై సత్వరమే స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. యువతలో చట్టాలపై అవగాహన పెంపొందించడంతో పాటు,నేరాల నివారణకు అవసరమైన చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. మోత్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ,పోలీసులపై ప్రజలకు నమ్మకం పెరిగేలా బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తానని పేర్కొన్నారు.

## యువతకు స్ఫూర్తిప్రదాత, నిస్వార్థ సేవకుడు కళ్లకోటి శ్రావణ్

# ఆపదలో ఉన్నవారికి భరోసా!

ఆత్మకూరు (ఎం),అక్టోబర్ 14 (వార్త వేదిక సూర్య): యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం సమాజంలో ఎదుటివారికి సహాయం చేయాలనే గుణం ప్రతి ఒక్కరికీ ఉండదు, కానీ కొందరు తమ వ్యక్తిత్వంతో, సేవాభావంతో ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకుంటారు. అలాంటి కోవకు చెందినవారే యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త మరియు బీఆర్ఎస్ యువ నాయకులు కళ్లకోటి శ్రావణ్.పల్లెర్ల గ్రామంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో ఏ చిన్న ఆపద వచ్చినా “నేనున్నాను” అంటూ ముందుకెళ్లే నాయకుడిగా శ్రావణ్ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. కుల, మతాలకు అతీతంగా ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, కష్టాల్లో ఉన్నవారికి ఆర్థికంగా మరియు మానసికంగా అండగా నిలుస్తున్నారు. కష్టకాలంలో ఉన్నవారికి భరోసా కల్పిస్తూ వారి మొఖాల్లో చిరునవ్వులు చూడటమే తన ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు.

**యువతకు దిశానిర్దేశం - భవిష్యత్తుకు బాటలు**

కేవలం సామాజిక సేవా కార్యక్రమాలకే పరిమితం కాకుండా, నేటి యువతను సరైన మార్గంలో నడిపించడంలో కళ్లకోటి శ్రావణ్ ఎప్పుడూ ముందుంటారు. యువత దేశానికి వెన్నెముక లాంటివారని నమ్మే ఆయన, విద్యార్థులకు మరియు యువతకు ఎల్లప్పుడూ మంచి దిశానిర్దేశం చేస్తుంటారు.ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి ఆయన ఎంతో విలువైన సందేశాన్ని ఇస్తున్నారు:

**చెడు వ్యసనాలకు దూరం**

నేటి యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా, ముఖ్యంగా డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలకు అలవాటుపడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని ఆయన తీవ్రంగా హెచ్చరిస్తున్నారు.

**తల్లిదండ్రుల త్యాగాలను గుర్తించండి**

కష్టపడి పెంచి పెద్ద చేసిన తల్లిదండ్రుల ప్రేమను, వారి కన్నీళ్లను క్షణికానందాల కోసం దూరం చేసుకోవద్దని హితవు పలుకుతున్నారు.

**ఉన్నత శిఖరాలను అధిరోహించండి**

యువత వ్యసనాలకు బానిస కాకుండా మంచి చదువులు చదివి, ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పరచుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన పిలుపునిస్తున్నారు.సమాజ సేవలో ముందుంటూ, యువతకు ఆదర్శంగా నిలుస్తున్న కళ్లకోటి శ్రావణ్ లాంటి నాయకులు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని, సమాజానికి మరింత సేవ చేయాలని గ్రామ ప్రజలు, యువకులు మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు.



వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
www.vaarthavedikasurya.com



# జిల్లాల మధ్య జల వివాదాలు సరికాదు

- డిండి ఎత్తిపోతల పనులను వేగవంతం చేయాలి
- ఎదుళ్ల నీటి కేటాయింపులపై సామరస్యంగా వ్యవహరించాలి
- రెండు జిల్లాల ప్రజాప్రతినిధులతో సీఎం సమావేశం ఏర్పాటు చేయాలి
- కరువు పరిస్థితుల నేపథ్యంలో రైతులు ఆరుతడి పంటలే వేయాలి
- శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 14 (వార్తా వేదిక సూర్య): మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాల మధ్య నీటి విషయంలో అనవసర వివాదాలు సృష్టించడం సరికాదని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి స్పష్టం చేశారు. నల్గొండలోని తన క్యాంపు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం ఎంతోమంది త్యాగాలతో సాధించుకున్న తెలంగాణలో ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టేలా ప్రవర్తించడం వల్ల రాష్ట్ర ప్రయోజనాలకే తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

**సాంకేతిక అంశాలను గుర్తించాలి**

మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాలను సస్య శ్యామలం చేయాలనే లక్ష్యంతోనే పాలమూరు-రంగారెడ్డి, డిండి ఎత్తిపోతల పథకాలను ప్రారంభించినట్లు గుత్తా గుర్తుచేశారు. ఎదుళ్ల రిజర్వాయర్ నుంచి రోజుకు 1.5 టీఎంసీల నీటిని పాలమూరుకు, 0.5 టీఎంసీలను డిండి పథకానికి కేటాయిస్తూ క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని వివాదాస్పదం చేయడం సరికాదన్నారు. నార్లాపూర్ నుంచి నీటిని తరలించాలంటే అదనపు భారం, సాంకేతిక చిక్కులు ఎన్నో ఎదురవుతాయని, వీటిని పరిగణనలోకి తీసుకోకుండా సీఎం రేవంత్ రెడ్డిపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేయడం తగదని వ్యాఖ్యానించారు.

**ముఖ్యమంత్రి చొరవ తీసుకోవాలి**

ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే చొరవ తీసుకోవాలని కోరారు. రెండు జిల్లాల మంత్రులు, ఎమ్మెల్యేలు, నీటిపారుదల అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇంజనీర్లు కూడా రాజకీయాలకు అతీతంగా సాంకేతిక సలహాలు ఇస్తూ పనులను వేగవంతం చేయాలని సూచించారు.

**ఆరుతడి పంటలకే ప్రాధాన్యం**

ప్రపంచవ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని, జలాశయాల్లో నీటి మట్టాలు తగ్గి జలవిద్యుత్ ఉత్పత్తిపై కూడా ప్రభావం పడిందని తెలిపారు. రానున్న రోజుల్లో నీటి ఎద్దడి పెరిగే ప్రమాదం ఉన్నందున ప్రతి ఒక్కరూ నీటిని, విద్యుత్‌ను పొదుపుగా వాడాలని కోరారు. ముఖ్యంగా రబీ సీజన్‌లో రైతులు ఎక్కువ నీరు అవసరమయ్యే పంటల జోలికి వెళ్లకుండా, తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలనే సాగు చేసుకోవాలని పిలుపునిచ్చారు.



## వివాహితపై అత్యాచారం, దోపిడీ కేసులో
# నిందితుడికి 20 ఏళ్ల జైలు

**రూ.20 వేల జరిమానా విధించిన నల్లగొండ మహిళా కోర్టు**

నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 14 (వార్తా వేదిక సూర్య ): వివాహితను అపహరించి అత్యాచారానికి పాల్పడటంతో పాటు ఆమె ఆభరణాలను దోపిడీ చేసిన కేసులో నిందితుడికి నల్లగొండ మహిళా కోర్టు 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.20 వేల జరిమానా విధించింది. మహిళలపై నేరాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. వాడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 2019 లో ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. బానోత్ శ్రీను అలియాస్ చిన్నా (35) టాటా ఏస్ వాహనంలో ప్రయాణిస్తున్న భార్యాభర్తలను వారి గమ్యస్థానానికి తీసుకెళ్తున్న సమయంలో, భర్త వాహనం దిగిన వెంటనే డోర్ మూసి వివాహితను బలవంతంగా తనతో తీసుకెళ్లాడు. అనంతరం ఆమెను బెదిరించి అత్యాచారానికి పాల్పడటంతో పాటు ఆభరణాలను దోపిడీ చేసి మార్గమధ్యలో వదిలేసి పరారయ్యాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు వాడపల్లి పోలీసులు క్రైమ్ నంబర్ 78/2019 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సెషన్స్ కేసు నంబర్ 147/2025 గా విచారణకు వచ్చిన ఈ కేసులో నేరం నిరూపణకు అవసరమైన ఆధారాలను న్యాయస్థానానికి సమర్పించారు. కేసు విచారణ అనంతరం నల్లగొండ మహిళా కోర్టు కమ్ 4 అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి నిందితుడికి ఐపీసీ సెక్షన్ 366 కింద ఐదేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.5 వేల జరిమానా, సెక్షన్ 376 కింద పదేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.10 వేల జరిమానా, సెక్షన్ 392 కింద ఐదేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.5 వేల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. దీంతో మొత్తం 20 ఏళ్ల జైలు శిక్షతో పాటు రూ.20 వేల జరిమానా విధించినట్లయింది. ఈ కేసులో అప్పటి వాడపల్లి ఎస్ఐ కె. నరసింహారావు, అప్పటి మిర్యాలగూడ రూరల్ సీఐ ఏ. రమేష్ బాబు దర్యాప్తులో కీలక పాత్ర పోషించగా, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆర్. అఖిల ప్రాసిక్యూషన్ తరఫున వాదనలు వినిపించారు.కేసు విచారణలో సమన్వయం చేసిన ప్రస్తుత వాడపల్లి ఎస్ఐ డి. సైదులు, మిర్యాలగూడ రూరల్ సీఐ పి.ఎన్.డి. ప్రసాద్, మిర్యాలగూడ డీఎస్పీ జి. రవి, డీసీఆర్‌బీ సీఐ శ్రీను నాయక్, కోర్టు డ్యూటీ ఆఫీసర్ ఎండీ అద్నాన్ అహ్మద్, లైజన్ అధికారులు హెడ్ కానిస్టేబుల్ పి. నరేందర్, కానిస్టేబుల్ ఎన్. మల్లికార్జున్‌లను జిల్లా ఎస్పీ అభినందించారు.మహిళల భద్రతకు పోలీస్ శాఖ ప్రాధాన్యత ఇస్తుందని, నేరాలు లేదా వేధింపులు ఎదురైతే బాధితులు వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని ఎస్పీ సూచించారు.



## రైతులకు రోజుకు 18 గంటల
# నాణ్యమైన విద్యుత్ అందించాలి

**ఆలేరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలి**

ఆలేరు, అక్టోబర్ 14 (వార్త వేదిక సూర్య): రైతాంగానికి రోజుకు 18 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. మంగళవారం ఆలేరులోని సీపీఐ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ మాట్లాడుతూ, వర్షాలు లేక పంటలు చేతికొచ్చే సమయంలో సాగునీరు అందక పొలాలు ఎండిపోతుండటంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆలేరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని, రైతాంగానికి కరువు నిధులు విడుదల చేసి ఆదుకోవాలని కోరారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాల కారణంగా పంటలకు నీరు అందక రైతులు నష్టపోతున్నారని తెలిపారు. ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం అందించేలా స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్‌తో పాటు సంబంధిత అధికారులు రైతుల పక్షాన నిలిచి వారికి భరోసా కల్పించాలని విజ్ఞప్తి చేశారు. రైతులకు సక్రమంగా విద్యుత్ సరఫరా చేయకపోతే రైతులను చైతన్యపరిచి విద్యుత్ కార్యాలయాల ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. రైతుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి వ్యవసాయ రంగాన్ని ఆదుకోవాలని సీపీఐ తరఫున డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య, మండల కార్యవర్గ సభ్యుడు కందుల మధు, రైతు నాయకులు గిరబోయిన స్వామి, గుండె బాలరాజు, గ్యాదపాక కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొమ్మిడి నర్సిరెడ్డి చిత్ర పటానికి నివాళులు



అడ్డగూడూర్, అక్టోబర్ 14(వార్త వేదిక సూర్య) : యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం చౌల్లరామారం గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి సోదరుడు మాజీ ఎంపిటిసి, సర్పంచ్ కొమ్మిడి నర్సిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందినందున బుధవారం ఆయన చిత్రపటానికి మోత్కూర్, అడ్డగూడూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కంచర్ల యాదగిరి రెడ్డి, మోత్కూర్ పిఎసిఎస్ చైర్మన్ వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, ఉపసర్పంచ్ తోట కృష్ణారెడ్డి, నాయకులు మెట్టు భాస్కర్ రెడ్డి, మందుల కిరణ్, పోగుల నర్సిరెడ్డి, తోట భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కట్ట మైసమ్మ దేవి విగ్రహ ప్రతిష్ఠ



భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 14 ( వార్తా వేదిక సూర్య): పట్టణ కేంద్రంలోని కట్ట మైసమ్మ తల్లి నూతన దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. విగ్రహ దాతలు మెరుగు గోపాల్ యాదవ్ పూజా కార్యక్రమనికీ హాజరై పూజలు చేశారు. ఆలయంలో దిష్టికుంభం బలిహరణం, పూర్ణాహుతి, మంగళహారతి, మంత్రపుష్పం, మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ పునర్ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు ముప్పిడి శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు మెరుగు బాలకృష్ణ, కేసారం బాల్ రెడ్డి, నల్ల నాగేశ్వర్, గౌరవ అధ్యక్షులు ఇబ్రహీంపట్నం అంజయ్య, గుణం గారి దినేష్ రెడ్డి, పోతగల దానయ్య, కొమ్ము లక్ష్మణ్, గౌరవ సలహాదారులు బొక్క బాల్రెడ్డి కొయ్యడ నరసింహ, గు నిగంటి మల్లేష్, చే రాల నరసింహ, ప్రధాన కార్యదర్శి దొడ్డమోని దినేష్, సహాయ కార్యదర్శి సశీ కు నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



తుంగతుర్తి, అక్టోబరు 14 (వార్త వేదిక సూర్య): యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల పరిధిలోని డీ.రేపాకలో బుధవారం సర్పంచ్ ముక్కాముల శ్రీకాంత్ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నూతనంగా పంపిణీ చేస్తున్న ఆహార భద్రత (స్మార్ట్ రేషన్ కార్డులను) లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగాల నర్సిరెడ్డి, జీపీఓ మాధవి, గ్రామ శాఖ అధ్యక్షులు పరశురాములు, వార్డు సభ్యులు రాపోలు యాదగిరి, డీలర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ షాపుల్లో 14 రకాల సరుకులు పంపిణీ చేయాలి

**గ్యాస్ ధరలు తగ్గించాలి.. నిత్యావసరాల ధరలకు కళ్లెం వేయాలి**

**ఐద్వా జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి**



నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 14 (వార్తా వేదిక సూర్య ): రేషన్ షాపుల ద్వారా బియ్యంతోపాటు 14 రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని, పెంచిన వంటగ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) నల్లగొండ జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నల్లగొండ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో) దశరథకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో పేద, మధ్య తరగతి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు.

బియ్యం, పప్పులు, వంటనూనెలు, కూరగాయల ధరలు పెరగడంతో కుటుంబ పోషణ భారంగా మారిందని, వంటగ్యాస్ ధరల పెరుగుదల మహిళలపై అదనపు భారం మోపుతోందని పేర్కొన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టం చేసి, రేషన్ షాపుల ద్వారా పప్పులు, వంటనూనె, చక్కెర సహా 14 రకాల నిత్యావసర సరుకులను అందించాలని కోరారు. పెంచిన గ్యాస్ ధరలను తగ్గించడంతోపాటు నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అర్హులైన పేద కుటుంబాలన్నింటికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలని, డీలర్లు లేని ప్రాంతాల్లో ఖాళీలను భర్తీ చేయాలని, జనాభాకు అనుగుణంగా కొత్త రేషన్ షాపులు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. మహిళలు, బాలికలకు పౌష్టికాహారం అందేలా అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో అమలవుతున్న పౌష్టికాహార పథకాలను సమర్థంగా నిర్వహించాలని కోరారు. నిత్యావసర వస్తువుల అధిక ధరల విక్రయాలు, అక్రమ నిల్వలు, ఆహార కల్తీని అరికట్టేందుకు అధికారులు నిరంతర తనిఖీలు నిర్వహించాలని అన్నారు. రేషన్ సరుకుల పంపిణీలో అక్రమాలు, తూకాల్లో మోసాలు జరగకుండా పర్యవేక్షణ పెంచి, ప్రజల ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకులు కొండ అనురాధ, పాతూరి గోవర్ధన, చనబోయిన నాగమణి, కౌసల్య, వెంకటమ్మ, సుల్తానా, సైదమ్మ, ఉమా తదితరులు పాల్గొన్నారు.

# గుజ్జ సత్యంకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి కల్పించాలి



భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 14 ( వార్త వేదిక సూర్య): బీసీ వర్గాల హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తూ, విద్యా, వైద్య, సామాజిక సేవా రంగాల్లో సేవలందిస్తున్న బీసీ ఉద్యమ నాయకుడు గుజ్జ సత్యం కు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి కల్పించాలని పద్మశాలి మహాజన సంఘం అధ్యక్షుడు సీత శ్రీరాములు, మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం భూదాన్ పోచంపల్లి పద్మశాలి మహాజన సంఘంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. పద్మశాలీలకు ఎంపీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు లేరని, చారిత్రక ప్రాంతమైన, భూదాన్ పోచంపల్లిలో పద్మశాలికి నిలయమని, విద్యావేత్త అయినా గుజ్జు సత్యం ను ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని తీర్మానిశీచ్చారు. వెనుకబడిన వర్గాల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తూ వారి అభ్యున్నతి కోసం పనిచేస్తున్న నాయకులకు తగిన గుర్తింపు లభించాల్సిన అవసరం ఉందని అన్నారు. రాజకీయ ప్రాతినిధ్యం కోసం గుజ్జ సత్యం చేస్తున్న కృషిని ప్రభుత్వం గుర్తించాలని కోరారు. విద్య, ఉపాధి, సంక్షేమ పథకాల అమలులో వెనుకబడిన వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారమయ్యేలా ప్రజాప్రతినిధులు, ప్రభుత్వం సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘ అధ్యక్షుడు భారత లవ కుమార్, పోచంపల్లి బ్యాంకు మాజీ చైర్మన్ చిట్టిపోలు శ్రీనివాస్, మహాజన సంఘం ఉపాధ్యక్షుడు అంకం మురళి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్కూరి నరసింహ, మార్కండేశ్వర దేవాలయ చైర్మన్ సీత సత్యనారాయణ, చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాశీడు, వెంకటరమణ సిల్క్ సంఘ అధ్యక్షుడు చింతకింది రమేష్, సిల్క్ యారెన్ అసోసియేషన్ అధ్యక్షుడు సురపల్లి రవీందర్ ,చేనేత సంఘ కార్యదర్శి సూరపల్లి శ్రీనివాస్, ఫోటో వీడియో గ్రాఫర్ సంఘం జిల్లా అధ్యక్షుడు భోగచంద్రశేఖర్ ,చేనేత నాయకులు భారత బాలరత్నం, కడవే రు చంద్రమౌళి,ఏలే బిక్షపతి, గుండు పాండు, బల్ల దుర్వాసులు, మంగళపల్లి రాజా రమేష్, గుర్రం కృష్ణ, ఇంజమూరి యాదగిరి, కర్నాటి అంజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు సాధన దీక్షకు ఫలితం
# రోడ్డు పనులకు శంకుస్థాపన

**ఎనిమిది రోజుల పోరాటంతో కదిలిన ప్రభుత్వం-అశోక్ నాయక్**



ఆలేరు, అక్టోబర్ 14(వార్త వేదిక సూర్య): గుండ్లగూడెం రైల్వే గేటు నుంచి పెంబర్తి రైల్వే గేటు వరకు రహదారి పునర్నిర్మాణం కోసం లంబాడి హక్కుల పోరాట సమితి (రాసూూ) ఆధ్వర్యంలో చేపట్టిన రోడ్డు సాధన దీక్షకు ఫలితం దక్కిందని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ నాయక్ తెలిపారు. గత 20 సంవత్సరాలుగా గుండ్లగూడెం, శివలాల్ తండా, పటేల్ గూడెం, శ్రీనివాసపురం గ్రామాల ప్రజలు అధ్వానంగా మారిన రహదారిపై రాకపోకలు సాగిస్తూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమస్యను పట్టించుకోకపోవడంతో గత ఫిబ్రవరి 18 నుంచి 25వ తేదీ వరకు అశోక్ నాయక్ ఆధ్వర్యంలో అఖిలపక్ష పార్టీల మద్దతుతో ఎనిమిది రోజుల పాటు దీక్ష చేపట్టినట్లు తెలిపారు. దీక్ష నేపథ్యంలో ప్రభుత్వం స్పందించి స్థానిక అధికారులతో చర్చలు జరిపిందని, ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య రోడ్డు నిర్మాణంపై హామీ ఇచ్చారని వివరించారు. ఇచ్చిన హామీ మేరకు తాజాగా రోడ్డు పనులకు శంకుస్థాపన చేయడంతో తమ పోరాటానికి ప్రతిఫలం లభించిందని అశోక్ నాయక్ హర్షం వ్యక్తం చేశారు. రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం కావడంతో ఆయా గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రహదారి నిర్మాణం పూర్తయితే తమ గ్రామాలకు రాకపోకలు సులభతరమవడంతో పాటు ప్రమాదాల ముప్పు తగ్గుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలి

**సర్పంచ్ మందుల రేణుక కిరణ్**



తుంగతుర్తి అక్టోబరు 14 ( వార్త వేదిక సూర్య): యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరుమండల పరిధిలోని చౌల్లరామారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం నూతన (ఆహార భద్రత) స్మార్ట్ రేషన్ కార్డులను సర్పంచ్ మందుల రేణుక కిరణ్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కృష్ణారెడ్డి, డీలర్ నర్సిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు భాస్కర్ రెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

**సమ్మెకు సీఐటీయూ మద్దతు.. ప్రభుత్వంతో తక్షణమే చర్చలు జరపాలి**



నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 14 (వార్తా వేదిక సూర్య ): నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికులందరినీ క్రమబద్ధీకరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎండీ సలీం, జిల్లా ఉపాధ్యక్షుడు దండెంపల్లి సత్తయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నల్లగొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం రెండో రోజుకు చేరుకోగా, సీఐటీయూ నాయకులు శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల క్రమబద్ధీకరణ వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై అదనపు ఆర్థిక భారం పడదని పేర్కొన్నారు. ఉద్యోగులకు క్యాడర్ ఫిక్సేషన్ అమలు చేసి 100 శాతం గ్రాస్ శాలరీ చెల్లించాలని, ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలను రద్దు చేసి ఉద్యోగులందరినీ స్టేట్ హెల్త్ సొసైటీ (ఎస్‌హెచ్‌ఎస్) పరిధిలోనే కొనసాగించాలని కోరారు. స్పార్ష్ ద్వారా నేరుగా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. 2022 నుంచి ప్రతి ఏడాది ఐదు శాతం ఇంక్రిమెంట్‌తో పాటు ఎనిమిది శాతం లాయల్టీ బోనస్ ఇవ్వాలని, ఇతర ప్రభుత్వ శాఖల మాదిరిగా ఎన్‌హెచ్‌ఎం మహిళా ఉద్యోగులకు 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని కోరారు. ఉద్యోగి మరణిస్తే వారి కుటుంబానికి రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా లేదా బీమా అందించడంతోపాటు, కుటుంబంలో ఒకరికి విద్యార్హతల ఆధారంగా ఉద్యోగావకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రతి ఉద్యోగికి ఉద్యోగ భద్రతతోపాటు ఈహెచ్ఎస్/ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని, ప్రతి నెల ఐదో తేదీలోపు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న తొమ్మిది నెలల పీఆర్సీ, బకాయిలను వెంటనే విడుదల చేయాలని, జీవో నంబర్ 60, 1195 ప్రకారం పెంచిన వేతనాలు చెల్లించాలని కోరారు. వేతనాలు తగ్గిన ఉద్యోగులకు పూర్వపు వేతనాలనే కొనసాగించాలని పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగ సంఘాల నాయకులతో ఉమ్మడి సమావేశం నిర్వహించి చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ నాయకులు కోరారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ముందుకు రాకపోతే ఇతర ప్రజా, కార్మిక సంఘాల సహకారంతో సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఎం జాయింట్ యాక్షన్ కమిటీ (ఎన్‌హెచ్‌ఎం-జేఏసీ) నాయకులు డాక్టర్ హరిప్రియ, డాక్టర్ దయానంద్, డాక్టర్ గణేష్, ఉపేందర్, తరాల సురేష్, ఎండీ ఖలీమ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పండుగ సాయన్నకు ఘన నివాళులు..

# నవాబుపేట , తీగలపల్లిలో విగ్రహావిష్కరణలు

**- మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి పాల్గొన్న మహబూబ్‌నగర్ మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్..**

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 14(వార్తా వేదిక సూర్య):**

తెలంగాణ పోరాటయోధుడు, పేదలు, బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం పోరాడిన పండుగ సాయన్న విగ్రహాలను నవాబుపేట, తీగలపల్లి గ్రామాల్లో ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర మత్స్య, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డితో కలిసి మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా, మాజీ మంత్రులు వి. శ్రీనివాస్ గౌడ్, డా. సి. లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ తదితరులు హాజరయ్యారు. నాయకులు పండుగ సాయన్న విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

**పేదల పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించాలి..**





పేదల హక్కులు, సంక్షేమం కోసం పోరాడిన మహనీయుల చరిత్రను భావితరాలకు అందించాలని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. పండుగ సాయన్న జీవితం, ఆయన పోరాట స్ఫూర్తి సమాజానికి స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని సామాజిక న్యాయం, సమానత్వం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. నవాబుపేట, తీగలపల్లిలో విగ్రహావిష్కరణ కార్యక్రమాలు స్థానికంగా ప్రత్యేకతను సంతరించుకున్నాయి. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, యువత, పండుగ సాయన్న అభిమానులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదల పోరాట యోధుడు పండుగ సాయన్నకు ఘన నివాళి

**- నవాబుపేటలో విగ్రహావిష్కరణ..**

**ముఖ్య అతిథిగా మంత్రి వాకిటి శ్రీహరి..**

**- మహనీయుల చరిత్రను భావితరాలకు అందించాలి**

**- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**

**మహబూబ్ నగర్ బ్యూరో, అక్టోబర్ 14 (వార్తా వేదిక సూర్య):**

పేదలు, బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం పోరాడిన వీరుడు, తెలంగాణ రాబిన్‌హుడ్‌గా పేరుగాంచిన పండుగ సాయన్నకు నవాబుపేట మండల కేంద్రంలో ఘన నివాళులర్పించారు. బుధవారం నూతనంగా ఏర్పాటు చేసిన పండుగ సాయన్న విగ్రహాన్ని రాష్ట్ర మత్స్య, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు డా. సి. లక్ష్మారెడ్డి, వి. శ్రీనివాస్ గౌడ్, జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా, మహబూబ్‌నగర్ మేయర్ గుమ్మల మమత, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజు, ఎర్ర శేఖర్, మాజీ ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**పేదల పక్షాన పోరాడిన యోధుడు..**

ఈ సందర్భంగా నాయకులు పండుగ సాయన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పేదలు, అణగారిన వర్గాల ప్రజల పక్షాన నిలిచి, వారి హక్కులు, ఆత్మగౌరవం కోసం పోరాడిన వ్యక్తిగా పండుగ సాయన్న ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని పేర్కొన్నారు. ఆయన పోరాట స్ఫూర్తి, ప్రజల పట్ల చూపిన ఆదరణ నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు.

**మహనీయుల చరిత్రను భావితరాలకు అందించాలి..**

మహనీయుల చరిత్రను భావితరాలకు అందించడంతో పాటు, వారి ఆశయాలను ఆదర్శంగా తీసుకొని సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి పిలుపునిచ్చారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం, పేదల సంక్షేమం కోసం పాటుపడిన మహనీయుల త్యాగాలను గుర్తుంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు.



**ఆత్మగౌరవానికి ప్రతీకగా పండుగ సాయన్న విగ్రహం..**

నవాబుపేట మండల కేంద్రంలో పండుగ సాయన్న విగ్రహావిష్కరణ స్థానికంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆయన జీవిత చరిత్ర, పోరాట స్ఫూర్తి యువతకు తెలియజేయడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని పలువురు అభిప్రాయపడ్డారు. పండుగ సాయన్న విగ్రహం పేదల ఆత్మగౌరవానికి, పోరాట స్ఫూర్తికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పండుగ సాయన్న అభిమానులు, బహుజన సంఘాల ప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మహబూబ్‌నగర్

## ప్రకృతి ఒడిలో బంగారు రెక్కల అందం.. అంథెరేయియా ఫాపియా!

**రెక్కలపై ప్రకృతి చిత్రలేఖనం.. జీవవైవిధ్యానికి అందాల ఆభరణం...**

**మహబూబ్ నగర్ బ్యూరో, అక్టోబర్ 14 (వార్తా వేదిక సూర్య):**



ప్రకృతి ఒడిలో బంగారు వర్ణపు రెక్కలతో, నేత్రాకార మచ్చలతో ఆకట్టుకునే అరుదైన అందమైన మాత్ (చిమ్మట) జడ్చర్ల డా. బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని తెలంగాణ బొటానికల్ గార్డెన్‌లో బుధవారం దర్శనమిచ్చింది. అంథెరేయియా ఫాపియా అనే శాస్త్రీయ నామం కలిగిన ఈ మాత్ ప్రకృతి అందాలకు, జీవవైవిధ్యానికి నిదర్శనమని గార్డెన్ సమన్వయకర్త డా. బి. సదాశివయ్య తెలిపారు.

శాటర్నిడే కుటుంబానికి చెందిన ఈ పెద్ద చిమ్మట రెక్కలపై కనిపించే నేత్రాకార మచ్చలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. మగ మాత్‌లకు ఉండే ఈకల్లాంటి పెద్ద స్పర్శగ్రాహకాలు, ఆడ మాత్‌లు విడుదల చేసే ఫెరోమోన్లను గుర్తించడంలో సహాయపడతాయని వివరించారు. ఈ జాతి టస్సార్ పట్టు ఉత్పత్తితోనూ ప్రసిద్ధి చెందిందని, తెల్లమద్ది, నల్లమద్ది, రేగు, నారేపి వంటి మొక్కలపై ఆధారపడి జీవిస్తుందని సదాశివయ్య పేర్కొన్నారు. ప్రకృతిలోని ఇలాంటి జీవులను గుర్తించడం, వాటి ప్రాముఖ్యతను తెలుసుకోవడం జీవవైవిధ్య పరిరక్షణకు ఎంతో అవసరమని తెలిపారు.

## వివాహ వేడుకలో నూతన వధూవరులకు ఆశీస్సులు

**- పుట్టు చీర కార్యక్రమంలో చిన్నారికి ఆశీర్వాదం..**

**- గురకొండ, భూత్పూర్‌లో కుటుంబ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే జీఎంఆర్ సతీమణి కవిత మధుసూదన్ రెడ్డి..**

**మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 14 (వార్తా వేదిక సూర్య):**



దేవరకద్ర నియోజకవర్గంలో పలు కుటుంబ శుభకార్యాలకు దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్ ) సతీమణి శ్రీమతి కవిత మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు. దేవరకద్ర మండలం గురకొండ గ్రామంలో నాగన్న, హేమలత దంపతుల కుమార్తె వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం భూత్పూర్ మున్సిపాలిటీ కేంద్రంలో కాంగ్రెస్ నాయకుడు జైదు శ్రీను అన్న కుమార్తె గౌతమి పుట్టు చీర కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, నూతన వధూవరులు సుఖసంతోషాలతో జీవించాలని, చిన్నారి ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కుటుంబ శుభకార్యాల్లో పాల్గొని ఆత్మీయంగా పలకరించడంతో ఆయా కుటుంబాల్లో సంతోషం నెలకొంది.

## ఉడిత్యాల ఉమామహేశ్వర స్వామి ఆలయంలో అన్నపూర్ణ దేవి అవతార వేడుకలు

**అన్నప్రసాద వితరణలో పాల్గొన్న ముఖ్య అతిథులు..**



**మహబూబ్ నగర్ బ్యూరో, అక్టోబర్ 14 (వార్తా వేదిక సూర్య):**

మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండలం ఉడిత్యాల గ్రామంలోని శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయంలో అన్నపూర్ణ దేవి అవతార వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చించోడ్ అభిమన్యు రెడ్డి, ఉల్లి చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నపూర్ణ దేవి ఆశీస్సులు పొందుతూ, భక్తులతో కలిసి ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొన్నారు. అన్నదానం మహాదానమనే సందేశంతో నిర్వహించిన అన్నప్రసాద వితరణలో భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం భక్తి, ఆధ్యాత్మికతతో కొనసాగగా, ఆలయానికి విచ్చేసిన భక్తులు స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయానికి చెందిన ఆలయ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగుల నిరవధిక సమ్మె




**నాగర్‌కర్నూల్ అక్టోబర్ 14 ( వార్త వేదిక సూర్య ) :**

నాగర్ కర్నూల్ జిల్లాలో జాతీయ ఆరోగ్య మిషన్ పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగుల న్యాయమైన హక్కుల సాధన కోసం ఎన్‌ఎచ్ యం జెఎసి నాగర్ కర్నూల్ జిల్లా ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సమ్మె శిబిరాన్ని సందర్శించిన బీజేపీ రాష్ట్ర మెడికల్ సెల్ కన్వీనర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ ఉద్యోగులకు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా డాక్టర్ కొప్పుల రాజశేఖర్ మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించడంలో ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా వైద్య, ఆరోగ్య రంగంలో సేవలందిస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం గుర్తించి, వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఉద్యోగుల సేవలను గుర్తించి వారికి ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు, అర్హులైన కాంట్రాక్ట్ మరియు ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల అందరినీ రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎచ్ యం జెఎసి ప్రెసిడెంట్ డాక్టర్ బాలకృష్ణ, జనరల్ సెక్రటరీ దామగట్ల కుమార్, హైమావతి, గౌరవ అధ్యక్షుడు శ్రీనివాసులు, డాక్టర్ మహతి, జెఎసి వైస్ ప్రెసిడెంట్ గౌస్ పాషా, అడిషనల్ జనరల్ సెక్రటరీ కల్పన, సభ్యులు డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ రాజు, డాక్టర్ సాయి మణికంఠ, డాక్టర్ జగన్, మహిళా విభాగం ప్రెసిడెంట్ రజియా తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎంను కలిసిన భూభారతి ఎఫ్ టిస్ నాగర్ కర్నూల్ జిల్లా సంఘం

**నాగర్ కర్నూల్ అక్టోబర్ 14 వార్త వేదిక సూర్య ) :**

నాగర్ కర్నూల్ జిల్లా భూభారతి ఫీల్డ్ టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్ సంఘం సమస్యల కొరకు ఉప ముఖ్యమంత్రి కలిసి తమ సమస్యలను వివరించారు. రాష్ట్రంలో వివిధ తహసీల్దార్ కార్యాలయాల్లో పనిచేస్తున్న 636 ఎఫ్ టిస్ లను ఏధావిధిగా కొనసాగించాలి అని తెలియజేసారు.

ఈ సందర్భంగా సంఘం ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై డిప్యూటీ సీఎం సానుకూలంగా స్పందిస్తూ, ఎఫ్ టిస్ ఉద్యోగుల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. డిప్యూటీ సీఎం తమ సమస్యలను సానుకూలంగా స్పందించి హామీ ఇవ్వడంపై తెలంగాణ రాష్ట్ర భూభారతి ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తూ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎఫ్ టిస్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం, ఉద్యోగ భద్రత, పెండింగ్ వేతనాలు, విధుల్లో కొనసాగింపు వంటి అంశాలపై ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుంటుందని ఎఫ్ టిస్ ఉద్యోగులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



## నవాబ్‌పేట ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**- డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి యువత ప్రతిజ్ఞ చేయాలి**

**అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం...**

**మహబూబ్ నగర్ బ్యూరో, అక్టోబర్ 14(వార్తా వేదిక సూర్య):**



నవాబ్‌పేట మండల స్థాయి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను మహబూబ్‌నగర్ జిల్లా అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం బుధవారం ఉదయం 10:30 గంటలకు ప్రారంభించారు. మండలంలోని 42 గ్రామ పంచాయతీలకు చెందిన యువత ఈ టోర్నమెంట్‌లో పాల్గొంటున్నారు. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడం, ఐక్యతను బలోపేతం చేయడం, గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడా ప్రతిభను వెలికితీయడమే టోర్నమెంట్ లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ యువతతో డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతిజ్ఞ చేయించారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండటంతో పాటు, వాటి దుష్ప్రభావాలపై ఇతరులకు అవగాహన కల్పించాలని సూచించారు. యువత క్రీడలపై ఆసక్తి పెంచుకొని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని, సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శులు సదాశివరెడ్డి, బంగ్లా రవి, కొండాపూర్ సర్పంచ్ రాఘవేందర్, పోమాల్ మాజీ సర్పంచ్ కొండనోళ్ల కృష్ణయ్య, కొండాపూర్ గ్రామ నాయకులు, నవాబ్‌పేట మండల కాంగ్రెస్ నాయకులు పిడుగు లక్ష్మణ్, యువ నాయకుడు రమేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత పశు వైద్య శిబిరం



**మిడ్జిల్ అక్టోబర్ 14 ( వార్తా వేదిక సూర్య):**

సింగం దొడ్డి మంగల్ గడ్డ తండా గ్రామంలో పశువులకు గర్భకోశ చికిత్సలు నిర్వహించడం జరిగింది మరియు పశుగ్రాసం పై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. 52 పశువులకు చికిత్సలు చేసి వైద్యం చేయడం జరిగింది . 70 లీగ దూడలకు నట్టల మందులు త్రాపించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ పాడి రైతులు పశువైద్య సిబ్బంది గోపాలమిత్రలు పాల్గొనడం జరిగింది. దేశవాళి ఆవులకు ఎదకు వచ్చినప్పుడు కృత్రిమ గర్భాదారణ ద్వారా మంచి సంకరజాతి దూడలు వస్తాయని పాడి రైతులకు మండల పశు వైద్య అధికారి వివరించడం జరిగింది

# జర్నలిస్టుల హక్కులపై పోరాటం ఆగదు

**- టిఎంజెఎఫ్**

**- హెల్త్ కార్డులు,రక్షణ చట్టం అమలు వరకు పోరాటం:**

**నాగర్ కర్నూల్ అక్టోబర్ 14 ( వార్త వేదిక సూర్య ) :**




నాగర్ కర్నూల్ జిల్లా జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, వృత్తిపరమైన భద్రత కోసం తెలంగాణ మాదిగ జర్నలిస్టుల ఫోరం టీఎంజేఎఫ్ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుల నాగేందర్ మాదిగ స్పష్టం చేశారు. జర్నలిస్టులను అణిచివేయాలని చూస్తే హక్కుల కోసం పోరాడే కొత్త తరం మరింత బలంగా ముందుకొస్తుందని హెచ్చరించారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని దేవకి ఫంక్షన్ హాల్ లో టీ ఎం జే ఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి పంగిడిచెరువు వెంకటేష్ అధ్యక్షతన బుధవారం నిర్వహించిన టీఎంజేఎఫ్ జిల్లా సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జర్నలిస్టులు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను వెలుగు లోకి తీసుకువస్తున్నారని, అలాంటి జర్నలిస్టుల కు వృత్తిపరమైన భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. విధి నిర్వహణలో జర్నలిస్టులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దాడులు, బెదిరింపుల నుంచి రక్షణ కల్పించేందుకు సమగ్ర జర్నలిస్టుల రక్షణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రక్షణ చట్టం అమలయ్యే వరకు టీఎంజేఎఫ్ పోరాటం ఆగదని తేల్చి చెప్పారు.

**ప్రతి జర్నలిస్టుకూ ఆరోగ్య భద్రత కల్పించాలి:**

అర్హులైన ప్రతి జర్నలిస్టుకూ హెల్త్ కార్డులు మంజూరు చేసి, వారికి, వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సేవలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. నాగర్ కర్నూల్ జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక జిల్లా అధ్యక్షుడు వంగూరు జయశంకర్ ఉపాధ్యక్షులు సౌటా రాములు, ఎర్రవల్లి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి, డి. రామస్వామి, కోశాధికారి కావలి పరశురాములు, ఆర్గనైజింగ్ కార్యదర్శులు గిద్ద విజయ్ కుమార్, సి. సుందర్ ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో టీఎంజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దుబ్బ నాగేష్ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లెరాజన్న, జంగయ్య, భాస్కర్, సుధాకర్ తో పాటు వివిధ పత్రికల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2, సంచిక : 147 || గురువారం || అక్టోబర్ 15, 2026



# పెద్దపల్లి

# జీవో 76 దరఖాస్తుల పరిష్కారంపై రెవెన్యూ అధికారులతో కలెక్టర్ సమీక్ష

**- జీవో 76 పెండింగ్ దరఖాస్తుల ధ్రువీకరణ 10 రోజుల్లోగా పూర్తి చేయాలి**
**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి,అక్టోబర్ -14, (వార్త వేదిక సూర్య):

జీవో 76 కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల ధ్రువీకరణ ప్రక్రియను 10 రోజుల్లోగా పూర్తి చేసి, అర్హులైన లబ్ధిదారులకు ఇంటి పట్టాలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీ తో కలిసి రెవెన్యూ శాఖ అధికారులతో జీవో 76 దరఖాస్తుల పరిష్కారంపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జీవో 76కు సంబంధించి ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన సర్క్యులర్ ప్రకారం రామగుండం మండల పరిధిలో పెండింగ్‌లో ఉన్న 1,583 దరఖాస్తులను రెవెన్యూ ,మున్సిపల్, సింగరేణి అధికారులతో స్పెషల్ టీం ద్వారా త్వరిత గతిన పరిశీలించి, అర్హులను ధ్రువీకరి ంచాలని తెలిపారు. పెండింగ్ దరఖాస్తుల పరిశీలన, ధ్రువీకరణ ప్రక్రియను రాబోయే 10 రోజుల్లోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. దరఖాస్తులకు సంబంధించిన రికార్డులు, వివరాల ను క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం అర్హులైన లబ్ధిదారులను గుర్తించాలని సూచించారు. దరఖాస్తుల పరిశీలనలో ఎలాంటి జాప్యం జరగకు ండా, నిర్ణీత గడువులోగా ధ్రువీకరణ ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు.



జీవో 76 కింద అందిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి, అర్హులైన వారికి ఇంటి పట్టాలు అందించేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయా లని సూచించారు. పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని, నిర్దేశించిన గడువులోగా ప్రక్రియను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవో బి. గంగయ్య, సింగరేణి ఆర్జీ-2 అధికారులు, ఆర్జీ-2 జనరల్ మేనేజర్, ఈ సెక్షన్ సూపర్డెంట్ విజయ్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఆరోగ్య మిషన్ పోస్టుల ప్రొవిజనల్ జాబితా విడుదల

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వై. పవిత్ర**



పెద్దపల్లి, అక్టోబర్ 14, వార్త వేదిక సూర్య:

పెద్దపల్లి జిల్లాలో జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) కార్యక్రమం కింద వైద్య ఆరోగ్యశాఖలో వివిధ పోస్టుల భర్తీకి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ప్రొవిజనల్ జాబితాను విడుదల చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వై. పవిత్ర బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమం కింద ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులు 08, స్టాఫ్ నర్స్ పోస్టులు 15, ఎంఎల్‌హెచ్‌పీ పోస్టులు 08, ఎస్‌టీఎల్‌ఎస్ పోస్టులు 02, ఏఎన్‌ఎం పోస్టులు 03, ఫార్మసిస్ట్ పోస్టు 01, పాథాలజిస్ట్ పోస్టు 01, ఓబీజీ స్పెషలిస్ట్ పోస్టులు 02 భర్తీకి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ప్రొవిజనల్ జాబితాను విడుదల చేసినట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.సదరు ప్రొవిజనల్ జాబితాను జిల్లా అధికారిక వెబ్‌సైట్ త్రిబులు డబ్ల్యు.పెద్దపల్లి.తెలంగాణ.గవర్నమెంట్ .ఇన్ లో, అలాగే జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.ప్రొవిజనల్ జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉన్న అభ్యర్థులు అక్టోబర్ 15, 16 ఈ రెండు రోజులలో తమ అభ్యంతరాలను సంబంధిత కార్యాలయంలో సమర్పించాలని డాక్టర్ వై. పవిత్ర ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవల పనితీరు మెరుగుపడాలి

**- మంథని, సుల్తానాబాద్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో ఔట్ పేషెంట్ల సంఖ్య పెంచాలి**
**- ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరిగేలా చర్యలు చేపట్టాలి**
**- జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో సర్జరీల సంఖ్య పెంచేందుకు విస్తృత ప్రచారం నిర్వహించాలి**
**- వైద్య శాఖ పని తీరు పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి, అక్టోబర్ 14, (వార్త వేదిక సూర్య):

జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవల పనితీరును మెరుగుపరచాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు.బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ)లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పనితీరుపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్‌సీలు), సామాజిక ఆరోగ్య కేంద్రాల (సీహెచ్‌సీలు) పనితీరును మెరుగుపరచాలని సూచించారు. మంథని, సుల్తానాబాద్ పరిధిలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో ఔట్ పేషెంట్ల సంఖ్య మరింత పెరిగేలా అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరిగేలా వైద్యాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.





జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో సర్జరీల సంఖ్య తక్కువగా నమోదవుతున్న నేపథ్యంలో, ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్య సేవలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. దంత వైద్యం, ఆర్థోపెడిక్ చికిత్సలు, ఇతర వైద్య సేవలు, శస్త్రచికిత్సలు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని ప్రజలకు తెలియ జేయాలని పేర్కొన్నారు. ఈ సేవలపై నిరంతరం ప్రచారం నిర్వహిస్తూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో సర్జరీల సంఖ్య పెరిగేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.ప్రైవేట్ ఆసుపత్రుల్లో అధిక మొత్తంలో డబ్బులు ఖర్చు చేసి చికిత్సలు, శస్త్రచికిత్సలు చేయించుకోవాల్సిన అవసరం లేకుండా, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న వైద్య సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయనే నమ్మకాన్ని ప్రజల్లో కల్పిస్తూ, వైద్య సేవల వినియోగాన్ని పెంచాలని సూచించారు.అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని, వైద్య సేవల నాణ్యతను మెరుగుపరుస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వై. పవిత్ర, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సంతోష్ కుటుంబానికి 5 వేలు ఆర్థిక సహాయం



మంథని, అక్టోబర్ -14, (వార్త వేదిక సూర్య):

మంథని మండలం అడవిసోమానపల్లి గ్రామానికి చెందిన పంగ సంతోష్ అనారోగ్యం తో మరణించగా బుధవారం వారి దశ దిన కర్మ కార్యక్రమం నిర్వహించగా గ్రామ బిఆర్ఎస్ నాయకులు కార్యక్రమం లో పాల్గొని సంతోష్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించి ఆయన కుటుంబ సభ్యులను పరామర్చించి వారి కుటుంబ సభ్యులకు దైర్యం చెప్పి 5 వేలు ఆర్థిక సహాయం అందజేసి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.భవిష్యత్తు లో కూడా మీ కుటుంబానికి అండగా మేమందరం ఆసరా గా ఉ ంటామని మనోదైర్యం కలిపించారు.ఈ కార్యక్రమం లో కదారి సంపత్, గట్టు సంజీవ్, పాగే జగన్, నగునూరి శివశంకర్, మేరుగు మొగిలి , కనుకుట్ల మల్లేష్, మారగోని శ్రీనివాస్, కొల్లూరి కిష్టయ్య, పాగే రాజు, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మవాడలో వైభవంగా చండీ హోమం

**చండీ అవతారంలో దర్శనమిచ్చిన దుర్గామాత**

మంథని, అక్టోబర్ -14: (వార్త వేదిక సూర్య ) :

మంథని పట్టణంలోని పోచమ్మవాడలో శరన్నవ రాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం దుర్గామాతను చండీ అవతారంలో విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి మండపం వద్ద భక్తుల సమక్షంలో చండీ హోమాన్ని వైభవంగా నిర్వహించారు. హోమం, ప్రత్యేక పూజలతో పోచమ్మవాడ ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది.ఉదయం నుంచే అమ్మవారి దర్శనం కోసం భక్తులు తరలివచ్చారు. చండీ అవతారంలో కొలువుదీరిన దుర్గామాతను దర్శించు కుని భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి అనుగ్రహం తమ కుటుంబాలపై ఉండాలని,



ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని ప్రార్థించారు. చండీ హోమం సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని భక్తిని చాటుకున్నారు.శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి ప్రతిరోజూ వివిధ రూపాల్లో అలంకరణలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తుండటంతో భక్తుల్లో ఆధ్యాత్మిక ఉత్సాహం నెలకొంది. పోచమ్మవాడలో జరుగుతున్న ఉత్సవాలు స్థానికంగా భక్తిభావాన్ని పెంపొం దిస్తున్నాయి.ఈ సందర్భంగా భవానీమాల స్వాములు మాట్లాడుతూ దుర్గామాత కరుణాక టాక్షాలు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. పోచమ్మవాడతో పాటు మంథని మున్సిపల్ పరిధిలోని ప్రజలందరూ సుఖసంతో షాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు లభించాలని, సమాజంలో సుఖశాంతులు నెలకొనాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ లైశెట్టి రజిత--రాజు, మోతుకూరి శ్రీనివాస్--స్వర్ణలత, ఐలి ప్రసాద్--రజిత దంపతులు, భవానీమాల స్వాములు రాజు, సతీష్, శ్రీను, ఈశ్వర్, ప్రదీప్, మనోజ్, భక్తులు సాయి, భాస్కర్, జీఎస్ తో పాటు అధిక సంఖ్య లో భక్తులు పాల్గొన్నారు.

# దేవస్థానాల అభివృద్ధికి నూతన పాలకవర్గాలు కృషి చేయాలి

**- పలు దేవాలయాల చైర్మన్లు, డైరెక్టర్లకు ఘన సత్కారం**
**- సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**



మంథని, అక్టోబర్ -14, (వార్త వేదిక సూర్య):

మంథని పట్టణంలోని పలు దేవస్థానాలకు నూతనంగా చైర్మన్లుగా పదవీ ప్రమాణ స్వీకారం చేసిన వారిని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గౌతమేశ్వర దేవస్థానం చైర్మన్ గుండా రాజు, మహాలక్ష్మి ఆలయ చైర్మన్ కనుకుంట్ల బాపు, రేణుక ఎల్లమ్మ దేవాలయ చైర్మన్ తాటి బాలయ్య, శ్రీ లక్ష్మీనారాయణ టెంపుల్ చైర్మన్ వంగల తిరుమలేష్ ల ను శాలువాలతో ఘ నంగా సత్కరించారు. అలాగే ఆయా దేవస్థానాల నూతన పాలకవర్గ సభ్యులు, డైరెక్టర్లను కూడా స న్మా నించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, ఐటీ, పరిశ్రమలు, శా సనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు ల సహ కారంతో దేవస్థానాల అభివృద్ధికి నూతన పాలకవర్గాలు సమష్టిగా కృషి చేయాలని అన్నారు. ఆలయాలకు వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా పాలకవర్గాలు ముందుకు సాగాలని ఆకా ంక్షించారు. దేవస్థానాల అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని కొత్త శ్రీనివాస్ తెలిపారు.

# మంథని లోని పలు దేవాలయ చైర్మన్లు ప్రమాణ స్వీకారోత్సవాలు

మంథని, అక్టోబర్ -14, (వార్త వేదిక సూర్య ):

రాష్ట్ర ఐటీ పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు మంథని పట్టణంలో శ్రీ మహాలక్ష్మి ఆలయ చైర్మన్ గా కనుకుంట్ల బాపు ,శ్రీ గౌతమేశ్వర ఆలయ చైర్మన్ గా గుండా రాజు ,శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ చైర్మన్ గా తాటి బాలయ్య ,శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయ చైర్మన్‌గా వంగల తిరుమలేష్ మరియు దేవాలయాల డైరెక్టర్లు ప్రమాణస్వీ కారం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మున్సిపల్ చైర్మన్ వోడ్నల శ్రీనివాస్, రాష్ట్ర విద్యుత్ నియ ంత్రణ కమిటీ మెంబర్ శశిభూషణ్ కాచే, చైర్మన్లు గుండా రాజు, కనుకుట్ల బాపు,వంగల తిరుమలేశ్, డైరెక్టర్ సామ్రాట్ మాట్లాడుతూ.. .బుధవారం ప్రమాణ స్వీకారం చేసినటువంటి దేవాలయ కమిటీల చైర్మన్లు అందరికీ ముందుగా నాయకులు హృదయ పూర్వక శు భాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరినీ శాలువాలతో ఘనంగా సత్కరించారు. రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మన ప్రాంతం మంత్రపురి అని వేదాలకు నిలయంగా పేరు ఉ ంది అని మన ప్రాంతంలో అనేక దేవాలయాలు పుణ్యక్షేత్రలకు నిలయం అని నాయకులు అన్నారు. రానున్న గోదావరి పుష్కరాలకు సంబంధించి లక్షలాది మంది భక్తులు తరలివస్తారని వారికి ఎలాంటి ఇబ్బందులు లేకు ండా దేవాలయాల్లో అన్ని వస్తువులను కల్పించాలని పాలకవర్గ సభ్యులందరూ సమన్వా యంతో పనిచేసుకుంటూ ముందుకెళ్లాలని రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ఈ ప్రాంత అభివృద్ధికి వారు ఎంతో కృషి చేస్తున్నారని గోదావరి వద్ద పుష్కర ఘాట్ల పనులు శరవేగంగా సాగుతు



న్నాయని అతిపెద్ద ఘాటును నిర్మిస్తున్నారు, స్థానాలకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవాంఛనీయ సంఘటన జరగకు ండా ముందస్తు జాగ్రత్తలను తీసుకుంటూ వారు మంథని పట్టణ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని వారు చేస్తున్నటువంటి పనులలో ప్రతి ఒక్కరు బాగాస్వాములై ఈ మంథని పట్టణ అభివృద్ధికి, దేవాలయలకు సహకరి ంచాలని దేవాలయాల్లో ప్లాస్టిక్ నిషేధం చేయాలని, ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



అచ్చంపేట మండల పరిధిలోని నడింపల్లి గ్రామానికి చెందిన హరీష్ ఆకస్మిక మరణం వారి పార్థివ దేహానికీ పూలమాల వేసి ఆర్థిక సహాయం అందించిన ఎస్సీ ఎస్టీ ఓబీసీ మైనారిటీ ఫోరం జాతీయ అధ్యక్షుడు జెట్టి ధర్మరాజు మాట్లాడుతూ వారి కుటుంబానికి, సమాజానికి తీరని లోటు అని,అదే విధంగా యువత తన ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయకుండా దళిత జాతీ విముక్తి కోసం పని చేయాలని అప్పుడే అంబేద్కర్,పూలే మహనీయుల ఆశయాలను నెరవేర్చిన వాళ్ళ అవుతమని అన్నారు.ధర్మరాజు, గోరటి సుదర్శన్,మూర్తి,కుల ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నాగర్ కర్నూల్ అక్టోబర్ 14 ( వార్త వేదిక సూర్య ) :

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



# రంగారెడ్డి



## తిరుమలాపూర్ యువతకు వాలీబాల్ కిట్ అందజేత

తుర్కపల్లి 14 (వార్త వేదిక సూర్య ):

తుర్కపల్లి మండలంలోని తిరుమలాపూర్ గ్రామంలో యువతను క్రీడల వైపు ప్రోత్సహించే లక్ష్యంతో 6వ వార్డు సభ్యుడు పిడుగు కరుణాకర్ గ్రామంలోని యువతకు వాలీబాల్ కిట్‌ను అందజేశారు. గ్రామ సర్పంచ్ దొనికేన రేణుక వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ దొనికేన రేణుక వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ, క్రీడలు యువతకు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వాన్ని అందిస్తాయని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గ్రామంలోని యువత క్రీడల్లో రాణించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. యువతను క్రీడల వైపు ప్రోత్సహించేందుకు వాలీబాల్ కిట్ అందజేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## ఇబ్రహీంపూర్‌లో అన్నపూర్ణ మాత రూపంలో దుర్గామాత దర్శనం

### ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ

తుర్కపల్లి 14 ( వార్త వేదిక సూర్య )



తుర్కపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో దుర్గామాతను అన్నపూర్ణ మాత రూపంలో అలంకరించి భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

ఈ కార్యక్రమానికి విగ్రహ దాతగా గుంటిపల్లి సింధు శివాజీ, గ్రామ సర్పంచ్ మన్నెపు రజిత తిరుపతి రెడ్డి, మండపం దాతగా మద భాగ్య మల్లేష్, పూజా సామగ్రి దాతలుగా గడిపే అంజమ్మ యాదగిరి, అన్నప్రసాద దాతగా బెంజగ్నం రఘువేందర్ సహకారం అందించారు.

ఈ సందర్భంగా సుమారు 30 మంది మాలధారులు పాల్గొన్నారు. ఫ్రెండ్స్ యూత్ సభ్యులు కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు.

## నూతన శ్రీ తుల్జా భవాని అమ్మవారి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న - బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్

దేవరకొండ అక్టోబర్ 14 (వార్తా వేదిక సూర్య ):-





బుధవారం రోజున డిండి మండలంలోని ఉమ్మడి వీరబోయన పల్లి గ్రామ పంచాయతీ ప్రస్తుత శక్రు తండా గ్రామ పంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మించి నూతన శ్రీ తుల్జా భవాని అమ్మవారి ఆలయంనికి ప్రారంభోత్సవ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు

అనంతరం వారిని శాలువాతో సత్కరించారు

ఈ కార్యక్రమంలో శక్రూ తండా సర్పంచ్ కేతవత్ బాధ్య నాయక్, రామావత్ రెడ్యానాయక్, నారాయణ సింగ్, తావుర్య, రమేష్ నాయక్ ,దశరథ్ ,రంజిత్ ,గన్య, లక్ష్మణ్ ,యాకూబ్ ,ఫుల్ సింగ్ ,శంకర్ ,నేనావత్ శ్రీను, శ్రీను, శంకర్,రవీందర్, సిత్య, పాండు, తిరుపతి, నిరంజన్, దేవీలాల్, రెక్కీ లాల్,దశరథం,శివకుమార్, తండా ప్రజలు పాల్గొనారు

# రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించాలి



### వ్యవసాయ విద్యుత్ కోతలతో రైతులకు తీవ్ర నష్టం

### ఎండిపోతున్న పంటలను కాపాడటంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం

### పడమటిపల్లి సబ్‌స్టేషన్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

దేవరకొండ అక్టోబర్ 14 (వార్త వేదిక సూర్య ):-

రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరాయంగా సరఫరా చేయాలని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం దేవరకొండ మండలంలోని పడమటిపల్లి సబ్‌స్టేషన్ వ్యవసాయ విద్యుత్ కోతలకు నిరసనగా రైతులు చేపట్టిన సబ్ స్టేషన్ ముట్టడి కార్యక్రమంలో ఆయన సందర్భంగా రవీంద్ర కుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయానికి సక్రమంగా విద్యుత్ సరఫరా చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సాగునీరు అందక, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడటంతో పంటలు ఎండిపోతున్నాయని, రైతుల కష్టాలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు.పంటలు కీలకమైన పొట్ట దశలో ఉన్న సమయంలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. రైతులు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేస్తుంటే, వాటిని కాపాడుకునేందుకు అవసరమైన విద్యుత్ అందకపోవడం బాధాకరమన్నారు.గ్రామాల్లో పంట పొలాలు ఎండిపోతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు.ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయిన సందర్భాల్లో వాటి స్థానంలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయడంలో జాప్యం జరుగుతోందని, దీంతో రైతులు మరిన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలను నివారించి, రైతులకు అవసరమైన సమయంలో నాణ్యమైన విద్యుత్ అందించేలా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.



యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఉన్నప్పటికీ, రాష్ట్రంలో వ్యవసాయ విద్యుత్ సరఫరా పరిస్థితిపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సాగునీరు, విద్యుత్ కొరతతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, వ్యవసాయ రంగాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతుల సమస్యలను పరిష్కరించాలి అని, ఎండిపోతున్న పంటలను కాపాడేందుకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్ల స్థానంలో వెంటనే కొత్తవి ఏర్పాటు చేయాలని, పంట నష్టపోయిన రైతులను గుర్తించి అర్హులకు నష్టపరిహారం అందించాలని రమావత్ రవీంద్ర కుమార్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, స్థానిక సర్పంచ్ పల్లా శ్రీకాంత్ రెడ్డి,సర్పంచులు మాల్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి,నాగవరం వెంకటేశ్వర్ రావు, తోటకూర వెంకటయ్య, తిరుపతి నాయక్,సంకూ కొండల్ రెడ్డి, దేప శైలేందర్ రెడ్డి,కొమ్ము రామస్వామి,నూతనకంటి రఘు,పాత్లవత్ దాస్రూ నాయక్, జెల్ల రేణు గౌడ్,సూరి, యాదయ్య,చరణ్,తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే బాలునాయక్‌ని కలిసిన కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డి

### పట్టభద్రుల ఓటరు నమోదు, పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేస్తా దేవరకొండ ఎమ్మెల్యే ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ, అక్టోబర్ 14 ( వార్త వేదిక సూర్య ):-

ఉమ్మడి నల్లగొండ--ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ్‌రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ గారిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలో పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను విస్తృతంగా చేపట్టి, ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి భారీ మెజారిటీ వచ్చేలా సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సూచనలు, పార్టీ ఆదేశాల మేరకు పట్టభద్రుల ఓటరు నమోదు పెంచేందుకు,



కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డి విజయానికి శ్రేణులతో కలిసి దేవరకొండ నియోజకవర్గం నుంచి అధిక మెజారిటీ వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి పట్టభద్రుల ఓటర్లను నమోదు చేయించాలని సూచించారు

## రైల్ నిలయంలో వైభవంగా దుర్గామాత పూజ కార్యక్రమం



సికింద్రాబాద్, అక్టోబర్ 14(వార్త వేదిక సూర్య)

ఈడీబీ డివిజన్ పరిధిలోని రైల్ నిలయంలో దుర్గామాత పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సీఆర్ మజ్దూర్ యూనియన్‌కు చెందిన పలువురు ముఖ్య నాయకులు, కార్యవర్గ సభ్యులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సీఆర్ మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి చి. శంకరరావు, డివిజనల్ అధ్యక్షుడు ఎన్. సమ్మయ్య, జోనల్ కోశాధికారి శ్రీనివాస్ రెడ్డి, పరిపాలనా శాఖ కార్యదర్శి శ్రీనివాస్, సహాయ డివిజనల్ కార్యదర్శి టి. కృష్ణయ్య, శాఖ కార్యవర్గ సభ్యుడు ఎం. రవి కుమార్ పాల్గొన్నారు. భక్తి భావంతో నిర్వహించిన ఈ పూజా కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగింది. యూనియన్ నాయకులు, కార్యవర్గ సభ్యుల పాల్గొనడంతో కార్యక్రమం ప్రత్యేకతను సంతరించుకుంది.



## మెడుప్లస్ మెడికల్ షాప్‌ను ప్రారంభించిన దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

దేవరకొండ అక్టోబర్ 14 ( వార్తా వేదిక సూర్య ):-



చారకొండ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన మెడుప్లస్ మెడికల్ షాప్‌ను దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ప్రారంభించారు ఈ సందర్భంగా రవీంద్ర కుమార్ మాట్లాడుతూ ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండటంలో మెడికల్ షాపులు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. మెడికల్ షాప్ నిర్వాహకులు రోగులకు నాణ్యమైన మందులను అందించాలని, మందుల విక్రయంలో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ, రోగులకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని కోరారు.నూతనంగా ప్రారంభించిన మెడుప్లస్ మెడికల్ షాప్ నిర్వాహకులు ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాల్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, కౌన్సిలర్ పొట్ట మురళి, మాల్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,నూతగంటి రఘు, శ్రీనివాస్ రెడ్డి, ధర్మ రెడ్డి, ఆనంద్,తరి గోవర్ధన్, ఆర్ వి టి అందుగుల సైదులు, పేట వెంకటయ్య,కొమ్ము ఉదయ్,రమేష్,జీనుకుంట్ల ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు

## శ్రీ శ్రీ తుల్జా భవాని విగ్రహా ప్రతీష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యా నాయక్

దేవరకొండ అక్టోబర్ 14 (వార్త వేదిక సూర్య):-





చింతపల్లి మండల పరిధిలోని ఎర్రమట్టి తండా లో గల ఎంతో ప్రతీష్టాత్మకంగా నెలకొల్పిన శ్రీ శ్రీ తుల్జా భవాని విగ్రహా ప్రతీష్ఠ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యా నాయక్ అనంతరం వారు మాట్లాడుతూ దసర పండుగ సమయంలో శ్రీ తుల్జా భవాని విగ్రహా ప్రతీష్ఠించడం చాలా శుభ పరిణామం అని అమ్మ వారి ఆశీస్సులతో అందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఆనందంగా మెలగాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను అని తెలిపారు ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ జ్యోతి చందర్ నాయక్, జైపాల్ నాయక్,ఆలయ పూజారి మున్యా నాయక్,సక్రు నాయక్,గాంస్య బావోజి, వార్డు సభ్యులు జైపాల్ నాయక్, జగ్నా బాణవత్,శ్రీను నాయక్, నరేష్,బాణావత్ హరి నాయక్,పర్శ్య నాయక్,సుమన్,జయ బాణావత్,రాజు, కిషన్,రవిందర్, భీముడు నాయక్ తదితరులు పాల్గొన్నారు

వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 147
గురువారం
15 అక్టోబర్ 2026

# కొమ్ము పాండు కుటుంబానికి అండగా ఉంటా: సర్పంచ్ సన్నాయిల శిల్పా ప్రేమాకర్



మృతుడి కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేత

**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 14:(వార్త వేదిక సూర్య)**

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ముకునూర్ గ్రామానికి చెందిన కొమ్ము పాండు అనారోగ్యంతో మృతి చెందడం పట్ల గ్రామ సర్పంచ్ సన్నాయిల శిల్పా ప్రేమాకర్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. బుధవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు.

ఈ సందర్భంగా సర్పంచ్ సన్నాయిల శిల్పా ప్రేమాకర్ మాట్లాడుతూ.. కొమ్ము పాండు అకాల మరణం తనను తీవ్రంగా కలచివేసిందని అన్నారు. పాండు అందరితోనూ ఆప్యాయంగా మెలిగే వ్యక్తి అని గుర్తుచేసుకున్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.

**పేద కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటా**

కొమ్ము పాండు కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని సర్పంచ్ భరోసా ఇచ్చారు. పేదరికంలో ఉన్న కుటుంబాలను ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. కష్టాల్లో ఉన్నవారికి సహాయం చేయడం ఎంతో సంతృప్తినిస్తుందని, తన సంపాదనలో సగభాగాన్ని పేదల సంక్షేమం కోసం ఖర్చు చేస్తానని తెలిపారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు చేదోడువాదోడుగా నిలుస్తానని స్పష్టం చేశారు. మానవతావాదులు సైతం పేద కుటుంబాలను ఆదుకునేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు యంజాల కిరణ్ కుమార్, పుట్ట మానస రాజ్ కుమార్, పులి శివ తదితరులు పాల్గొన్నారు.



# నల్లగొండ



## యువత చూపు

# కేతావత్ బీల్యా నాయక్ వైపు

### దేవరకొండ లో ఎక్కడ చూసినా ఇదే మాట

### టీ షాప్‌ల దగ్గర నుంచి రచ్చబండ వరకు

### యువత చర్చల్లో ఇప్పుడు బీల్యా నాయక్ పేరు

**దేవరకొండ అక్టోబర్ 14(వార్త వేదిక సూర్య):**

“యువతకు కావాల్సిన నాయకత్వం ఇదే” కొత్త ఆలోచనలు.. కొత్త నాయకత్వం.. యువతతో మమేకమయ్యే తీరు దేవరకొండ యువత అడుగులు.. కేతావత్ బీల్యా నాయక్ వైపు రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు ఇది సంకేతమా? ఇప్పుడు దేవరకొండ లో ఇదే హాట్ టాపిక్..

దేవరకొండ లో ఇప్పుడు ఒకటే చర్చ. ప్రజల కోసం సొంత రూపాయలతో సేవా కార్యక్రమాలు చేస్తున్న కేతావత్ బీల్యా నాయక్. ప్రజల కష్టాల్లో అండగా నిలుస్తూ.. యువతతో మమేకమవుతూ ముందుకు సాగుతున్నారనే చర్చ జోరుగా వినిపిస్తోంది. రచ్చబండ దగ్గర నుంచి టీ షాప్ వరకు.. యువత మాటల్లో ఇప్పుడు కేతావత్ బీల్యా నాయక్ పేరు వినిపిస్తుంది

దేవరకొండ రాజకీయ అడుగులు బీల్యా నాయక్ వైపు రాబోయే రోజుల్లో ఈ చర్చ ఎలాంటి రాజకీయ మలుపు తీసుకుంటుందో వేచి చూడాలి ఒక నాయకుడు ఎలా ఉండాలి. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు ముందుండాలి..

ప్రజల సమస్య వింటే వెంటనే స్పందించాలి.. పదవి ఉన్నా లేకపోయినా ప్రజల మధ్యే ఉండాలి. మాటల్లో కాదు చేతల్లో నాయకత్వం చూపించాలి. ప్రచారం కోసం కాదు.. ప్రజల కోసం సేవ చేయాలి. యువతకు దారి చూపాలి. పేదలకు అండగా నిలవాలి. ప్రజలకు నాయకుడు అంటే ఎన్నికల సమయంలో మాత్రమే గుర్తొచ్చే వ్యక్తి కాదు. యువత ప్రజలు కొత్త మార్పు కోరుకుంటున్నారు దేవరకొండ ప్రాంత ప్రజలు

# తుర్కయాంజల్‌లో యువకుడు ఉరివేసుకుని మృతి

### మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదుతో మనస్తాపం చెందినట్లు సోదరి ఫిర్యాదు

**ఆదిభట్ల, (వార్త వేదిక సూర్య)అక్టోబర్ 14:**

తుర్కయాంజల్‌లోని రాఘవేంద్ర నగర్ కాలనీలో రామిడి హర్షవర్ధన్ రెడ్డి (31) అనే యువకుడు ఉరివేసుకుని మృతి చెందాడు. పోలీసులకు అందిన ఫిర్యాదు వివరాల ప్రకారం.. హర్షవర్ధన్ రెడ్డిపై మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ నేపథ్యంలో అతను తన సోదరి కుంచర దీపిక ఇంటికి వచ్చాడు.

మంగళవారం రాత్రి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేసిన అనంతరం హర్షవర్ధన్ రెడ్డి నిద్రపోయాడు. బుధవారం తెల్లవారుజామున సుమారు 5 గంటల సమయంలో కుటుంబ సభ్యులు నిద్రలేచి చూడగా, మరో గదిలో సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకున్న స్థితిలో కనిపించాడు. వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించగా, సిబ్బంది అక్కడికి చేరుకుని పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.

మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్‌లో తన సోదరుడిపై కేసు నమోదైన కారణంగా అతను తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నట్లు సోదరి తన ఫిర్యాదులో పేర్కొన్నారు. తన సోదరుడి మృతిపై ఎలాంటి అనుమానాలు లేవని, చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు.

# ప్రతి ఒక్కరూ దుర్గామాత అనుగ్రహం పొందాలి



### -దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ అక్టోబర్ 14 ( వార్తా వేదిక సూర్య ):-**

ప్రతి ఒక్కరూ దుర్గామాత అనుగ్రహాన్ని పొందాలని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.బుధవారం శ్రీశ్రీశ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గుడిపల్లి మండల కేంద్రంలో కొలువుదీరిన శ్రీశ్రీశ్రీ దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. శరన్నవరాత్రి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని, ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని అమ్మవారిని వేడుకున్నట్లు పేర్కొన్నారు.తెలంగాణ ప్రజలు దేశంలో ఎక్కడ ఉన్నా మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పండుగలను ఎంతో భక్తిశ్రద్ధలతో, ఘనంగా జరుపుకుంటారని అన్నారు. మన పూర్వీకులు సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ పండుగలను సమాజంలో ఐక్యత, ఆధ్యాత్మికతను



పెంపొందించేలా రూపొందించారని ఈ శరన్నవరాత్రి ఉత్సవాలను చూస్తే అర్థమవుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి, అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ అర్వపల్లి నర్సింహ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎర్ర యాదగిరి,బొడ్డుపల్లి మహేందర్,రమావత్ శ్రీను నాయక్,శ్రీనయ్య,తదితరులు పాల్గొన్నారు

# బండ్లగూడ, కిస్మత్‌పూర్ డివిజన్లలో రూ.6.06 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**రాజేంద్రనగర్, అక్టోంబర్ 14 ( వార్త వేదిక సూర్య ) :**



రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని బండ్లగూడ, కిస్మత్‌పూర్ డివిజన్లలో రూ.6.06 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేశారు.స్థానిక ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, రవాణా సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో ఈ పనులను ప్రారంభించారు. బండ్లగూడ డివిజన్ పరిధిలోని దర్గా ఖాలిజ్ ఖాన్, ఎల్‌వీ ప్రసాద్ ఆసుపత్రి ప్రాంతం, ఇందిరమ్మ కాలనీ, ఓం నగర్, ఆనంద్ నగర్, బండ్లగూడ వార్డు కార్యాలయ రహదారి, ప్రశాంత్ నగర్ కాలనీతో పాటు కిస్మత్‌పూర్ డివిజన్‌లోని రాఘవేంద్ర కాలనీలో సీసీ రోడ్లు, భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు నిర్వహించారు.

ఈ అభివృద్ధి పనులు పూర్తయితే ఆయా ప్రాంతాల ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం కావడంతో పాటు మురుగునీటి సమస్యలు తగ్గే అవకాశం ఉంది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# మార్కండేయ నగరంలో వైభవంగా దేవి నవరాత్రి ఉత్సవాలు



### నవదుర్గల అలంకరణలో విశేష పూజలు, భజన కీర్తనలతో మార్మోగుతున్న ప్రాంగణం

**రాజేంద్రనగర్, అక్టోంబర్ 14 ( వార్త వేదిక సూర్య ) :**

కాటేదాన్ డివిజన్ పరిధిలోని మార్కండేయ నగరంలో దేవి నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల నడుమ కొనసాగుతున్నాయి. నవరాత్రుల పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక భక్తులు అమ్మవారిని కొలుస్తూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా మార్కండేయ నగరంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో వేద మంత్రోచ్చారణల మధ్య అమ్మవారికి విశేష పూజలు, కుంకుమార్చనలు జరుగుతున్నాయి. ఈ వేడుకల్లో భాగంగా భక్తులు పెద్ద సంఖ్యలో భవాని మాలలు ధరించి దీక్షా నిష్ఠతో అమ్మవారిని దర్శించు కుంటున్నారు. సాయంత్రం వేళ ప్రత్యేక ఆకర్షణగా భజన కీర్తనలు ప్రతిధ్వనిస్తున్నాయి. భక్తులు భక్తి పారవశ్యంతో భజనలు పాడుతూ, అమ్మవారి నామస్మరణతో ఆ ప్రాంతాన్ని ఆధ్యాత్మిక వాతా వరణంలో ముంచెత్తుతున్నారు. నవరాత్రుల సందర్భంగా జగన్మాత తొమ్మిది రోజులూ తొమ్మిది విభిన్న రూపాల్లో భక్తులను అనుగ్రహిస్తున్నారు. శైలపుత్రి, బ్రహ్మచారిణి, చంద్రఘంటా, కూష్మాండ, స్కందమాత, కాత్యాయనీ, కాలరాత్రి, మహాగౌరీ మరియు సిద్ధిదాత్రి దేవిగా అమ్మవారు భక్తులకు అభయమిస్తున్నారు. ఈ నవదుర్గల రూపాలను దర్శించుకోవడం



వల్ల సకల సంపదలు, ఆయు రారోగ్యాలు చేకూరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. మహిళలు, యువకులు, పెద్దలు అనే తేడా లేకుండా అందరూ ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరిస్తున్నారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మార్కండేయ నగర్ పూర్తిగా భక్తి భావంతో కళకళలాడుతోంది. ఈ కార్యక్రమం లో ఏర్వ సత్యనారాయణ, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు విడెం రమేష్, సత్య సాయి పొదుపు సంఘం అధ్యక్షులు పగిడిమర్రి సూర్యనారాయణ, కోట శ్యాం కుమార్, నవోదయ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కోట పవన్ కుమార్,మలేష్, భానుచందర్, మోశం నరేష్, నరేష్, బాలాజీ, మహేష్, సాయి, ఉమాకాంత్, నాని, వెంకటేష్, మహేష్, ఆకాష్ ,యశ్వంత్,హర్షిత్,రితీశ్,ధర్మ,సిద్ధి,ఐశ్వర్య, రాజ్యలక్ష్మి, శ్రీనిధి, దీక్షలో పాల్గొన్న సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# యూత్ కాంగ్రెస్‌కు దుడ్డు ఆకాష్ రాజీనామా.. బీఆర్ఎస్ పార్టీలో చేరిక

### - సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరిన ఆకాష్

**రాజేంద్రనగర్, అక్టోంబర్ 14 ( వార్త వేదిక సూర్య ) :**



రాజేంద్రనగర్ నియోజకవర్గ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. నార్సింగి డివిజన్‌కు చెందిన రాజేంద్రనగర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు దుడ్డు ఆకాష్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తొలుత యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్ష పదవికి, అనంతరం కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా సమర్పించిన ఆయన, తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కండువా కప్పుకున్నారు.ఈ సందర్భంగా దుడ్డు ఆకాష్ బీఆర్ఎస్ పార్టీలో చేరడం స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలో యువత రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో, యూత్ కాంగ్రెస్‌లో కీలక బాధ్యతలు నిర్వహించిన ఆకాష్ పార్టీ మారడం ప్రాధాన్యత సంతరించుకుంది.ఈ చేరిక కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సంతోష్ నాయుడు, రాజేష్ పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య బలోపేతానికి గ్రాడ్యుయేట్ల భాగస్వామ్యం కీలకం

### బిఆర్ఎస్ నాయకురాలు - మురారి స్మితా కోటేష్ గౌడ్

**సికింద్రాబాద్, అక్టోబర్ 14(వార్త వేదిక సూర్య)**



గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ మహిళా సీనియర్ నాయకురాలు మురారి స్మితా కోటేశ్వర్ గౌడ్ వివిధ ప్రాంతాల్లోని గ్రాడ్యుయేట్లను కలిసి, వారితో మాట్లాడి ఓటరు నమోదుపై అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా మురారి స్మితా కోటేశ్ గౌడ్ మాట్లాడుతూ.. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు అవసరమైన దరఖాస్తు ఫారాలను సమర్పించడంతో పాటు, సంబంధిత ధ్రువీకరణ పత్రాలను జతచేయాలని గ్రాడ్యుయేట్లకు వివరించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఓటుకు ఎంతో ప్రాధాన్యత ఉందని, అర్హులైన గ్రాడ్యుయేట్లు ఓటర్లుగా నమోదు కావడం ద్వారా ప్రజాస్వామ్య ప్రక్రియ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు.



## దుర్గామాత మత మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు జిల్లా గణేష్

**కూకట్ పల్లి, అక్టోబర్ 14 (వార్త వేదిక సూర్య) :**

శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ డివిజన్ పరిధిలో దేవి నవరాత్రుల సందర్భంగా పంచమి కాలనీలోని అమ్మవారి నవరాత్రుల సందబంగా శ్రీ మరెమ్మ దేవాలయంలో నెలకొల్పిన దుర్గ మాత పూజ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా గణేష్ మాట్లాడుతూ దేవి నవరాత్రులలో ప్రతి రోజు ఒక్కో అవతారంలో అమ్మవారిని పూజించడం జరుగుతుందని అంతేగాక తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించే బతుకమ్మ తీరొక్క పూలతో అమ్మవారి స్వరూపానికి ప్రతీకగా కొలుస్తారు. అలాంటి పండుగ ఈ నవరాత్రులతో ముడిపడి ఉండడం మరో విశేషం. అమ్మవారిని కొలిచిన ప్రతిక్కరికి సుఖ సంతోషాలు, అష్టఐశ్వర్యాలు ఇస్తుందని ప్రగాఢ నమ్మకంతో అడబిడ్డలు అందరూ బతుకమ్మ దేవి నవరాత్రులలో ఆటపాటలతో ఉత్సహంగా పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దేవి నవరాత్రి ఉత్సవాలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన వద్త్య రమేష్

**దేవరకొండ అక్టోబర్ 14 (వార్త వేదిక సూర్య )**



చందంపేట మండలం పెద్ద మూల గ్రామ పంచాయతీ పరిధిలో శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలు కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించిన బి ఆర్ ఎస్ –దేవరకొండ నియోజకవర్గం నాయకులు వద్త్య రమేష్

అనంతరం బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గం నాయకులు వద్త్య రమేష్ గారి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది

ఈ కార్యక్రమంలో పెద్దముల సర్పంచ్ చేపూరి సరస్వతి – కొండల్ ఉప సర్పంచ్ ఉప్పునుంతహాల నగేష్, మాజీ సర్పంచ్ కురకుల వెంకటయ్య, బోయపల్లి రాములు గౌడ్,బొమ్ము వెంకటయ్య, రత్నగిరి ఉప్పునూతల పర్వతాలు, వెంకటయ్య, జి వెంకటయ్య, వెంకన్న, అంజయ్య, జాల శ్రీను, నగేష్, గ్రామ పంచాయతీ పెద్దలు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఎస్.ఐ.ఆర్ ప్రక్రియలో పెండింగ్ నోటీసుల పంపిణీ, విచారణలను వేగవంతంగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**ఖమ్మం, వార్త వేదిక సూర్య**

ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా పెండింగ్‌లో ఉన్న నోటీసుల పంపిణీ, విచారణలను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఐఆర్ కార్యక్రమం, ఎమ్మెల్సీ ఓటరు జాబితా నమోదుపై జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 1,75,841 నోటీసులకు గాను ఇప్పటివరకు 1,630 నోటీసుల పంపిణీ మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని 99.07 శాతం నోటీసుల పంపిణీ పూర్తయిందని తెలిపారు. 1,58,144 మందికి విచారణ పూర్తి చేశామని వెల్లడించారు. మిగిలిన విచారణలను నవంబర్ నాటికి పూర్తి చేయాలని, ఓటర్ల నుంచి స్వీకరించిన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులైన వారిని ఓటరు జాబితాలో చేర్చేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**ఫారం-6 దరఖాస్తులను వచ్చే వారంలోగా పరిష్కరించాలి:**

జిల్లాలో ఫారం-6కు సంబంధించి మొత్తం 6,435 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. వీటి పరిష్కారంపై ఈఆర్ఓలు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను సమీక్షించి వచ్చే వారంలోగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. అర్హులైన దరఖాస్తుదారులకు ఇబ్బందులు కలగకుండా సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు.

**గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టి:**

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియలో ఇప్పటివరకు జిల్లాలో సుమారు 27 వేల మంది నమోదు చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు. గతంలో 84 వేల మంది ఓటర్లుగా నమోదయ్యారని పేర్కొన్నారు. ఈసారి కనీసం 2 లక్షల మంది గ్రాడ్యుయేట్లను ఓటర్లుగా నమోదు చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని తెలిపారు. నవంబర్ 6 ఓటరు నమోదు చివరి తేదీ కావడంతో అర్హులైన గ్రాడ్యుయేట్లందరూ ఓటర్లుగా నమోదు చేసుకునేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. నమోదు ప్రక్రియపై విస్తృత ప్రచారం నిర్వహించి, నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించేలా కృషి చేయాలని అన్నారు.

**మీడియా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలి:**

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు సంబంధించిన అర్హతలు, దరఖాస్తు విధానం, నమోదు ప్రక్రియపై సామాజిక మాధ్యమాలు, పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, కేబుల్ ఛానళ్ల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్ సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా అర్హులైన గ్రాడ్యుయేట్లకు అవగాహన కల్పించి, ఓటరు నమోదు ప్రక్రియలో భాగస్వాములు కావాలని కోరారు.

ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, కలెక్టరేట్ ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ ఎం.ఏ. రాజు, డిటి అన్సారీ, భారత రాష్ట్ర సమితి ప్రతినిధులు బి. వేణుగోపాల్, ఎం. రమేష్, ఏ. సతీష్ బాబు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి అన్నెం గోపాల్ రావు, భారతీయ జనతా పార్టీ ప్రతినిధి వి. రాజేష్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి స్వర్ణ సుబ్బారావు, బహుజన సమాజ్ పార్టీ ప్రతినిధి వేల్పుల రామయ్య, సీపీఎం పార్టీ ప్రతినిధి ఆర్. ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ‘మిస్ అండ్ మిసెస్’ మహిళల వస్త్ర ప్రదర్శనశాల ప్రారంభం

**నాణ్యమైన వస్త్రాలను సరసమైన ధరలకు అందించి వినియోగదారుల ఆదరణ పొందాలి.**

**రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి.**



**కూకట్ పల్లి, అక్టోబర్ 14 (వార్త వేదిక సూర్య) :**

కేపీహెచ్‌బీ కాలనీ ప్రధాన రహదారిపై నూతనంగా ఏర్పాటు చేసిన ‘మిస్ అండ్ మిసెస్’ మహిళల వస్త్ర ప్రదర్శనశాలను రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి బుధవారం ఉదయం 10 గంటలకు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రదర్శనశాల యజమానులు అభిలాష్ రెడ్డి, జయంత్ కుమార్, వివి రెడ్డిలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. మహిళలకు నచ్చే వస్త్రాలను నాణ్యతతో పాటు సరసమైన ధరలకు అందుబాటులో ఉంచాలని పురేందర్ రెడ్డి సూచించారు. వినియోగదారులకు ఆకర్షణీయమైన ధరలు, నాణ్యమైన వస్త్రాలు అందించడం ద్వారా వారి నమ్మకాన్ని, ఆదరణను పొందవచ్చని తెలిపారు. వ్యాపారంలో వినియోగదారుల సంతృప్తికి ప్రాధాన్యమిస్తూ ముందుకు సాగాలని యజమానులకు సూచించారు. నూతనంగా ప్రారంభించిన వస్త్ర ప్రదర్శనశాల మరింత అభివృద్ధి సాధించి, వినియోగదారుల మన్ననలు పొందాలని ఆకాంక్షిస్తూ యజమానులను ఆశీర్వదించి అభినందించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు జి. నర్సింగరావు, శ్రీధర్, జి. ప్రసాద్, గణేష్, మురళి తదితరులు పాల్గొని వస్త్ర ప్రదర్శనశాల యజమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# కలెక్టరేట్‌లో ఘనంగా బతుకమ్మ సంబురాలు



**- తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిరూపం బతుకమ్మ**

**-జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**





**సంగారెడ్డి, వార్త వేదిక సూర్య అక్టోబర్ 14:**

ప్రపంచంలో పూలతో జరుపుకునే అరుదైన పండుగ బతుకమ్మ అని, తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, సాంస్కృతిక వైభవానికి ఈ పండుగ ప్రతీకగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం సంగారెడ్డి కలెక్టరేట్ ప్రాంగణంలో కలెక్టరేట్ రెవెన్యూ శాఖ, ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ సంగీత పాల్గొని బతుకమ్మ పూజాకార్యక్రమాలు నిర్వహించి, బతుకమ్మ ఆడారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, ఆటపాటలతో ఆనందోత్సాహాల మధ్య జరుపుకునే ఈ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. బతుకమ్మను తెలంగాణ వఇంటి మహాలక్ష్మిగా భావిస్తారని పేర్కొన్నారు. పండుగ విశిష్టతను చాటిచెప్పేలా ఆహ్లాదకరమైన వాతావరణంలో వేడుకలు నిర్వహించాలని, అన్నారు . కలెక్టరేట్‌లో ప్రాంగణంలో నేటినుండి అక్టోబర్ 17 వ తేదీ వరకు ప్రతిరోజూ సాయంత్రం 4 గంటల నుంచి బతుకమ్మ సంబురాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మహిళా సంఘాలు, యువత, మహిళా ఉద్యోగులు, మహిళలు , కలెక్టరేట్ చుట్టుపక్కల గల కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు . శాఖల వారీగా బతుకమ్మ సంబురాల నిర్వహణకు రోజువారీ షెడ్యూల్‌ను రూపొందించడం జరిగింది . వివిధశాఖల తో బతుకమ్మ సంబురాలు ఈ నెల 17 వరకు కలెక్టరేట్ ప్రాంగణంలో పెద్దఎత్తున నిర్వహించనున్నట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు ,మహిళలా ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు.

# అక్టోబర్ 21 నుండి 31 వరకు పోలీస్ అమరవీరుల సంస్మరణ (పోలీస్ ఫ్లాగ్ డే) వారోత్సవాలు: పోలీస్ కమిషనర్

**ఖమ్మం, వార్త వేదిక సూర్య**




పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (పోలీస్ ఫ్లాగ్ డే) సందర్భంగా ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో అక్టోబర్ 21 నుంచి 31వ తేదీ వరకు దేశ శాంతిభద్రతలు, ప్రజల రక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వివిధ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.

**ఓపెన్ హౌస్ కార్యక్రమాలు**

పోలీస్ స్టేషన్లలో ఓపెన్ హౌస్ కార్యక్రమాలు నిర్వహించి పోలీసుల విధులు, ఆయుధాలు, సాంకేతిక పరిజ్ఞానం, ప్రజల రక్షణలో పోలీసుల సేవలు, పోలీసుల ప్రతిభ, త్యాగాలను ప్రజలకు వివరించనున్నారు.

వ్యాసరచన పోటీలు విద్యార్థులకు(12వ తరగతి వరకు ఉన్న విద్యార్థుల కోసం )

1.సైబర్ నేరాల నివారణలో పోలీసు పౌరుల యొక్క పాత్ర

2.డ్రగ్స్ నిర్వహణ: నివారణలో పోలీసుల పాత్ర మరియు విద్యార్థులు డ్రగ్స నుండి ఎలా దురంగా ఉండగలరు

డిగ్రీ మరియు అంతకంటే పై స్థాయి విద్యార్థుల కోసం

1.సోషల్ మీడియా దుర్వినియోగాన్ని అరికట్టడంలో పోలీసుల పాత్ర

2.తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో నా పాత్ర

పోలీస్ సిబ్బందికి రెండు కేటగిరీల్లో వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నారు.

కేటగిరీ--1: కానిస్టేబుల్ నుంచి ఏఎస్ఐ స్థాయి వరకు

1.ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు పోలీసుల నుండి ఎటువంటి సేవలను ఆశిస్తారు?

2.పోలీసు అధికారుల జీవితాల్లో సోషల్ మీడియా పాత్ర మీడియాకు బానిస కాకుండా ఉండటం మరియు వ్యక్తిగత, సామాజిక ప్రయోజనాల కోసం దానిని సద్వినియోగం చేసుకోవడం ఎలా

కేటగిరీ--2: ఎస్ఐ మరియు పై స్థాయి అధికారులకు

1.పౌరులమన్ననలు పొందటానికి పోలీసులు చేయవలసిన కృషి

2.క్షేత్రస్థాయి పోలీసు వ్యవస్థను బలోపేతం చేయడం

ఈ పోటీలను తెలుగు, ఇంగ్లిష్, ఉర్దూ భాషల్లో నిర్వహించనున్నారు. వ్యాసం 500 పదాలకు మించకూడదు. ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురికి అవార్డులు అందజేయడంతో పాటు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం కల్పిస్తారు.

**రక్తదాన శిబిరాలు, సైకిల్ ర్యాలీలు:**

పోలీస్ అమరవీరుల స్మరణార్థం రక్తదాన శిబిరాలు,సైకిల్ ర్యాలీలు నిర్వహించనున్నారు. సైకిల్ ర్యాలీల్లో యువత, విద్యార్థులను పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం చేయనున్నారు.

**అమరవీరుల కుటుంబాల పరామర్శ:**

పోలీస్ అధికారులు అమరవీరుల కుటుంబాల ఇళ్లకు స్వయంగా వెళ్లి వారిని పరామర్శించి, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోనున్నారు. అమరవీరుల విగ్రహాలు లేదా ఫొటోలు ఉన్న ప్రాంతాల్లో ఇన్‌స్పెక్టర్ స్థాయి లేదా అంతకంటే పై స్థాయి అధికారులు గ్రామ పెద్దలు,యువత, విద్యార్థుల సమక్షంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించనున్నారు.

**షార్ట్ ఫిల్మ్, ఫోటోగ్రఫీ పోటీలు:**

పోలీస్ అమరవీరుల త్యాగాలు,పోలీసుల విధులు,ప్రతిభ, ప్రజల రక్షణ వంటి అంశాలపై యువత, ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు షార్ట్ ఫిల్మ్,ఫోటోగ్రఫీ పోటీల్లో పాల్గొనాలని కమిషనర్ కోరారు.

పాల్గొనేవారు 3 ఫోటోలు మరియు 3 నిమిషాలకు మించని షార్ట్ ఫిల్మ్ రూపొందించి సమర్పించాలి. ఫోటోలు 10ఐ8 అంగుళాల పరిమాణంలో ఉండాలి. షార్ట్ ఫిల్మ్‌ను పెన్‌డ్రైవ్‌లో పూర్తి వివరాలతో అందజేయాలి. కమిషనరేట్ స్థాయిలో ఎంపికైన మూడు ఉత్తమ షార్ట్ ఫిల్మ్స్,ఫోటోలను రాష్ట్రస్థాయి పోటీల కోసం డీజీపీ కార్యాలయం, హైదరాబాద్‌కు పంపించనున్నారు.

ఫోటోలు,షార్ట్ ఫిల్మ్‌లను అక్టోబర్ 23వ తేదీ సాయంత్రంలోగా పోలీస్ కమిషనర్ కార్యాలయంలోని పోలీస్ పి ఆర్ వో (8712659256) కార్యాలయంలో అందజేయాలి.

**అక్టోబర్ 21న స్మృతి పరేడ్**

అక్టోబర్ 21న పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో భాగంగా “స్మృతి పరేడ్”, “పోలీస్ ఫ్లాగ్ డే” కార్యక్రమాలను పోలీస్ హెడ్ క్వాటర్స్ పరేడ్ గ్రౌండ్స్ లోని స్మారక స్థూపం వద్ద ఘనంగా నిర్వహించి అమరవీరులకు నివాళులు అర్పించనున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు.

# తీరొక్క పూలతో అలంకరించి ఆరాధించే పండుగ బతుకమ్మ

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**ఉత్సాహభరితంగా కలెక్టరేట్ లో అట్ల బతుకమ్మ వేడుకలు**

**కలెక్టరేట్ లో వివిధ శాఖల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలలో పాల్గొని గౌరమ్మకు ప్రత్యేక పూజలు చేసిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, వార్త వేదిక సూర్య**



తీరొక్క పూలతో అలంకరించి పూలను పూజించి, ప్రకృతిని ఆరాధించే తెలంగాణ ఆడబిడ్డల పూల పండుగ మన బతుకమ్మ అని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.

బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లో ఐదవ రోజు అట్ల బతుకమ్మ సందర్భంగా కలెక్టరేట్ లోని వివిధ శాఖల మహిళా అధికారులు, ఉద్యోగుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ బతుకమ్మ వేడుకలలో కలెక్టరేట్లోని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, ఉద్యానవన శాఖ, జిల్లా విద్యాశాఖ, ఇంటర్మీడియట్ విద్యాశాఖ, జిల్లా పరిశ్రమల శాఖ, జిల్లా పంచాయతీ శాఖ, జిల్లా పౌర సంబంధాల శాఖ, సహాయ సంచాలకులు (సర్వే మరియు భూ రికార్డులు), ఉపాధి శాఖ, ఖజానా శాఖ, ముఖ్య ప్రణాళికాధికారి కార్యాలయం, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ కార్యాలయం, జిల్లా సరఫరాల శాఖ, ఎస్డీసి, ఎస్సీ కార్పొరేషన్, గనుల శాఖ, కార్మిక శాఖ, గృహ నిర్మాణ శాఖ, పట్టణ ప్రణాళిక శాఖ తదితర అన్ని శాఖల మహిళా అధికారులు, మహిళా సిబ్బంది అంతా కలిసికట్టుగా పాల్గొన్నారు. ముందుగా గౌరమ్మ తల్లికి పసుపు, కుంకుమ, పూలతో జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా పూజించారు. అమ్మవారికి కొబ్బరికాయ, ప్రసాదాలు సమర్పించి, జిల్లా సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు.

కలెక్టరేట్ ఆవరణలో బతుకమ్మలను పేర్చి వాటి చుట్టూ తిరుగుతూ బతుకమ్మ బతుకమ్మ ఆట పాటలతో సందడి చేసిన మహిళలు, ఉద్యోగులను కలెక్టర్ ఉత్తేజపరిచారు.

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా నిర్వహించుకుంటున్న బతుకమ్మ పండుగలో తొమ్మిది రోజులు రకరకాలుగా గౌరమ్మను కొలుచుకొంటూ, కలిసి కట్టుగా అందరూ ఒకేచోట చేరి ఆడుతూ, పాడుతూ బతుకమ్మను పూజించుకొంటారని కలెక్టర్ అన్నారు.

తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని ఐడీఓసీ ప్రాంగణంలో వివిధ రకాల రంగురంగుల పుష్పాలతో బతుకమ్మలను అందంగా పేర్చారు. పూలతో ఆకర్షణీయంగా అలంకరించిన బతుకమ్మలు వేడుకలకు ప్రత్యేక శోభను తీసుకొచ్చాయి. మహిళా ఉద్యోగులు భక్తిశ్రద్ధలతో బతుకమ్మకు పూజలు నిర్వహించి, పూలు సమర్పిస్తూ సంప్రదాయాలను పాటించారు.

ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులు సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ బతుకమ్మల చుట్టూ చేరి ఉత్సాహంగా ఆడిపాడారు. తెలంగాణ ఆడపడుచుల ఐక్యత, ఆత్మీయత, సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించేలా వేడుకలు కొనసాగాయి. వివిధ శాఖలకు చెందిన మహిళా ఉద్యోగులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ సంబరాలను ఉత్సాహంగా జరుపుకున్నారు. పూల అలంకరణలు, సంప్రదాయ పాటలు, ఆటపాటలతో కలెక్టర్ ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది.

ఈ కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది అందరూ బతుకమ్మ సంబరాలలో పాల్గొని గౌరమ్మను కొలిచి ఆట, పాటలతో సందడి చేసారు.

# అనాధ మృత దేహానికి అన్నం అంత్యక్రియలు

**ఖమ్మం, వార్త వేదిక సూర్య**



అన్న ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, రెడ్ క్రాస్ సొసైటీ ఈసీ నెంబర్ అన్నం శ్రీనివాసరావు ఒక అనాధ శవానికి బుధ వారం అంత్యక్రియ నిర్వహించారు.

ఇటీవల టూ టౌన్ పోలీస్ పరిధిలో గుర్తుతెలియని మతిస్థిమితం లేని సుమారు వయసు 40 సంవత్సరాల వ్యక్తి మృతి చెంది ఉండగా మృతదేహాన్ని టూ టౌన్ పోలీసులు మార్చురికి తరలించి భద్రపరిచినారు.

ఇప్పటివరకు మృతదేహం కోసం ఎవరూ రానందున అనాధ శవంగా భావించిన టూ టౌన్ పోలీస్ వారు పోస్టుమార్టం చేయించి మున్సిపల్ అధికారులకి సమాచారం ఇచ్చి అన్నం ఫౌండేషన్ కూడా సమాచారం ఇవ్వగా అన్నం ఫౌండేషన్ మున్సిపల్ అధికారుల మరియు టూ టౌన్ ఎస్ఐ వెంకటేష్ సమక్షంలో మృతదేహాన్ని స్వాధీపరచుకొని ప్రకాష్ నగర్ వైకుంఠధామం లో తరలించి అంత్యక్రియలు నిర్వహించారు.

వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2 సంచిక : 147
గురువారం 15 అక్టోబర్ 2026

# సత్యవాన్ సావిత్రి టీజర్.. మరోసారి లాయర్ గా కీర్తి సురేష్

భాషతో సంబంధం లేకుండా హిట్ కోసం చాలా కష్టపడుతోంది మహానటి కీర్తి సురేష్. ఈమధ్యనే కోలీవుడ్ లో డోరతీ సినిమాతో విమర్శకుల ప్రశంసలను అందుకున్న కీర్తి ఎక్కువగా లేడీ ఓరియెంటెడ్ సినిమాల వైపు మొగ్గు చూపుతోంది. ఇప్పటికే నెట్ ఫ్లిక్స్ లో అక్కా అనే బోల్డ్ సిరీస్ చేస్తోన్న ఆమె తాజాగా నటించిన మరో లేడీ ఓరియెంటెడ్ సినిమా సత్యవాన్ సావిత్రి. ప్రవీణ్ ఎస్ విజయ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో డైరెక్టర్ మిస్కిన్ కీలక పాత్రలో నటించాడు. ఇప్పటికే ఈ సినిమాకి సంబంధించిన పోస్టర్స్ రిలీజ్ మంచి హైప్ ని క్రియేట్ చేశాయి. తాజాగా సత్యవాన్ సావిత్రి టీజర్ ని మేకర్స్ రిలీజ్ చేశారు.

టీజర్ ఆద్యంతం ఆకట్టుకుంటుంది. ఇప్పటికే వాశి సినిమాలో లాయర్ గా మెప్పించిన కీర్తి.. మరోసారి సత్యవాన్ సావిత్రిలో లాయర్ గా కనిపించింది. కథ విషయానికొస్తే.. సావిత్రికి చిన్నప్పటి నుంచి లాయర్ కావాలని కోరిక. ఆ ఆశయంతోనే ఇంట్లో ఒప్పుకోకపోయినా లా చదివి కోర్టులో వచ్చీరాని వాదన చేస్తూ జడ్జిలకు కోపం తెప్పిస్తూ ఉంటుంది. ఇక ఎప్పటికైనా తనకు ఇన్స్పిరేషన్ అయిన మార్కండేయతో వాదించాలని సావిత్రి చాలా ప్రయత్నాలు చేస్తుంది. చివరికి సావిత్రి కల నెరవేరిందా.. ? మధ్యలో భర్తతో సమస్య ఏంటి.. ? అనేది సినిమా చూసి తెలుసుకోవాల్సిందే.






## రాజకీయాల్లోకి నయనతార.. త్రిషకు పోటీగా

అసలు కోలీవుడ్ లో ఏం జరుగుతోంది.. ప్రస్తుతం అందరి మైండ్ లో రన్ అయ్యే ప్రశ్న ఇదే. ఏ ముహూర్తన కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ రాజకీయాల్లోకి అడుగుపెట్టి ముఖ్యమంత్రి అయ్యారో.. అప్పటి నుంచి తమిళనాడులో ఎవరి నోట విన్నా పొలిటికల్ చర్చలే నడుస్తున్నాయి. విజయ్ సీఎం అయ్యాక.. హీరో అయితే చాలా సీఎం అయ్యిపోవచ్చు అనే రేంజ్ లో మాటలు సాగుతున్నాయి. అంతేనా.. ధనుష్, శివ కార్తికేయన్ ఇలా వరుసగా వీరందరూ రాజకీయ బయట పడుతున్నారు అంటూ వార్తలు వచ్చాయి. హీరోలేనా.. మాకేమీ తక్కువ అంటూ హీరోయిన్లు కూడా రాజకీయాల్లోకి ఎంట్రీ ఇస్తున్నట్లు పుకార్లు షికార్లు చేస్తున్నాయి.

మొన్నటివరకు అందాల భామ త్రిష.. రాజకీయ రంగప్రవేశం గురించి అటు తమిళనాడు మాత్రమే కాకుండా మొత్తం ఇండస్ట్రీనే మాట్లాడుకుంది. జయలలితని అమ్మగా సంబోధించిన తమిళ తంబీలు త్రిషకు అక్కా అని పేరు పెట్టేశారు. నిజంగానే త్రిష పొలిటికల్ ఎంట్రీ ఇస్తుంది అనుకొనేలోపు ఆమెకు పోటీగా ఇప్పుడు మరో హీరోయిన్ పొలిటికల్ ఎంట్రీ ఇస్తున్నట్లు కొత్త పుకారు మొదలయ్యింది. ఆమె ఎవరో లేడీ సూపర్ స్టార్ నయనతార. తమిళనాట తిరుగులేని క్రేజ్ సంపాదించుకున్న నయనతార త్వరలోనే ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టబోతుందంటూ టాక్ నడుస్తోంది. త్రిషకు పోటీగా నయన్ రంగంలోకి దిగుతుందని టాక్ రావడంతో కొందరు.. జయలలిత వారసురాలు నువ్వే అంటూ నయన్ ని ఆకాశానికి ఎత్తేస్తున్నారు.

ఇక నయన్ పొలిటికల్ ఎంట్రీ వార్తలపై తాజాగా నయనతార భర్త, దర్శకుడు విఘ్నేశ్ శివన్ స్పందించాడు. ప్రస్తుతానికి నయనతారకు రాజకీయాల్లోకి వచ్చే ఎలాంటి ఆలోచన లేదని విఘ్నేశ్ స్పష్టం చేశాడు. ప్రస్తుతం నయన్ తన మాతృత్వాన్ని పూర్తిగా ఆస్వాదిస్తోందని, పిల్లల బాధ్యతలు చూసుకుంటూనే మరోవైపు తన సినిమా కెరీర్‌పై దృష్టి పెట్టాలని భావిస్తున్నట్లు చెప్పుకొచ్చాడు. అయితే ఇక్కడివరకు బాగానే ఉన్నా.. విఘ్నేశ్, నయన్ పాలిటిక్స్ లోకి రావడం లేదు, ఇంట్రెస్ట్ లేదు అని మాత్రం చెప్పకపోవడంతో నయన్ భవిష్యత్ లో ఏమైనా రాజకీయ రంగప్రవేశం చేసే అవకాశం ఉండొచ్చు అని నెటిజన్స్ అభిప్రాయపడుతున్నారు. మరి ముందు ముందు తమిళనాడు రాజకీయాలు ఎలా మారనున్నాయో చూడాలి.



## ఫ్లాప్ డైరెక్టర్ కి ఓకే చెప్పిన యశ్.. ఇదేమవుతుందో

పాన్ ఇండియా స్థాయిలో కేజీఎఫ్ సృష్టించిన సంచలనం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఆ చిత్రంతో బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసిన రాకింగ్ స్టార్ యశ్, ఆ తర్వాత చాలాగ్యాప్ తీసుకొని 'టాక్సిక్' సినిమాతో వచ్చాడు. నలుగురు హీరోయిన్లు.. లేడీ డైరెక్టర్ కావడంతో సినిమాపై అంచనాలు పెరిగాయి. అదే అంచనాలతో థియేటర్ కి వెళ్ళిన ప్రేక్షకులకు ఊహించని షాక్ తగిలింది. భారీ అంచనాల నడుమ విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద తీవ్ర నిరాశపరచడంతో పాటు యశ్ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ డిజాస్టర్‌గా మిగిలింది. ఈ దెబ్బతో యశ్ తన నెక్స్ ప్రాజెక్ట్ విషయంలో చాలా ఆచితూచి అడుగులు వేస్తున్నాడు అనుకున్నారు. కానీ, అందుతున్న సమాచారం ప్రకారం యశ్ తన తదుపరి సినిమాను ఒక ఫ్లాప్ డైరెక్టర్ చేతిలో పెట్టినట్లు తెలుస్తోంది. ఇటీవలే సర్దార్-2 చిత్రంతో అంచనాలను అందుకోలేక బాక్సాఫీస్ వద్ద తడబడిన దర్శకుడు పి.ఎస్. మిత్రన్ తో యశ్ చేతులు కలుపుతున్నట్లు సమాచారం. గ్లామర్, కమర్షియల్ హంగుల కంటే బలమైన కంటెంట్, కొత్త జోనర్‌పై ఈ జోడీ దృష్టి సారించినట్లు తెలుస్తోంది. గతంలోనే మిత్రన్ యశ్‌కు హాలీవుడ్ రేంజ్‌లో ఒక ఇండియానా జోన్స్ తరహా అడ్వెంచరస్ కథను వినిపించారట. ఆ అడ్వెంచర్ ప్లాట్ యశ్‌కు విపరీతంగా నచ్చినప్పటికీ, కొన్ని కారణాల వల్ల అప్పట్లో అది పట్టాలెక్కలేదు. ఇప్పుడు అదే కథను మళ్ళీ తిరగరాస్తూ, నేటి ట్రెండ్‌కు తగినట్లుగా స్క్రిప్ట్‌కు పదును పెడుతున్నారట. ఇద్దరూ తమ గత సినిమాల రిజల్ట్స్ నుంచి పాఠాలు నేర్చుకుని, ఈసారొక పక్కా బ్లాక్‌బస్టర్ కొట్టాలనే కసితో ఉన్నట్లు ఫిలిం నగర్ టాక్.

ఈ కాంబినేషన్ కనుక అధికారికంగా అనౌన్స్ అయితే మాత్రం సినిమాపై అంచనాలు తారస్థాయికి చేరడం ఖాయం. ఒక పక్క భారీ యాక్షన్, మరోపక్క సరికొత్త అడ్వెంచర్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ కథ యశ్ ఇమేజ్‌ను మళ్లీ పీక్స్‌కి తీసుకెళ్లడం పక్కా అని ఫ్యాన్స్ గట్టి నమ్మకంతో ఉన్నారు. త్వరలోనే ఈ క్రేజీ ప్రాజెక్ట్ పై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. మరి ఈసారి యశ్ కేజీఎఫ్ అంత హిట్ కాకపోయినా.. టాక్సిక్ ని మర్చిపోయే హిట్ ని అందుకుంటాడేమో చూడాలి.



## సంతానం సీన్లన్నీ ఔట్.. విజయ్ సేతుపతి పాత్ర 'జైలర్ 3'కి లీడ్

సూపర్ స్టార్ రజనీకాంత్, డార్క్ కామెడీ కింగ్ నెల్సన్ దిలీప్‌కుమార్ కలయికలో బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసిన సంచలన చిత్రం 'జైలర్'. ఇప్పుడు ఈ ఇండస్ట్రీ హిట్ మూవీకి సీక్వెల్‌గా వస్తున్న 'జైలర్ 2'పై దేశవ్యాప్తంగా అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. ఇటీవల విడుదలైన 'జైలర్ 2 సూపర్ షో'లో రజనీకాంత్, దర్శకుడు నెల్సన్ ఇద్దరూ కాలేజ్ ఫ్రెండ్స్‌లా ఒకరిపై ఒకరు సరదాగా జోకులు వేసుకుంటూ సందడి చేసిన తీరు అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంది. అయితే, ఈ భారీ సీక్వెల్‌కు సంబంధించి ఎడిటింగ్ రూమ్ నుంచి బయటకు వచ్చిన ఓ తాజా అప్‌డేట్ ఇప్పుడు కోలీవుడ్‌తో పాటు సినీ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.

ఈ సినిమాలో భారీ తారాగణం ఉండటంతో షూటింగ్ పూర్తయ్యేసరికి ఫైనల్ రఫ్ కట్ ఏకంగా 3 గంటల 20 నిమిషాల నిడివితో వచ్చిందట. ఇంత రన్‌టైమ్ ఉంటే థియేటర్లలో ప్రేక్షకులకు సాగదీతగా



అనిపించే ప్రమాదం ఉందని భావించిన దర్శకుడు నెల్సన్.. సినిమాను క్రిస్ప్‌గా 2 గంటల 45 నిమిషాలకు కుదించాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో దాదాపు 35 నిమిషాల ఫుటేజీకి ఎడిటింగ్‌లో కత్తెర వేయాల్సి వచ్చిందట.

చాలా కాలం తర్వాత రజనీకాంత్ సినిమాలో స్టార్ కమెడియన్ సంతానం ([illegible]) ఓ అదిరిపోయే కామెడీ కామియో రోల్ చేశారు. షూటింగ్ సమయంలో ఈ సన్నివేశాలు ఎంతో సరదాగా వచ్చినా, కథ గమనానికి ఆటంకం కలగకుండా ఉండాలనే ఉద్దేశంతో సంతానం చేసిన పూర్తి కామెడీ ఎపిసోడ్‌ను ఎడిటింగ్‌లో తొలగించినట్లు సమాచారం. ఇది సంతానం అభిమానులకు కాస్త నిరాశ కలిగించే విషయమే అయినా, సినిమా పేస్ దెబ్బతినకూడదనే మేకర్స్ ఈ కఠిన నిర్ణయం తీసుకున్నారు. అలాగే స్టార్ యాక్టర్ 'మక్కళ్ సెల్వన్' విజయ్ సేతుపతి కూడా ఈ చిత్రంలో ఓ కీలకమైన కామియో పాత్రలో నటించారు. అయితే రన్‌టైమ్ పరిమితుల దృష్ట్యా ఆయన సన్నివేశాలకు కూడా భారీగా కత్తెర పడిందని తెలుస్తోంది. కేవలం క్లైమాక్స్ చివర్లో వచ్చే ఒక నిమిషం షాట్‌ను మాత్రమే సినిమాలో ఉంచినట్లు తెలుస్తోంది.

అయితే ఇక్కడే నెల్సన్ ఓ అదిరిపోయే మాస్టర్ ప్లాన్ వేశారట. ఆ ఒక్క నిమిషం విజయ్ సేతుపతి ([illegible]) ఎపిసోడ్‌నే రాబోయే 'జైలర్ 3' ప్రాజెక్ట్‌కు ప్రధాన లీడ్ ఎండింగ్‌గా మార్చారట. ఆ ఒక్క నిమిషం సీన్ థియేటర్లలో రోమాలు నిక్కబొడుచుకునేలా ఉంటుందని, 'జైలర్ 3' పై అంచనాలను నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్తుందని ఇండస్ట్రీ టాక్. నిడివి ఎక్కువైతే ఎంతటి స్టార్ల సీన్లనైనా కట్ చేయడానికి వెనుకాడని నెల్సన్.. 'జైలర్ 2'ను పరుగులు పెట్టించే స్క్రీన్‌ప్లేతో సిద్ధం చేశారని అర్థమవుతోంది. మరి రజనీ-నెల్సన్ ద్వయం ఈసారి వెండితెరపై ఎలాంటి విధ్వంసం సృష్టిస్తారో ఇంకొన్ని గంటల్లో తెలిసిపోనుంది.



## ఒకే వేదికపై రణ్‌బీర్ - రాకింగ్ స్టార్ యశ్.. ఫ్యాన్స్‌కు పూనకాలే!

భారతీయ చిత్ర పరిశ్రమలో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపుదిద్దుకుంటోన్న విజువల్ వండర్ 'రామాయణ'. నితీష్ తివారీ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ దృశ్యకావ్యంపై ప్రపంచవ్యాప్తంగా రోజురోజుకూ అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, ప్రచార చిత్రాలు నెట్టింట సెన్సేషన్ క్రియేట్ చేయగా.. తాజాగా ఈ చిత్ర బృందం మరో భారీ ధమాకాకు రంగం సిద్ధం చేసింది. కర్ణాటక రాజధాని బెంగళూరు వేదికగా 'రామాయణ' ట్రైలర్-2 ను గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నట్లు టీమ్ ప్రకటించింది.

ఈ ఈవెంట్‌కు సంబంధించిన అతిపెద్ద హైలైట్ ఏమిటంటే.. వెండితెరపై రాముడు, రావణులుగా ఎదురుపడబోయే ఇద్దరు పాన్-ఇండియా సూపర్ స్టార్లు ఒకే వేదికను పంచుకోనుండటమే! బాలీవుడ్ స్టార్ హీరో రణబీర్ కపూర్ (శ్రీరాముడు), కన్నడ గడ్డ ముద్దుబిడ్డ 'రాకింగ్ స్టార్' యశ్ (రావణుడు) ఇద్దరూ కలిసి ఈ గ్రాండ్ లాంచ్ వేడుకలో పాల్గొననున్నారు. సొంతగడ్డపై యశ్ అడుగుపెడుతుండటంతో కన్నడ నాట అభిమానుల సందడి తారాస్థాయికి చేరింది. యశ్ ఎంట్రీ అంటేనే ఒక వైబ్రేషన్.. దానికి తోడు రణబీర్ కపూర్ క్రేజ్ కూడా తోడవడంతో బెంగళూరు నగరం ఈ చారిత్రాత్మక సినిమాటిక్ సెలబ్రేషన్‌కు అంగరంగవైభవంగా సిద్ధమైంది.

బెంగళూరు వేదికగా జరగనున్న ఈ మహా వేడుక కోసం మేకర్స్ అత్యంత భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ట్రైలర్-1 తోనే అంచనాలను పెంచేసిన చిత్ర బృందం.. ఈ రెండో ట్రైలర్‌లో రాముడు-రావణుల మధ్య సాగే పౌరాణిక ఘట్టాలు, విజువల్ ఎఫెక్ట్స్, భారీ యుద్ధ సన్నివేశాలను మరింత క్లారిటీగా చూపించబోతున్నట్లు తెలుస్తోంది. నమిత్ మల్హోత్రా ప్రైమ్ ఫోకస్ స్టూడియోస్, ఆస్కార్ విన్నింగ్ సంస్థ డీఎన్ఈజీ+, యశ్‌కు చెందిన మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ భారీ చిత్రం నవంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలకానుంది. గురువారం (అక్టోబర్ 15) విడుదల కానున్న ఈ రెండో ట్రైలర్ ఇంకెన్ని రికార్డులను తిరగరాస్తుందో చూడాలి!



Printed, Published and Owned by POLOJU SRINIVASA CHARY, and Printed at SURYA DIGITAL PRINTERS, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State -508252. Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305, Cell:9985389183. Emailld:vaarthavedhikasurya2025@gmail.com